LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,237 | పేజీలు -12 | మంగళవారం - 22 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## 45 గంటలు.. నాలుగు రాకెట్లు.. 30 ఉపగ్రహాలు.. అంతరిక్షం రంగంలో చైనా దూకుడు



2లో

ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి చేర్చిన నాలుగు రాకెట్లు

మూడు వేర్వేరు ప్రయోగ కేంద్రాల నుంచి ప్రయోగాలు

రెండు రాకెట్లను అభివృద్ధి చేసిన ప్రైవేటు సంస్థలు

నాలుగు ప్రయోగాల్లో జరగని రాకెట్ దశల రికవరీ

## యుద్ధ మేఘాల నీడలో ఐరాస భేటీ.. మోదీ, జిన్‌పింగ్, పుతిన్ గైర్హాజరు



2లో

యుద్ధాల నడుమ ఐరాస ఉన్నత స్థాయి సమావేశాలు

ఈ భేటీకి ప్రధాని మోదీ, చైనా, రష్యా అధ్యక్షులు గైర్హాజరు

భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ శనివారం ప్రసంగం

ఈసారి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రమాదాలపై ప్రధానంగా చర్చ

అసలైన చర్చలు తెరవెనుక సమావేశాల్లోనే జరుగుతాయని వెల్లడి

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో తీవ్రమైన యుద్ధాలు, ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి



2లో

## జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణం: జూపల్లి

- హయాంలో జూరాల దగ్గర అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదు
- వరద లేని పరిస్థితుల్లో గేట్లు ఎత్తితే తాగునీటికి ఇబ్బంది కాదా?
- "కేసీఆర్ గతంలో 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్‌ను తీసుకొస్తామని చెప్పారు
- జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీళ్లు తెస్తామన్నారు
- కేసీఆర్ హయాంలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 30 శాతానికి మించలేదు

# చాలా ఖరీదైన ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం

### క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తాం

మంత్రి పొంగులేటి

- ★ రాయదుర్గంలో మల్కంచెరువు వెనుక 2.85 ఎకరాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన
- ★ "బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు పేదలను పట్టించుకోలేదు
- ★ అధికారం పోయాక.. పేదల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు



రాయదుర్గం: క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులందరికీ ఇల్లు వచ్చేవరకు ఈ పథకం విడతల వారీగా కొనసాగుతుందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రాయదుర్గంలో మల్కంచెరువు వెనుక 2.85 ఎకరాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మిగతా 2 లో

## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

సిద్దిపేటలో తన భూముల పరిశీలనపై హరీశ్ రావు స్పందన



2లో

- వస్తున్నారని చెబితే తానే ఏర్పాట్లు చేసేవాడినని వ్యాఖ్య
- 3,000 మంది పోలీసుల మోహరింపుపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన హరీశ్
- తన ఆస్తులన్నీ అఫిడవిట్‌లో ప్రకటించానని స్పష్టీకరణ
- అబద్ధాలు ప్రచారం చేయొద్దని కాంగ్రెస్ నేతలకు హితవు



2లో

## పోఖ్రాన్ ఆంక్షల తర్వాత మళ్లీ.. భారత్‌పై అమెరికా సుంకాల కత్తి

రష్యా చమురు దిగుమతి చేసుకునే దేశాలపై అమెరికా కొత్త చట్టం

ఈ చట్టంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం

భారత్ నుంచి వచ్చే వస్తువులపై 100శాతం వరకు సుంకాలు విధించే అవకాశం

25 ఏళ్ల క్రితం నాటి పోఖ్రాన్ ఆంక్షల తరహా పరిస్థితులు పునరావృతం అవుతాయనే ఆందోళన

దేశ ఇంధన భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన భారత ప్రభుత్వం

# 'రౌడీయిజం చేసేవారి తోక కత్తిరిస్తాం'..

### టీచర్లపై దాడిని ఖండించిన చంద్రబాబు

టీచర్లపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం. కఠిన చర్యలు తీసుకుంటాం



అమరావతి: విజయవాడలో స్పోర్ట్స్ కోటా టీచర్లపై వైకాపా నేతల దాడిని ఏపీ సీఎం చంద్రబాబు ఖండించారు. ఫేక్ పార్టీ అందరినీ ఫేక్ అంటే సహించేది లేదన్నారు. "విజయవాడలో గురువులపై రౌడీలు దాడి చేస్తున్నారు. టీచర్లపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం. కఠిన చర్యలు తీసుకుంటాం. సాక్షి రిపోర్టర్.. టీచర్‌పై దాడి చేశారంటే వైకాపా ఎంత బరితెగించిందో అర్థం చేసుకోండి. అసెంబ్లీకి వచ్చి చర్చిస్తే సాక్ష్యాధారాలతో నోళ్లు మూయిస్తాం. చట్టబద్ధ ప్రక్రియపై కోర్టుకు వెళ్లొచ్చు.. కానీ దాడులేంటి? ఉపాధ్యాయులపై రౌడీలను ఎగదోయడమేంటి? గత పాలనలో పాలకులే రౌడీయిజం చేశారు.. దారుణాలకు పాల్పడ్డారు. కుప్పం వస్తే నన్ను కూడా ఇబ్బంది పెట్టారు. దౌర్జన్యాలకు దిగారు. రౌడీయిజం చేసేవారి తోక కత్తిరిస్తాం. రౌడీలు, విధ్వంసకారులను తరిమికొట్టే సత్తా కుప్పానికి ఉంది" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా? రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

ఎండిపోతున్న పంటలకు నీళ్లివ్వాలని కోరిన రైతులను అరెస్ట్ చేశారన్న కేటీఆర్

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆగ్రహం
- బీఆర్ఎస్ నేతలను అక్రమంగా నిర్బంధించారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డిది రాక్షస మనస్తత్వమంటూ తీవ్ర విమర్శ



హైదరాబాద్: ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన రైతులను, మిగతా 2 లో



2లో

## ఏపీలో జూడాలకు గుడ్ న్యూస్ చెప్పిన కూటమి ప్రభుత్వం

- ఏపీలో జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్ల స్టైఫండ్ పెంపు
- ఎంబీబీఎస్, బీడీఎస్ ఇంటర్న్‌లకు 10 శాతం పెరుగుదల
- పీజీ విద్యార్థులకు 5%, సూపర్ స్పెషాలిటీ వారికి 3.5% పెంపు
- ప్రభుత్వంపై ఏటా రూ.34.08 కోట్ల అదనపు ఆర్థిక భారం
- 2026 జనవరి 1 నుంచే పెంపు వర్తిస్తుందని ఉత్తర్వుల్లో వెల్లడి

## టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం.. మంత్రి లోకేశ్ మాస్ వార్నింగ్



2లో

- స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడికి దిగారంటూ లోకేశ్ ఆగ్రహం
- దైవం వంటి గురువులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- దేశానికి వన్నె తెచ్చిన క్రీడాకారులను జగన్ అవమానిస్తున్నారని ఆరోపణ
- రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని విమర్శ
- ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి రావొద్దని హితవు

# అభివృద్ధి, ఆర్థిక ప్రగతిలో కుప్పం దూసుకెళ్తోంది..!

### కుప్పం బహిరంగ సభలో.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- ★ జీడీపీలో 37 శాతం వృద్ధి.. తలసరి ఆదాయం 35 శాతం పెరుగుదల
- ★ పరిశ్రమల్లో రూ.9,872 కోట్ల పెట్టుబడులు.. 80,124 మందికి ఉపాధి లక్ష్యం
- ★ 'స్వర్ణ కుప్పం' దిశగా సమగ్ర అభివృద్ధి
- ★ కుప్పం బహిరంగ సభలో.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




చిత్తూరు జిల్లా కుప్పం: కుప్పం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి 'స్వర్ణ కుప్పం'గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. కుప్పంలో రెండు రోజు పర్యటనలలో భాగంగా సోమవారం కొత్తపేటలోని ప్రజా వేదిక వద్ద స్వర్ణ కుప్పం సాధించి అమలులో దిశగా లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం..
### మంత్రి లోకేశ్ మాస్ వార్నింగ్

అమరావతి: విజయవాడలో స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లపై దాడికి వైసీపీ మూకలు దాడికి దిగాయంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. క్రీడాకారులుగా దేశానికి పేరు తీసుకొచ్చిన వారికి అన్యాయం చేయడం సరికాదని అన్నారు. దైవంలా భావించే టీచర్లపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు జరిగాయంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే జగన్ దుర్బుద్ధి బయటపడిందని లోకేశ్ విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చూపించి టీచర్ ఉద్యోగాలు సాధించిన వారిని వైసీపీ అవమానిస్తోందని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలంటూ స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లు విజయవాడ శాప్ కార్యాలయం వద్ద అధికారులను కలిశారని లోకేశ్ తెలిపారు. ఈ సమయంలో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు టీచర్లపై దాడికి దిగారని ఆరోపించారు. రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని లోకేశ్ ఆరోపించారు. గురువులపై రాడ్లు, కర్రలతో దాడి చేయడం దారుణమని అన్నారు. టీచర్లపై దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి వైసీపీ రావడం మానుకోవాలని సూచించారు.

## ఏపీలో జూడాలకు గుడ్ న్యూస్ చెప్పిన కూటమి ప్రభుత్వం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్లకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి స్టైఫండ్‌ను పెంచుతూ సోమవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన స్టైఫండ్ 2026 జనవరి 1వ తేదీ నుంచి వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాపై ఏటా రూ.34.08 కోట్ల అదనపు భారం పడనుంది. వివరాల్లోకి వెళితే, తమ పనిభారానికి తగినట్లుగా స్టైఫండ్ పెంచాలని జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (జూడా) కొంతకాలంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వారి డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని స్టైఫండ్ పెంపునకు ఆమోదం తెలిపింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఎంబీబీఎస్, బీడీఎస్ హౌస్ సర్జన్లకు 10 శాతం స్టైఫండ్ పెంచారు. దీంతో వారి నెలవారీ స్టైఫండ్ రూ.28,497కి చేరింది. అదేవిధంగా, పీజీ డిగ్రీ, డిప్లొమా కోర్సులు చేస్తున్న వైద్య విద్యార్థులకు 5 శాతం, సూపర్ స్పెషాలిటీ కోర్సులు అభ్యసిస్తున్న వారికి 3.5 శాతం చొప్పున స్టైఫండ్‌ను పెంచారు. ఈ పెంపు నిర్ణయం ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ మెడిసిన్, సూపర్ స్పెషాలిటీ, ఎండీఎస్, డీఎన్‌బీ విద్యార్థులందరికీ వర్తిస్తుంది. జూనియర్ డాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల వైద్య విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?
## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన రైతులను, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాల్సింది పోయి, బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, వందలాది మంది రైతులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ అరెస్టులకు పాల్పడుతున్నారని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస మనస్తత్వానికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకోవడానికి ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు ప్రయత్నించిన రైతులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతులు ప్రాజెక్టు వద్దకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీగా పోలీసులను మోహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలను, రైతులను వెంటనే విడుదల చేసి, జూరాల ఆయకట్టుకు తక్షణమే సాగునీరు అందించాలని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చెబితే నేనే భోజనం పెట్టి పొలం చూపించేవాడ్ని: హరీశ్ రావు

హైదరాబాద్: సిద్దిపేటలోని తన భూములను పరిశీలించేందుకు వస్తున్న కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర ఆహ్వానం పలికారు. తనకు ముందే సమాచారం అందించి ఉంటే, తానే స్వయంగా అన్ని ఏర్పాట్లు చేసి, వారికి భోజన వసతి కల్పించి మరీ తన పొలాన్ని చూపించేవాడినని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేటలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తన భూములను పరిశీలించేందుకు కాంగ్రెస్ నేతలు మూడు జిల్లాల నుంచి సుమారు 3,000 మంది పోలీసుల బందోబస్తుతో వస్తున్నారన్న వార్తలపై హరీశ్ రావు స్పందించారు. "ప్రేమ, ఆప్యాయతలకు, ఆతిథ్యానికి సిద్దిపేట పెట్టింది పేరు. అటువంటి ప్రాంతానికి రావడానికి ఇంత భయమెందుకు? ఇంత భారీ స్థాయిలో పోలీసు బలగాలతో రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. తన జీవితం ఒక తెరిచిన పుస్తకమని స్పష్టం చేసిన హరీశ్ రావు, క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి ప్రజలకు నిజాలు చెప్పాలని కాంగ్రెస్ నేతలను కోరారు. తాను ఎన్నడూ భూకబ్జాలకు పాల్పడలేదని, ప్రజాధనాన్ని దోచుకోలేదని స్పష్టం చేశారు. తన ఆస్తుల వివరాలన్నీ ఎన్నికల అఫిడవిట్‌లో స్పష్టంగా ఉన్నాయని, వాటిని గమనించిన ప్రజలు తనను ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన గుర్తుచేశారు.

### 45 గంటలు.. నాలుగు రాకెట్లు.. 30 ఉపగ్రహాలు..
## అంతరిక్షం రంగంలో చైనా దూకుడు

ఢిల్లీ: చైనా అంతరిక్ష రంగంలో దూకుడు పెంచుతోంది. కేవలం 45 గంటల వ్యవధిలో నాలుగు రాకెట్లను విజయవంతంగా ప్రయోగించింది. మూడు వేర్వేరు ప్రయోగ కేంద్రాల నుంచి ఈ ప్రయోగాలు జరిగాయి. సెప్టెంబర్ 15, 16 తేదీల్లో చేపట్టిన ఈ ప్రయోగాల్లో ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీల రాకెట్లు కూడా ఉన్నాయి. మొదటి ప్రయోగం సెప్టెంబర్ 15న జియుక్వాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుంచి జరిగింది. ల్యాండ్‌స్పేస్ సంస్థకు చెందిన జుక్యూ-2ఈ రాకెట్ 10 ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. క్వియాన్‌ఫాన్ బ్రాడ్‌బ్యాండ్ మెగా శాటిలైట్ నెట్‌వర్క్ కోసం వీటిని పంపారు. ఈ నెట్‌వర్క్‌లో భవిష్యత్తులో దాదాపు 15 వేల ఉపగ్రహాలను ప్రవేశపెట్టాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది. అదే రోజు షాంఘై సముద్ర తీరంలోని మొబైల్ ప్లాట్‌ఫామ్ నుంచి ఒరియెన్‌స్పేస్ గ్రావిటీ-1 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇది మరో తొమ్మిది క్వియాన్‌ఫాన్ ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. ఘన ఇంధనంతో పనిచేసే ఈ రాకెట్ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సాలిడ్ ఫ్యూయల్ రాకెట్‌గా గుర్తింపు పొందింది. మూడో ప్రయోగం హైనాన్ దీవిలోని వెన్‌చాంగ్ కేంద్రం నుంచి జరిగింది. ప్రభుత్వ రంగానికి చెందిన లాంగ్ మార్చ్-12 రాకెట్ తొమ్మిది ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపింది. ఇవి సాట్‌నెట్ పేరుతో ఏర్పాటు చేస్తున్న మరో భారీ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ కోసం ఉద్దేశించినవి. ఇందులో దాదాపు 13 వేల ఉపగ్రహాలను ప్రవేశపెట్టే ప్రణాళిక ఉంది. నాలుగో ప్రయోగంతో ఈ వరుస ముగిసింది. జియుక్వాన్ నుంచి కుయ్‌జౌ-11 రాకెట్ రెండు రాడార్ భూ పరిశీలన ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. మొత్తంగా నాలుగు ప్రయోగాల్లో 30 ఉపగ్రహాలను చైనా కక్ష్యలోకి పంపింది. ఈ నాలుగు ప్రయోగాలు చైనా అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థల పాత్ర పెరుగుతున్న విషయాన్ని కూడా చూపించాయి. అయితే ఈ నాలుగు ప్రయోగాల్లో ఏ రాకెట్ బూస్టర్‌ను తిరిగి భూమికి తీసుకురాలేదు. కాగా, జుక్యూ-3, లాంగ్ మార్చ్-10బీ రాకెట్ల తొలి దశలను విజయవంతంగా ల్యాండ్ చేసి పునర్వినియోగ సాంకేతికతలో చైనా ముందడుగు వేసింది.

### యుద్ధ మేఘాల నీడలో ఐరాస భేటీ..
## మోదీ, జిన్‌పింగ్, పుతిన్ గైర్హాజరు



ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో తీవ్రమైన యుద్ధాలు, ఘర్షణలు కొనసాగుతున్న నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ వార్షిక ఉన్నతస్థాయి సమావేశాలు ఈ వారం ప్రారంభం కానున్నాయి. ఈ కీలక భేటీకి 140 మంది ప్రపంచ నేతలు, మరో 53 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు, ఉక్రెయిన్ యుద్ధం, గాజాలో సంక్షోభం, సూడాన్‌లో కొనసాగుతున్న అంతర్యుద్ధం వంటి అంశాలు ఈ సమావేశాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. నేడు ఈ సమావేశాలు ప్రారంభం కానుండగా, సంప్రదాయం ప్రకారం బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా తొలి ప్రసంగం చేయనున్నారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రసంగిస్తారు. అయితే, ఈసారి సమావేశాలకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వంటి ముగ్గురు కీలక నేతలు గైర్హాజరవుతున్నారు. భారత్ తరఫున విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ శనివారం సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. 'విశ్వాసాన్ని పునరుద్ధరించడం, పరివర్తనను నిర్వహించడం: అందరి కోసం పనిచేసే ఐరాస' అనే థీమ్‌తో ఈ ఏడాది సమావేశాలు జరగనున్నాయి. వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, ప్రపంచ ఆకలి, పేదరికం వంటి శాశ్వత సమస్యలతో పాటు ఈసారి కృత్రిమ మేధ (ఏఐ)తో ముంచుకొస్తున్న ప్రమాదాలపై కూడా ప్రధానంగా చర్చించనున్నారు. ఐరాస సర్వప్రతినిధి సభ అధ్యక్షుడిగా ఎన్నికైన బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఖలీలుర్ రెహమాన్ ఈ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. ప్రధాన సభలో నేతల ప్రసంగాలు లాంఛనప్రాయంగా సాగినా, అసలైన చర్చలు, దౌత్యపరమైన మంతనాలు మాత్రం తెరవెనుకే జరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. గత ఏడాది ఇలాంటి సమావేశాల సందర్భంగానే అమెరికా, కొన్ని ముస్లిం దేశాల మధ్య జరిగిన చర్చల ఫలితంగా గాజా శాంతి ప్రణాళిక రూపుదిద్దుకుందని ఆయన గుర్తుచేశారు. ఈ విషయంలో ఐరాసను విమర్శించే ట్రంప్ కూడా ఏకీభవించడం గమనార్హం. ఈ సమావేశాల్లో కొన్ని ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రసంగం చేసిన మరుసటి రోజే, ఆ దేశ ప్రత్యర్థి అయిన ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ప్రసంగించనుండటం ఉత్కంఠ రేపుతోంది. మరోవైపు గాజాలో తమ చర్యలను సమర్థించుకోవడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గురువారం ప్రసంగించనుండగా, పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌కు అమెరికా వీసా నిరాకరించడం వివాదాస్పదంగా మారింది.

# అభివృద్ధి, ఆర్థిక ప్రగతిలో కుప్పం దూసుకెళ్తోంది..!

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం నాయుడు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,యు డి ఎ చైర్మన్ సురేష్ బాబు, లబ్ధిదారులు సురేఖ, సుబ్రహ్మణ్యం, విక్కీ విఘ్నేష్, వెంకటలక్ష్మి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ 8,904 బంగారు కుటుంబాలను గుర్తించి వారికి పీ4 కార్యక్రమం ద్వారా సహకారం అందిస్తున్నాం. కుప్పాన్ని పేదరికం లేని నియోజకవర్గంగా మార్చటమే నా లక్ష్యం. కుప్పంలో ఎక్కడా చెత్త కనిపించకుండా చేయాలన్నది మా ఆలోచన.82 ప్రాసెసింగ్ కేంద్రాల ద్వారా కుప్పంలో చెత్త నుంచి కాంపోస్టు తయారు చేయిస్తున్నాం.నెట్ జీరో కుప్పంగా ఈ నియోజకవర్గాన్ని తయారు చేస్తాం.ఆస్పత్రి, కాలేజి, పాఠశాల, ప్రభుత్వ కార్యాలయం ఇలా అన్నీ నెట్ జీరో కావాలి. సోలార్ రూఫ్ టాప్ తో ప్రతీ ఇల్లూ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలి సంజీవని ప్రాజెక్టులో భాగంగా పౌరుల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నాం... ఇదో గేమ్ ఛేంజర్. అందరి ఆరోగ్యాన్ని పరీక్షించేలా సంజీవని ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నాం. కుప్పంలో ఇప్పటికే వివిధ రకాల పరీక్షలను నిర్వహించి డిజిటల్ హెల్త్ రికార్డులను నమోదు చేసి చికిత్సలు అందిస్తున్నాం.13 పీహెచ్సీలు, ఏరియా ఆస్పత్రులతో 1.29 లక్షల మందికి కుప్పంలో సేవలు అందిస్తున్నాం. ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రంలోని 5 కోట్ల మంది ఆరోగ్యాన్ని పరిరక్షించేలా చర్యలు చేపడుతున్నాం. శ్రీవాణి ట్రస్టు రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల దేవాలయాల నిర్మాణాన్ని చేపడుతున్నాం... కుప్పంలోనూ ఓ ఆలయాన్ని నిర్మిస్తాం. అర్హులందరికీ ఇళ్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ే ఎ ద్ ల క్ ౦ పట్టాభిషేకం పేరుతో ఇల్లు - ఇంటి జాగా ఇచ్చేలా కార్యక్రమాలు చేపడుతున్నాం. కంగుందిలో దశాబ్దాల పాటు పరిష్కారం కాని భూ సమస్యను పరిష్కరించి 320 మందికి పట్టాలు ఇచ్చాం. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో మీ భూమి- మీ హక్కు పేరిట రాజ ముద్రతో కూడిన పట్టాలు జారీ చేస్తున్నాం.

విజయాలను ప్రస్తావించిన సీఎం చంద్రబాబు

కష్టపడితే సొంత ప్రాంతంలోనే ఉపాధి పొందుతూ ఉన్నతంగా ఎదగవచ్చని, సృజనాత్మక ఆలోచనలతో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని కుప్పం యువత నిరూపిస్తోంది. సోమవారం కుప్పం నియోజకవర్గ కేంద్రంలోని కొత్తపేటలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముగ్గురు యువత సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ వారిని అభినందించారు.

సొంత ఊరిలోనే ఉద్యోగం.. సురేఖ సక్సెస్...

పొగురుపల్లికి చెందిన సురేఖ డిగ్రీ పూర్తి చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటైన అవీస్ కంపెనీలో పర్యవేక్షకురాలిగా ఉద్యోగం పొందారు. ఉద్యోగం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సొంత గ్రామానికి సమీపంలోనే ఉపాధి లభించడంతో తన తల్లిదండ్రులు కూడా ధైర్యంగా తనను ఉద్యోగానికి పంపుతున్నారని ఆమె ముఖ్యమంత్రితో తెలిపారు. ఉద్యోగం చేస్తూనే తన నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఎంబీఏ చదువుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నానని తెలిపారు. సురేఖ కథను ప్రస్తావించిన ముఖ్యమంత్రి.. స్థానికంగా పరిశ్రమలు రావడం వల్ల మహిళలు, యువతకు సొంత ప్రాంతంలోనే ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. యువత తమ నైపుణ్యాలను పెంచుకుని అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

యువ పారిశ్రామికవేత్తగా సుబ్రహ్మణ్యం..

కుప్పం ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించేలా పారిశ్రామిక కార్యకలాపాలను అభివృద్ధి చేస్తున్న సుబ్రహ్మణ్యం కృషిని కూడా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఒకసారి విజయాన్ని సాధించిన తర్వాత అదే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తే మరింత ముందుకు వెళ్లవచ్చని అన్నారు. కుప్పం ప్రాంత వ్యవసాయ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా మార్కెట్ చేసే స్థాయికి తీసుకెళ్లేందుకు స్థానిక యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. "ఒక కుటుంబం--ఒక పారిశ్రామికవేత్త" అనే ఆలోచనను కుప్పం నుంచే ఆచరణలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. సుబ్రహ్మణ్యం వంటి యువత ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు.

సృజనాత్మకతతో సోషల్ మీడియాలో విక్కీ విఘ్నేష్..

కుప్పం అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళు తున్న యువకుడు విఘ్నేశ్ (విక్కీ) కృషిని కూడా ముఖ్యమంత్రి అభినందించారు. సృజనాత్మక ఆలోచనలతో వీడియోలు రూపొందిస్తూ కుప్పం అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక ప్రత్యేకతలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియా ప్రచారం ద్వారా విఘ్నేశ్ నెలకు సుమారు రూ.లక్ష వరకు ఆదాయం పొందుతున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. వ్యక్తిగతంగా ఆదాయం సంపాదించడంతో పాటు తన ప్రాంత అభివృద్ధిని ప్రచారం చేయడం ద్వారా విఘ్నేశ్ రెండు విధాలుగా ప్రయోజనం చేకూరుస్తున్నారని అన్నారు.

### ముగ్గురి ప్రయాణం.. యువతకు సందేశం..

సురేఖ ఉద్యోగం సాధించి ఉన్నత విద్యను కొనసాగిస్తుండగా.. సుబ్రహ్మణ్యం పారిశ్రామిక రంగంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకునే దిశగా ముందుకు సాగుతున్నారు. విఘ్నేశ్ సృజనాత్మకతను ఉపాధిగా మార్చుకుని, అదే సమయంలో కుప్పం అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళు తున్నారు. వీరి విజయాలు యువతకు ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తున్నాయని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఉద్యోగం కోసం ఎదురుచూడటమే కాకుండా.. నైపుణ్యాన్ని పెంచుకోవడం, వ్యాపార ఆలోచనలను ఆచరణలో పెట్టడం, సృజనాత్మకతతో కొత్త అవకాశాలను సృష్టించుకోవడం ద్వారా స్వయం ఉపాధితో పాటు మరెందరికో ఉపాధి కల్పించవచ్చనే విషయాన్ని ఈ ముగ్గురి విజయాలు చాటుతున్నాయి. కుప్పం యువతలోని ప్రతిభను ప్రోత్సహించేందుకు, వారికి ఉపాధి, పారిశ్రామిక, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.

### పోఖ్రాన్ ఆంక్షల తర్వాత మళ్లీ..
## భారత్‌పై అమెరికా సుంకాల కత్తి

ఢిల్లీ: భారత్-అమెరికా వ్యూహాత్మక, వాణిజ్య సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా నుంచి అధిక మొత్తంలో ముడి చమురు, సహజ వాయువు దిగుమతి చేసుకునే దేశాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు వీలు కల్పించే బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. ఈ చట్టం ప్రకారం నిబంధనలు పాటించని దేశాల నుంచి వచ్చే వస్తువులపై 100శాతం వరకు భారీ సుంకాలు (టారిఫ్‌లు) విధించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లభిస్తుంది. ఈ పరిణామం రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా వంటి దేశాలపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దివంగత సెనేటర్ లిండ్సే గ్రాహం పేరు మీద "లిండ్సే ఒ. గ్రాహం సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026" పేరుతో ఈ చట్టాన్ని రూపొందించారు. అమెరికా సెనేట్, ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు డెమొక్రాట్లు, రిపబ్లికన్లు అనే తేడా లేకుండా ఉభయపక్షాల మద్దతు లభించింది. ఈ చట్టం అమల్లోకి వచ్చిన 30 రోజుల్లోగా రష్యా నుంచి ముడి చమురు లేదా గ్యాస్ కొనుగోలు చేస్తున్న మొదటి ఐదు దేశాలలో ఒకటిగా ఉండి, తమ దిగుమతులను తగ్గించుకోని పక్షంలో ఆ దేశంపై సుంకాలు విధించేందుకు అధ్యక్షుడికి అధికారం ఉంటుంది. గత కొన్నేళ్లుగా భారత్, రష్యా నుంచి చౌక ధరలకు లభించే ముడి చమురును భారీగా కొనుగోలు చేస్తోంది. కొన్ని నెలల్లో అయితే, భారత్ మొత్తం చమురు దిగుమతుల్లో సగానికి పైగా రష్యా నుంచే రావడం గమనార్హం. ఈ నేపథ్యంలో అమెరికా తాజా చట్టం భారత్‌ను నేరుగా లక్ష్యం చేసే ప్రమాదం ఉంది. ఈ పరిణామంపై భారత అధికారులు స్పందిస్తూ, దేశ ప్రజల ఇంధన భద్రతకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. మార్కెట్‌లో లభ్యత, అందుబాటు ధర, ఇతర పరిస్థితులను బట్టే చమురు కొనుగోళ్లపై నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. అయితే, ఈ కొత్త చట్టం వల్ల ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం పడే అవకాశం ఉందని భారత విదేశాంగ శాఖ అభిప్రాయపడింది. దాదాపు 25 ఏళ్ల క్రితం 1998లో భారత్ నిర్వహించిన పోఖ్రాన్-II అణు పరీక్షల అనంతరం అప్పటి అమెరికా ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది. ఆ తర్వాత జార్జ్ డబ్ల్యూ. బుష్ హయాంలో ఆ ఆంక్షలను ఎత్తివేశారు. ఇప్పుడు మళ్లీ ఇన్నేళ్ల తర్వాత అమెరికా నుంచి ఇలాంటి కఠినమైన వాణిజ్యపరమైన చర్యల ముప్పు పొంచి ఉండటం వ్యూహాత్మక, వాణిజ్య వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కొత్త చట్టం ఇరు దేశాల మధ్య నెలకొన్న బలమైన భాగస్వామ్యానికి కొత్త పరీక్షగా నిలవనుంది.

### చాలా ఖరీదైన ప్రాంతాల్లో
## ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం.. మంత్రి పొంగులేటి



రాయదుర్గం: క్యూర్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో లక్ష ఇళ్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులందరికీ ఇల్లు వచ్చేవరకు ఈ పథకం విడతల వారీగా కొనసాగుతుందన్నారు. శేరిలిం గంపల్లి నియోజక వర్గంలోని రాయదుర్గంలో మల్కంచెరువు వెనుక 2.85 ఎకరాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇల్లు కేటాయింపు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ నేతలు అధికారంలో ఉన్నప్పుడు పేదలను పట్టించుకోలేదు. అధికారం పోయాక.. పేదల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు. గత ప్రభుత్వం నగరానికి దూరంగా.. ప్రజలు ఉండలేని చోట ఇళ్లు నిర్మించింది. మేం రద్దీగా ఉండే, చాలా ఖరీదైన ప్రాంతాల్లో టవర్స్ నిర్మించి, ఇళ్లు ఇస్తున్నాం. పేదలయితే చాలు.. ఏ పార్టీ వారు అని చూడకుండా ఇల్లు మంజూరు చేస్తున్నాం. వచ్చే నెల రోజుల్లో ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణం ప్రారంభిస్తాం" అని తెలిపారు.

ఎల్3 కేటగిరీపై కీలక నిర్ణయం

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి విచారణలో అనర్హులుగా తేలిన వారిని అధికారులు ఎల్3 కేటగిరీలో పెట్టిన విషయం తెలిసిందే. అయితే.. ఎల్3 కేటగిరీలో ఉన్నప్పటికీ ఇల్లు నిర్మాణం ప్రారంభించినవారికి ప్రత్యేక అనుమతి ఇవ్వనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఎల్3లో ఉన్నప్పటికీ.. బేస్‌మెంట్ పూర్తయిన ఇళ్లకు నిధులు మంజూరు చేస్తామన్నారు. ఇళ్లు మంజూరై నిర్మాణం ప్రారంభం కాని అనర్హులకు రద్దు చేస్తామని పేర్కొన్నారు. ఎల్3 కేటగిరీలోని అనర్హులకు రద్దు చేసి అర్హులకు ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు.

### జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి
## బీఆర్ఎస్సే కారణం: జూపల్లి



జూరాల: జూరాల ఆయకట్టుకు నీళ్లు ఇవ్వలేకపోవడానికి బీఆర్ఎస్సే కారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జూరాల దగ్గర అదనపు రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాలలో ఆయన ఈమేరకు మాట్లాడారు. వరద లేని పరిస్థితుల్లో గేట్లు ఎత్తితే తాగునీటికి ఇబ్బంది కాదా? అని ప్రశ్నించారు. "కేసీఆర్ గతంలో 20 టీఎంసీల గట్టు రిజర్వాయర్‌ను తీసుకొస్తామని చెప్పారు. జూరాల, భీమా ఆయకట్టుకు సింగోటం నుంచి నీళ్లు తెస్తామన్నారు. పాలమూరుపై అంత ప్రేమ ఉంటే రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదు? కేసీఆర్ రిజర్వాయర్లు కట్టకపోవడం వల్లే నీళ్లను నిల్వ చేసుకోలేకపోతున్నాం. పాలమూరు జిల్లాను ఎండబెట్టే ప్రయత్నం చేశారు. కేసీఆర్ హయాంలో కృష్ణా నీటిలో తెలంగాణ వాటా 30 శాతానికి మించలేదు. మా ప్రభుత్వంలో ఈ వాటా 43 శాతం వరకు ఉంది. నీటి కేటాయింపుల విషయంలో కాంగ్రెస్ సర్కారు రాజీపడదు. 15 టీఎంసీలతో గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఇచ్చాం. ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి ఇంకా నీళ్లు వస్తాయని భావిస్తున్నాం. ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లను సరైన పద్ధతిలో ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్నాం. వచ్చే సీజన్‌కు నీటి ఎద్దడి లేకుండా చేస్తాం" అని అన్నారు.

### కుప్పంలో సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన..
## వందల కోట్ల పనులకు శ్రీకారం




అమరావతి: తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు, నియోజకవర్గాన్ని 'స్వర్ణ కుప్పం'గా తీర్చిదిద్దే దిశగా వందల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఒకే రోజు పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో ఆయన పర్యటన బిజీబిజీగా సాగింది. పర్యటనలో భాగంగా రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్డీఓ, ఏఎస్పీ కార్యాలయాల భవనాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కుప్పం మున్సిపాలిటీలో రూ.38 కోట్ల విలువైన వివిధ ప్రభుత్వ పనులకు భూమిపూజ నిర్వహించారు. రూ.3.30 కోట్లతో పూర్తిచేసిన సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణ ప్లాంట్‌ను, మెటీరియల్ రికవరీ కేంద్రాన్ని ప్రారంభించారు. మల్లనూరులో 10 ఎకరాల విస్తీర్ణంలో రూ.2.70 కోట్లతో చేపట్టనున్న జూనియర్ కళాశాల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. దీంతోపాటు వ్యవసాయ ఫీడర్ల కోసం ఉద్దేశించిన 15 మెగావాట్ల పీఎం కుసుమ్ సోలార్ ప్రాజెక్టులను కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యమే శ్రీరామరక్ష.. రైతులకు సీఎం పిలుపు

అనంతరం 'స్వర్ణ కుప్పం' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న చంద్రబాబు, పలువురు లబ్ధిదారులతో నేరుగా సంభాషించారు. హంద్రీనీవా కాలువ ద్వారా లబ్ధి పొందిన రైతుతో మాట్లాడుతూ.. వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని హితవు పలికారు.

"వాతావరణ సమతుల్యం దెబ్బతినడం వల్లే ఎల్ నినో వంటి పరిస్థితులు ఏర్పడి వర్షాభావం నెలకొంది. దీనివల్ల కృష్ణా, గోదావరి నదులకు నీరు రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సేంద్రీయ ఎరువులు, బయోచార్ వంటి విధానాలతో భూసారాన్ని పెంచి, పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం. ప్రకృతి సేద్యం శ్రీరామరక్ష అనే విధానాన్ని పాటిద్దాం" అని రైతులకు పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో ఇప్పటికే 20 లక్షల మంది ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని, ఈ సంఖ్యను మరింత పెంచుదామని అన్నారు. భూములను ఖాళీగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటలు వేయాలని సూచిస్తూ, కరవు నివారణకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు.

ప్రతి ఇంటికో పారిశ్రామికవేత్త

ఈ సందర్భంగా పీ4 కార్యక్రమం కింద లబ్ధి పొందిన లక్ష్మి అనే మహిళ తన అనుభవాలను పంచుకున్నారు. ప్రభుత్వం, టీవీఎస్ సంస్థ సహకారంతో ఇటుకల బట్టీ ఏర్పాటు చేసుకుని పారిశ్రామికవేత్తగా మారానని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన చంద్రబాబు.. "ప్రతి ఇంటి నుంచి ఓ పారిశ్రామికవేత్త తయారు కావాలన్నదే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం" అని స్పష్టం చేశారు. టీవీఎస్, అదానీ, మెగా వంటి సంస్థలు 8900 కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థికంగా నిలబెడుతున్నాయని అభినందించారు. అలాగే, కుప్పంలోని ఓ కంపెనీలో ఉద్యోగం పొందిన సురేఖ అనే యువతిని అభినందిస్తూ, ప్రతి కుటుంబంలోనూ స్టార్టప్‌లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు రావాలని ఆకాంక్షించారు.

### రామ మందిరంలో భారీ కుంభకోణం
## 105 సార్లు విరాళాల చోరీ



ఢిల్లీ: అయోధ్య రామ మందిరంలో భక్తులు సమర్పించిన విరాళాల చోరీకి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆలయంలో ఏకంగా 105 సార్లు విరాళాల అపహరణ జరిగినట్లు సీసీటీవీ దృశ్యాల ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ధారించింది. ఈ మేరకు సోమవారం సుప్రీంకోర్టుకు సిట్ తన నివేదికను సమర్పించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ కేసుకు సంబంధించిన సిట్ నివేదికలోని కీలక అంశాలను ధర్మాసనం ముందుంచారు. సీసీటీవీ ఫుటేజీతో పాటు ఇతర ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సాధారణంగా విరాళాలకు సాఫ్ట్‌వేర్ ద్వారా రశీదులు జారీ చేసి, ఆ నగదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాకర్‌లో భద్రపరుస్తారు. అయితే, ఈ ప్రక్రియలో భారీగా అవకతవకలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది. ప్రస్తుతం దర్యాప్తు తుది దశకు చేరుకుందని, సెప్టెంబర్ 25 నాటికి ఛార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉందని మెహతా కోర్టుకు వివరించారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవకుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామాశంకర్ మిశ్రా, సుభాష్ శ్రీవాస్తవ, రామ్ శంకర్ యాదవ్ ఉన్నారు. నిందితులపై భారతీయ న్యాయ సంహితతో పాటు అవినీతి నిరోధక చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలు వెలుగులోకి రావడంతో రామ్ మందిర్ ట్రస్టులో కీలక మార్పులు చేశారు. చంపత్ రాయ్, అనిల్ మిశ్రాలు తప్పుకున్న అనంతరం, ఆలయ పరిపాలన కోసం సీఈఓ నేతృత్వంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేశారు. రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నూతన సీఈఓగా నియమించారు. కాగా, సిట్ నివేదిక ప్రతిని తమకు అందజేయాలన్న పిటిషనర్ల అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

# యూపీఐపై కొత్త రుసుముల మోత..

**ఉమ్మడి ఆదిలాబాద్ లో ఎవరికి ఎంత?**

**అక్టోబర్ 15 నుంచి కొత్త ఎండీఆర్ విధానం రూ.2 వేల వరకు యథాతథంగా**

**ఉచితం.. ఆపై కొన్ని చెల్లింపులకు 0.4 శాతం, మరికొన్నింటికి రూ.5**

**ఆదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్ నిర్మల్, సెప్టెంబర్21 :** యూపీఐ చెల్లింపుల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న వేళ.. 16, 2026 ? కొన్ని వ్యాపారి లావాదేవీలకు కొత్తగా వ్యాపారి రాయితీ రుసుము (ఎండీఆర్) అమలులోకి రానుంది. అయితే ప్రతి యూపీఐ చెల్లింపుపైనా రుసుము ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి జరిగే చెల్లింపులు, సాధారణంగా రూ.2,000 వరకు చేసే వ్యాపారి చెల్లింపులు ఉచితంగానే కొనసాగుతాయి. రూ.2 వేలు దాటితే 10.4 శాతం రూ.2,000 దాటిన సాధారణ వ్యాపారి లావాదేవీలను 0.4 శాతం ఎండీఆర్ వర్తిస్తుంది. ఈ రుసుమును వ్యాపారి 0905 75,000 అంతకంటే ఎక్కువ బావాదేవీలకు చెల్లించండినావిగరిష్టంగా రూ. 300 మాత్రమే వసూలవుతుంది. ఉదాహరణకు 5.5,000 20000 20 రూ.26,000పై రూ.1100 రూ.50,000పై రూ.200 ఎండీఆర్ వర్తిస్తుంది. కొన్ని సేవలకు రూ.5 ఇంధనం, విద్యుత్, పురపాలక నీటి బిల్లులు, టెలికాం సేవలు, బీమా ప్రీమియాలు, రైల్వే టికెట్లు వంటి నిర్దిష్ట విభాగాల్లో రూ.2,000 దాటిన అ నేను నమ్ముతున్నాను కలిగిన లావాదేవీలకు 0.4 శాతానికి బదులుగా స్థిరంగా రూ.5 ఎండీఆర్ ఉంటుంది, ఉదాహరణకు రూ.8,000 లేదా రూ.10,000 విద్యుత్ బిల్లు చెల్లించినా ఈ విభాగంలో వర్తించే ఎండీఆర్ రూ. జుగానే ఉంటుంది. పేర్లు, మ్యూచువల్ ఫండ్లకు 0.02 మ్యూచవల్ ఫండ్లు, సెక్యూరిటీలు, స్టార్. బ్రోకర్లు, డీలర్లు తదితర మూలక్షన మార్కెట్ చెల్లింపులకు 0.02 శాతం ఎండీఆర్ వర్తిస్తుంది. దీనికి గరిష్ఠ పరిమితి రూ.10గా ఉంటుంది. ఉమ్మడి ఆదిలాబాద్ పై ప్రభావం ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాం. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో కిరాణా దురాణాలు, మెడికల్ షాపులు, పెట్రోల్ బంకులు, హోటకు, విద్యాసంస్థలు, బిల్లుల చెల్లింపుల్లో యూపీఐ వినియోగం విస్తరించింది. దీంతో కొత్త విధానంపై వ్యాపారులు, వినియోగదారులు అవగాహన పెంచుకోవాల్సి ఉంది. అయితే ఎండీఆర్ వినియోగదారుడి ఖాతా నుంచి నేరుగా కటి చేసే చార్జ్ కాదని, సంబంధిత వ్యాపారి చెల్లించాల్సిన రుసుమని స్పష్టం చేస్తున్నారు. అందువల్ల అక్టోబర్ 15 నుంచి ప్రతి యూపీఐ లావాదేవీపై రూ.కి రుసుము వస్తుందనే ప్రచారాన్ని సమ్మాల్సిన అవసరం లేదు.

# పట్టాల పేరుతో వసూళ్లు..

ఆదిలాబాద్ మండలంలో ఆదివాసీలే టార్గెట్..

పట్టాలు చేయిస్తానంటూ డబ్బులు వసూలు

అధికారులు తెలుసంటూ నమ్మబలికిన వైనం

40 మంది నుంచి రూ.50 లక్షల వరకు..

పట్టాలు చేయకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న రైతులు

ఆదిలాబాద్ రూరల్ మండలం అంకాపూర్, అంకోలి గ్రామాల్లో అసైన్డ్ భూముల పట్టాలు, పహాణీల పేరుతో ఓ ఆదివాసీ నేత అమాయక రైతులను మోసగించాడు. తహశీల్దార్ కార్యాలయాల్లోని అధికారులతో తనకు సంబంధాలు ఉన్నాయని నమ్మబలికాడు. ఒక్కో రైతు నుంచి లక్ష నుంచి రెండు లక్షల రూపాయల వరకు వసూలు చేశాడు. ఇలా సుమారు 30 నుంచి 40 మంది రైతుల నుంచి దాదాపు రూ. 50 లక్షల వరకు నగదు సేకరించాడు. అయితే డబ్బులు తీసుకున్నప్పటికీ భూముల పనులు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తూ వచ్చాడు. తిరిగి డబ్బులు అడిగితే ముఖం చాటేస్తుండటంతో బాధితులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ భారీ మోసంపై స్పందించిన రైతులు జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆరీలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ రూరల్ మండలం కండాపూర్ కంకోలి గ్రామాలతో పాటు గుట్టవత్యం ఆదివాసీ గ్రామాల్లోని అమాయక ఆదివాసీ దేవులను "రత్యంగా వేసుకుని భూమామల పట్టాలు చేయిస్తాడని సనా టీలు ఇప్పిస్తానంటూ అదవాన్ నేత జారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తహసీల్దార్ కార్యాలయాల్లో అధికారులు అందరూ తనకు తలునని, వార ద్వారా భూ సంబంధిత సమాలు చేయిస్తానని నమ్మబలికి ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష నుంచి రూ లక్షల వరకు తీసుమున్నట్లు సమాచారం. సుమారు 30 నుంచి 40 మంది వరకు డబ్బులు వెట్లుండగా మొత్తం కారాస రూ. 50 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలుస్తోంది. మంతంగా ఆసైప్తె భూములకు సంబంధించిన పట్టాలు, పహాణీలు చేయిస్తారనే నిబంధనల ప్రకారం అసైడ్ భూములకు సంబంధించిన పట్టాలు విషయంలో సంహితులు ఉన్నప్పటికీ.. సదరు నీత కొందరు అధికారులతో కుమ్మక్క ఇప్పటికే కొంతమంది భూములకు పట్టాలు ఇప్పంచాడనే ఆరోపణలు వినిపిస్తు "న్నాయి. దీంతో తాను ఎలాగైనా పట్టాలు చేయించగబడికీ సమ్మతంతో పలువురు ఆదివాసి రైతులు బారీ మొత్తంలో మబ్బులు ముట్టజెప్మీనట్లు సమాచారం. అయితే డబ్బులు చేసుకున్న తర్వాత పలుపురీ పట్టాల పనులు పూర్తి చేయకపో నడంతో పాటు, డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే కేసు. ఎల్లుండే అంటూ కాలయాపన చేస్తూ ముఖం బాటేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కొందను బాధిత ప్రతులు జిల్లా ఎసీని కలిసి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# మార్కెట్ల నిర్వహణ పేరట అక్రమాలు

బిల్లులు పెట్టారు కోట్లు కొల్లగొట్టారు

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 :** పంట ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడంతో పాటు, రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన మార్కెటింగ్ శాఖలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఉమ్మడి జిల్లాలోని పలు మార్కెట్లలో ఈ రసీదులకు బదులు చేతి రాతతో ఇవ్వడంతో భారీగా ఆదాయానికి గండిపడినట్లు ప్రభుత్వం గుర్తించింది. మార్కెట్లలో తనిఖీలు జరిపి ఆదాయ, వ్యయాలను పరిశీలన చేయాలని ఆదేశించింది. మార్కెట్లలో ఏటా నిర్వహణ పేరిట నిధులు స్వాహా చేస్తున్నారు. కొన్ని చోట్ల ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరగకపోయినా.. మరమ్మతులు, ఇతర పనుల పేరిట బిల్లులు పెట్టి నిధులు కాజేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.ఉమ్మడి జిల్లాలో 18 మార్కెట్లు ఉన్నాయి. ఆదిలాబాద్ మార్కెట్లలో మినహా ఇతర మార్కెట్లలో పత్తి క్రయవిక్రయాలు జరగవు. నిబంధనల మేరకు పత్తి వాహనాలు మార్కెట్కు వచ్చి, తూకం చేసుకున్న తర్వాత రైతులు జిన్నింగ్లో ఖాళీ చేయాలి. మార్కె దూరం ఉన్నాయనే సాకుతో నేరుగా జిన్నింగ్లోనే పత్తి విక్రయాలు జరుగుతున్నాయి. పత్తి క్రయవిక్రయాలకు జిల్లాలోని పలు మార్కెట్లలో రూ. లక్షల వ్యయంతో ఎలక్ట్రానిక్ కాంటాలు ఏర్పాటు చేశారు.ఆదిలాబాద్ జిల్లాలో బోథ్, ఇచ్చోడ, జైనథ్ మార్కెట్లలో ఎలక్ట్రానిక్ కాంటాలు వృథాగా ఉన్నాయి.కుమురంభీం జిల్లాలోని ఆసిఫాబాద్, జైనూర్, కాగజ్నగర్ మార్కెట్లకు పంట ఉత్పత్తులే రావు. కానీ ఏటా నిర్వహణ పేరిట నిధులు ఖర్చు చేస్తున్నారు.మంచిర్యాల, నిర్మల్ జిల్లాలోని భైంసా మార్కెట్తో పాటు ఇతర మార్కెట్లలో ఇదే పరిస్థితి ఉంది.ఉమ్మడి జిల్లాలో ఆదిలాబాద్ మార్కెట్లో తక్పట్టీ తదితర వాటిని ఇస్తారు. ఇక్కడ గుత్తేదారులతో కుమ్మకై మరమ్మతులకు ఎక్కువ మొత్తం చెల్లిస్తున్నారు. నిధుల వ్యయంపై పలు మార్కెట్లలో ఆరోపణలు రావడంతో గతేడాదికి సంబంధించిన దాదాపు రూ. కోటి చెల్లింపులు నిలిపివేశారు.టీఆర్ జారీలో అవకతవకలుజిల్లాలో జరిగే పత్తి క్రయ విక్రయాల్లో టీఆర్ (తాత్కాలిక రిజిస్ట్రేషన్) జారీలో జరిగిన అవకతవకల నేపథ్యంలో ఆదిలాబాద్ మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేశారు. జిల్లాలోని 18 మార్కెట్ల పరిధిలో టీఆర్ లు జారీ అయ్యాయి. ఎక్కువగా చెన్నూరు, ఆదిలాబాద్ మార్కెట్ల పరిధిలో జారీ కావడంతో ఆయా మార్కెట్ల కార్యదర్శులను సస్పెండ్ చేశారు.కుమురంభీం జిల్లాలో మరో ఇద్దరు అవుట్సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లను శాశ్వతంగా విధుల్లో నుంచి తొలగించారు.ఆన్లైన్ విధానం అమల్లోకి తీసుకొచ్చినా కొన్ని చెకోపోస్టుల్లో వచ్చే ఆదాయం కన్నా తగ్గడం అనుమానాలకు తావిస్తోంది.మార్కెట్లు: 18చెకోపోస్టులు: 22పత్తి విక్రయాలు: 60 లక్షల క్వింటాళ్లువస్తున్న ఆదాయం: రూ.65 కోట్లకు పైగాఎలక్ట్రానిక్ కాంటాలు: 38

# ఎయిర్పోర్టుకు ముగ్గురు నోడల్ అధికారులు

**జాయింట్ యూజర్ సేవల పర్యవేక్షణకు కీలకబాధ్యతలు**

**రక్షణ శాఖ, పౌర విమానయాన శాఖ,**

**రాష్ట్రప్రభుత్వం సమన్వయంతో పర్యవేక్షణ**

**త్వరలోనే మూడు గ్రామాల్లో భూసేకరణకు కార్యాచరణ**

**ఆదిలాబాద్ (లోకల్ గైడ్) సెప్టెంబర్ 21 :** ఆదిలాబాద్ లో అంతర్జాతీయ స్థాయిలో విమానాశ్రయ ఏర్పాటు కోసం వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇటీవల కేంద్ర రక్షణ శాఖ రాష్ట్రప్రభుత్వ ఉన్నతాధికారులు, పౌరవిమానయాన శాఖ సంయుక్త సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు జాయింట్ యూజర్ ఎయిర్ పోర్టు అంశాలపై సీరియస్ గా కస రత్తు సాగుతోంది. మూడుశాఖల ప్రాతిని ధ్యం, సమన్వయం, నిర్మాణ పనుల ఏ ర్పాట్ల పర్యవేక్షణకు ముగ్గురు నోడల్ అధి కారులను నియమిస్తూ కేంద్రప్రభుత్వ కార్యదర్శి తాజాగా ఉత్తర్వులు జారీచేశా రు. ము గ్గురు నోడల్ అధికారుల పర్య వేక్షణలో ఎయిర్పోర్టు నిర్మాణ పనులు ఇక్కడ అవసరమయ్యే వనరుల విని యోగం, రన్వే టర్మినల్స్, ఇతర ఆధు నిక, సాంకేజిక అంశాలపై అజమాయిషీ నిర్వహిస్తారు. ఈనెల 13న రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, పౌరవిమానయాన శా ఖ మంత్రి రాంమోహన్ నాయుడు తె లంగాణకు చెందిన కేంద్ర బొగ్గు గనుల శాఖామంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరి గిన కీలక సమావేశంలో తీసుకున్న నిర్ణ యాల మేరకు నోడల్ అధికారులను ని యమించారు. ఇండియన్ ఎయిర్పోర్స్ అథారిటి నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుజోయ్ దే, రక్షణ మంత్రిత్వశాఖనుం డి ఎయిర్ కమోడర్, రాహుల్ శుక్లా బేగంపేట, ఇండియన్ ఎయిర్ఫోర్స్ ట్రై నింగ్ కమాండ్ క్యాట్క అధికారి జ్యోతి ప్రకాష్ అగర్వాల్ను నియమిస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం విమానయాన రంగంలో తీసుకువచ్చిన సంస్కరణల్లో భాగంగా ఉడాన్స్కం కిం ద విమాన రాకపోకలు సాగించేలా చర్య లు చేపట్టే అవకాశం ఉంది. ఉడాన్ కనెక్టి విటి, కొత్త పరిశ్రమలు, యువతకు ఉపా ధి. భూసేకరణల పరిహారం తదితర అం శాలపై కూడ రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకదృ షిసారించనుంది. మొత్తం 2109 ఎకరా ల్లో భూసేకరణ చేపట్టి తెలంగాణలోనే ఆ తిపెద్ద విమానశ్రయాన్ని ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే మూడు గ్రా మాల్లో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయగా మిగిలిన అనుకుంట, ఖానాపూ ర్, ఆదిలాబాద్ అర్బన్ గ్రామశివారుల్లో భూసేకరణ ప్రక్రియ ముమ్మరంగా చేప ట్టనున్నారు. విమానాశ్రయానికి డిపిఆర్ మాస్టర్ ప్లాన్కసరత్తులో భాగంగా ము గ్గురు నోడల్ అధకారుల పర్యవేక్షణలో చర్యలు చేపట్టేలా ప్రణాళికలు రూపాం దించనున్నారు. మూడుశాఖల నుండి ఎయిర్పోర్టు నిర్మాణానికి శరవేగంగా అడుగులు పడుతుండటంతో రెండేళ్ల లోగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు పూ ర్తయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ ఉత్తర తెలంగాణకే తలమానికమ..

ఉత్తర తెలంగాణకు ఎయిర్పోర్ట్ బూస్ట్

ఆదిలాబాద్లో కొత్త విమానాశ్రయం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 :** తెలంగాణలో విమానయాన మౌలిక వసతుల విస్తరణకు మరో కీలక ముందడుగు పడనుంది. ఆదిలాబాద్లో రక్షణ, పౌర అవసరాలకు కలిపి ఉపయోగించుకునే జాయింట్ యూజ్ ఎయిర్పోర్ట్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్రెడ్డి తెలిపారు. ప్రతిపాదిత విమానాశ్రయాన్ని సుమారు 1,500 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆదిలాబాద్లో ఎయిర్పోర్టుతో పాటు ఎయిర్ఫోర్స్ బేస్, శిక్షణ కేంద్రం, కార్యాలయాలు, టౌన్షిప్లు, నివాస సముదాయాలు కూడా ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందని కిషన్రెడ్డి తెలిపారు. రక్షణ అవసరాలకు ఉపయోగపడే ఈ విమానాశ్రయాన్ని పౌర విమానాశ్రయంగానూ వినియోగించేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు.ఆదిలాబాద్లో విమానాశ్రయం ఏర్పాటుపై తాను, ఇతర కేంద్ర మంత్రులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే చర్చలు జరిపినట్లు కిషన్రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పౌర విమానయాన శాఖ, రక్షణ శాఖల నుంచి నోడల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. మూడు శాఖల మధ్య సమన్వయం పెంచడం ద్వారా భూసేకరణ, ప్రణాళిక, అనుమతులు, నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియలను వేగంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంది. రక్షణ అవసరాలతో పాటు సాధారణ ప్రయాణికులకు విమాన సదుపాయం అందుబాటులోకి వస్తే ఆదిలాబాద్ ప్రాంతానికి మెరుగైన విమాన కనెక్టివిటీ ఏర్పడే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం ఉత్తర తెలంగాణలో విమానయాన సదుపాయాల పరంగా పరిమిత అవకాశాలు ఉండటంతో హైదరాబాద్, పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది. ఆదిలాబాద్లో పౌర విమాన సేవలు అందుబాటులోకి వస్తే వ్యాపార, పారిశ్రామిక, విద్య, వైద్య, పర్యాటక రంగాలకు ప్రయాణ సౌకర్యం మెరుగయ్యే అవకాశం ఉంది.వరంగల్ ఎయిర్పోర్టుపైనా కసరత్తుఇదిలా ఉండగా వరంగల్లో ప్రతిపాదించిన విమానాశ్రయానికి సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (ఞూ=) తయారీ కొనసాగుతోందని కిషన్రెడ్డి తెలిపారు. విమానాశ్రయంలో నిర్మించాల్సిన భవనాల లేఅవుట్ తుది దశకు చేరుకుందని చెప్పారు. వరంగల్ ఎయిర్పోర్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్వరలోనే భూమిపూజ చేసే అవకాశం ఉందని కిషన్రెడ్డి పేర్కొన్నారు. ఆదిలాబాద్ ప్రాజెక్టు పూర్తయితే ఉత్తర తెలంగాణలో రక్షణ, పౌర విమానయాన అవసరాలకు ఒకేసారి ఉపయోగపడే మౌలిక వసతి ఏర్పడే అవకాశం ఉంది. అయితే భూమి, అనుమతులు, నిర్మాణం, విమాన సర్వీసుల ప్రారంభానికి సంబంధించిన తదుపరి దశలు పూర్తయ్యే కొద్దీ ప్రాజెక్టు స్వరూపం మరింత స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# భక్తుల కోరికలు తీర్చే స్వయంభు కొరడి గణపతి

**ఆదిలాబాద్ జిల్లా భైంసా, సెప్టెంబర్ 21 (లోకల్ గైడ్) :** దేవతా విగ్రహాలు రాయి, లోహాలు, కర్రలతో శిల్పులు, కళాకారులు తయారు చేయడం పరిపాటి. మానవ ప్రయత్నం లేకుండా చెట్టు యొక్క నేల లోపలి భాగం కొరడి(వేరు భాగం) నందు స్వయంభుగా వెలసిన గణపతి కాబట్టి కొరడి గణపతి గా ఇటీవల బహుళ ప్రాచుర్యంలోనికి వచ్చింది. భక్తులు కోరిన కోరికలు నెరవేరుతుండడంతో తెలంగాణ, మహారాష్ట్రల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి దర్శించుకుంటున్నారు.

భైంసా నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో..

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గం భైంసా పట్టణం నుండి నిర్మల్ వెళ్లే రహదారికి ఐదు కిలోమీటర్ల దూరంలో మాటేగాం గ్రామంలో కొలువుదీరింది కొరడి గణపతి. స్థల పురాణం ప్రకారం 2015 సంవత్సరము లో గ్రామానికి చెందిన ప్రకాష్ పటేల్ అనే రైతు తన వ్యవసాయ క్షేత్రం నుండి జెసిబి సాయంతో చెట్లను కూకటి వేళ్లతో సహా పెకిలించి డాక్టర్ తుకారం ఇంటి ప్రక్కన భద్రపరిచారు. కొన్ని మొద్దులను ఇంటి అవసరాలకు వాడుకున్నారు. మిగిలినవి మొద్దులు రెండు సంవత్సరాల పాటు

పూజలందుకుంటున్న స్వయంభూ కొరడి గణపతి

నిరుపయోగంగా పడి ఉన్నాయి. 2017 వ సంవత్సరంలో ముగ్గురు పిల్లలు క్రికెట్ ఆడుకుంటుండగా బంతి మొద్దులు ఉన్న ప్రాంతానికి చేరింది. బంతిని తీసుకునే క్రమంలో గణపతి ఆకృతిలో ఉన్న కోరాడి పి ల్లల దృష్టిని ఆకర్షించింది. ఆరుబయట గణపతి ఆకారంలో ఉన్న కోరడిని ఇంటి ఆవరణలోనికి చేర్చి పూజించారు. విషయ ముగ్రామ పెద్దల వద్దకు చేరింది. పండితులు, పూజారులు పరిశీలించి స్వయంభుగా వెలసిన కొండి గణపతి గుర్తించారు. పూజాది కాలు నిర్వహించాలని సూచించారు.

2017 నుండి పూజలు..

వేద పండితుల సూచనలతో ప్రత్యేకస్థలంలో కొరడి గణపతినీ ప్రతిష్టించి 2017 జూలై 23 శ్రావణ అమావాస్య నుండి గ్రామ పెద్దలు పూజించడం మొదలుపెట్టారు. 2017 లో మొదలైన కొరడి గణపతి వినాయక చవితి ఉత్సవాలు 11 నిర్వహిస్తున్నారు. భక్తులు కోరిన కోరికలు నెరవేరుతుండడంతో ప్రతి సంవత్సరం మాటేగాం సందర్శించే భక్తుల సంఖ్య వేల నుండి లక్షలకు చేరింది. వినాయః చవితి ఉత్సవాల సందర్భంగా 11 రోజులపాటు మాటేగాం గ్రామస్తులు కోరడి గణపతి నీ దర్శించుకోవడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం స్వచ్ఛందంగా పనిచేస్తున్నారు. భక్తులకు ప్రతిరోజు అన్నదానం నిర్వహిసు న్నారు. ప్రతిరోజు తెల్లవారుజామున 5 గంటల 15 నిమిషాలకు కాగడ హారతి, 7.30, 8 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రాత్రి భజనలు కీర్తనాలతో గ్రామం భక్తి భావనలతో పరవశిస్తున్నది. ముధోల్ నియోజకవర్గ 1956 వరకు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో కొనసాగింది. మట్టి, కర్ర పూజించడం ఈ ప్రాంతంలో అనాదిగా కొనసాగుతుంది.

# మంజులాపూర్ ఘటనలో మృతి చెందిన యువకుడి పార్థివ కాయాకి నివాళులు అర్పించిన

## ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 (నిర్మల్) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని మంజులాపూర్లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి యువకుడు మృతి చెందిన ఘటన విషాదకరం. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు మృతి చెందిన యువకుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, యువకుడి మృతదేహానికి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే గారు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# తెలంగాణ జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 14 వ వర్ధంతి.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా నల్గొండ పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రోడ్డు నందు విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కొండా లక్ష్మణ్ బాబూజీ గారిని ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా డిక్లేర్ చేయాలని రాష్ట్ ఎ్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది నిజాం ప్రభులకు లోవ్యతిరేకంగా పోరాడినటువంటి గొప్ప యోధుడు అదే విధంగా పు ఉద్యమంలో స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ గారి వెంటనే నడిచినవచ్చినటువంటి గొప్ప నాయకుడు అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐదు సార్లు ఎమ్మెల్యేగా మంత్రివర్యులుగా చేసినటువంటి గొప్ప నాయకుడు 1969 లో తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసినటువంటి గొప్ప నాయకుడు అడ్వకేట్ గా పేదలకు ఎన్నో కేసులను ఉచితంగా వాదించినటువంటి గొప్ప నాయకుడు అప్పటినుండి తెలంగాణ వచ్చేంతవరకు ఏ పదవులు స్వీకరించనని చెప్పి ఎన్నోసార్లు అవకాశాలు వచ్చిన తీసుకోనటువంటి నిశ్చలమైన మనస్తత్వం ఉన్నటువంటి నాయకుడు తొలి దేశ మలిదశ ఉద్యమంలో కూడా వారు తెలంగాణ రాష్ట్రంలో బస్సు యాత్ర పెట్టి ఢిల్లీలో చలిలో సైతం దీక్ష తీసినటువంటి గొప్ప నాయకుడు వారి నీ తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని నలగొండ బీసీ సంక్షేమ సంఘం నుంచి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు పుట్ట వెంకన్న గౌడ్ ,కోట్ల సునీత, ఈ వీరమల్లు ,నాగరాజు గౌడ్, కర్నాటి మచ్చ గిరి, గద్దె నాగరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# పానగల్ భవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ మండపాన్ని సందర్శించిన మూడవ డివిజన్ కార్పొరేటర్ పేర్ల అశోక్ చంద్ర మల్లేశ్వరి



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** పానగల్లు పరిధిలోని భవానీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గణేష్ మండపాన్ని 3 డివిజన్ కార్పొరేటర్ పేర్ల అశోక్ చంద్ర మల్లీశ్వరీ సందర్శించి, గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ సభ్యులను అభినందించడం జరిగింది. అదేవిధంగా కమిటీ సభ్యులకు కొన్ని సూచనలు సలహాలు నిమజ్జనం గురించి తగిన జాగ్రత్తలు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తక్కెల హరి, అనుముల అశోక్ భాగ్య, బీమనపల్లి శంకర్, శ్రీను, సిరిపంగ చందు, కార్తీక్, శివ, కాలనీ వాసులు, భక్తులు పాల్గొనడం జరిగింది

# ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**పల్లెపహాడ్లో పోస్టర్ ఆవిష్కరించిన వ్యవసాయ కూలీలు.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** రైతులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం జరిగే పోరాటాలను మరింత బలోపేతం చేయాలని, సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో ఖమ్మం నగరంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు--కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ 4వ మహాసభలను జయప్రదం చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరి ఉపేంద్ర, ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి పుట్ట సత్తయ్య లు పిలుపునిచ్చారు.నార్కట్పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో వ్యవసాయ కూలీల ఆధ్వర్యంలో ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పీ.ఓ.డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరి ఉపేంద్ర, ఏ.ఐ.కే.ఎం.ఎస్ జిల్లా కోశాధికారి పుట్ట సత్తయ్య మాట్లాడుతూ, రైతులు, వ్యవసాయ కూలీలు నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. వ్యవసాయ రంగ సంక్షోభం, కూలీలకు ఉపాధి కొరత, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వంటి సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.రైతులు, వ్యవసాయ కూలీల హక్కుల కోసం జరిగే పోరాటాలను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించి సంఘటిత ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు.ఖమ్మంలో సెప్టెంబర్ 28న నిర్వహించే బహిరంగ సభకు నల్లగొండ జిల్లా నుంచి రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ నాయకులు, వ్యవసాయ కూలీలు తోడుసు జయ లక్ష్మి, మట్టిపెల్లి యాదమ్మ, పజ్జూరు పద్మ, బత్తుల అండమ్మా, సిరబోయిన కళమ్మ, ఖమ్మపాటి యల్లమ్మ, చంద్రయ్య, రాజయ్య, సుశీల, భద్రమ్మ, దోమల సోమమ్మ, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని మహా నాయకులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

వర్ధంతి సెప్టెంబర్ 21 సందర్భంగా

అక్షర నివాళి.....

నిజాం గుండెల్లో నిద్రపట్టని కలలా...
బాంబు వ్యూహంతో ఉరిమిన
మహా యోధులు మీరు,
కత్తుల నీడలో న్యాయం కోసం
ఉచితంగా వాదించిన ధీరులు మీరు!

పదవులంటే తృణమన్నారు...
తెలంగాణ అంటే ప్రాణమన్నారు,
మంత్రి కుర్చీని సైతం వదిలి
జనం గుండెల్లో కొలువైన నాయకులు
మీరు!

ధనం వెంట పరుగెత్తలేదు...
కష్టార్జితాన్ని ప్రజలకు పంచిన
మహర్షులు మీరు,
స్వార్థం ఎరుగని రాజకీయంలో
మచ్చలేని నడక నడిచిన
బాపూజీలు మీరు!

1952లోనే బీజం వేశారు...
సహకారమే శ్వాస అన్నారు,
దేశానికే దారి చూపిన
సహకార సౌధాల సృష్టికర్తలు మీరు!

తొలి, మలి ఉద్యమాల్లో రగిలి
రగిలించిన అగ్ని జ్వాలమీరు,
ప్రతి గోసకు గొంతుకలు మీరు,
97 ఏళ్ల వయసులోనూ...
ఢిల్లీ వీధుల్లో ఆకలితో నిలబడి
తెలంగాణ కోసం దీక్ష చేసిన
అలుపెరగని పోరాటం మీరు!

ఓ బాపూజీ...
మీరు మనిషి కాదు, ఒక శకం,
మీరు పేరు కాదు, ఒక నినాదం,
తెలంగాణ ఉన్నంత వరకు
మీ జ్ఞాపకం



# మాదారం నుంచి సీఎంఆర్ఎఫ్‌కు బలమైన బాట

**సర్పంచ్ ఉమా నరేష్ చొరవతో 150 మంది లబ్ధిదారులకు రూ.కోటికి పైగా**

**సీఎంఆర్ఎఫ్ సాయం.. ఎంపీ రఘురాం రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ**



కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 21 (లోకల్ గైడ్ న్యూస్) : అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) కొంతమేరకు ఆర్థిక భరోసాగా నిలుస్తోందని ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు సోమవారం ఎంపీ రఘురాం రెడ్డి, మాదారం గ్రామ సర్పంచ్ ఉమా నరేష్ కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా అందే ఆర్థిక సహాయం కొంతమేరకు ఆసరాగా ఉంటుందని తెలిపారు. మాదారం గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ ఉమా నరేష్ సహకారంతో సుమారు 150 మంది లబ్ధిదారులకు రూ.కోటికి పైగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందేలా కృషి చేసినట్లు తెలిపారు. గ్రామంలోని అనారోగ్య బాధితులకు ప్రభుత్వ సహాయం అందేలా సర్పంచ్ ఉమా నరేష్ చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. అనంతరం మాదారం, గోవిందా తండా గ్రామాలకు సంబంధించిన పలు కీలక సమస్యలను సర్పంచ్ ఉమా నరేష్ ఎంపీ రఘురాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఎంపీని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలూమంగా, కాసాని లక్ష్మీనారాయణ, బట్టు నరసయ్య, వాంకుడోతు వీరన్న, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో కమిషనర్ తనిఖీలు

**రోడ్ల నిర్వహణ, దోమల నియంత్రణతో పాటు గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్ష**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, సెప్టెంబర్ 21 :** మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పౌర సదుపాయాల నిర్వహణ, పారిశుద్ధ్యం, దోమల నియంత్రణ చర్యలు, గణేష్ నిమజ్జన ఏర్పాట్లను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మౌలాలి ఫ్లైఓవర్ వద్ద కొనసాగుతున్న బీటీ ప్యాచ్ పనులను పరిశీలించిన కమిషనర్.. రహదారి నిర్వహణలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ ఎక్స్‌రోడ్‌లో రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చెట్ల కొమ్మల తొలగింపు పనులను పరిశీలించారు.త్తమ్‌నగర్ ఎక్స్‌రోడ్ వద్ద చేపడుతున్న బీటీ ప్యాచ్ పనులను కూడా కమిషనర్ సమీక్షించారు. పనులను నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న పాత బావిని పరిశీలించిన కమిషనర్.. అక్కడ దోమల వృద్ధికి అవకాశం ఉన్న పరిస్థితులను గుర్తించి, లార్వా నియంత్రణతో పాటు నివారణ చర్యలను సమీక్షించారు. పరిసరాల్లో పారిశుద్ధ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు.అనంతరం సఫిల్‌గూడ చెరువును సందర్శించి గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు, భద్రత, పారిశుద్ధ్య చర్యలను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.పౌర పనుల నాణ్యత, సకాలంలో అమలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

# మండల కేంద్రంలో కి ఘనంగా స్వాగతం పలికిన మహిళలు...

**మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ సందర్శించిన మల్లన్న...**

**టీఆర్పీ జెండా ఆవిష్కరణ అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడినా మల్లన్న....**








**లోకల్ గైడ్ న్యూస్ 21 కొందుర్గ్.. :** కొందుర్గ్ మండల కేంద్రంలోని బస్టాండ్ పరిసరాలలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం టీఆర్పీ అధినేత మండల కేంద్రములో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అన్ని అవకాశాలు ఉన్నత వర్గాలు మాత్రమే పొందుతూ మనల్ని కేవలం ఓటరు లాగానే చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం. ఉచిత హామీలు ఉంచింది తప్ప మనకు చేసింది ఏమి లేదని ఎనబై శాతం ఉన్న మనం కేవలం ఓటరు లాగే చేస్తున్నారు తప్ప మనకు ఎలాంటి అవకాశాలు ఇవ్వలేదని అన్నారు. నియోజక వర్గంలో ఇది బహుజనుల పార్టీ వేలమలను రెడ్లను నమ్మకూడదని మన ఓట్లు మన సీట్లు అనే లక్ష్యంతో మనందరం పనిచేయాలని కేవలం బహుజనుల ఓట్ల ద్వారానే అధికారం చెలాయిస్తున్నారని మనపై వారు అన్యాయముగా ఆస్తులనుసంపాదించారని ,రానున్న రోజులో ప్రతి బహుజన కుటుంబానికి రెండెకరాల భూమి పంచుతామని ఇకపై రెడ్ల ప్రయత్నం పెత్తనం సాగదని ఆయన తీవ్రబాగా మండిపడ్డారు..తెలంగాణ ఉద్యమం పేదలు విద్యార్థి సంఘాల ద్వారానే సాధ్యమైందని ఈ దొరలు సాధించింది ఏమీలేదని .ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ కుటుంబాలు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ద్వారానే పేదల స్వప్నం సాధ్యం అవుతుందని బలహీన వర్గాల కోసం మరింత పోరాటం చేస్తామని తెలంగాణ రాష్ట్రంలో 59 నియోజక వర్గాలో తప్పక అధికారం సాధిస్తానని 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని మోసం చేశారని,బహుజలకు ,సర్కారు దవాఖానకు ,సరైన సౌకర్యాలు లేవని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ మండలంలో చాలా ఇబ్బందులు.ఉన్నాయని .అన్నారు కొన్ని గ్రామాలలో ఎస్సీలకు పేదలకు ఇంద్రమ్మ ఇళ్ళలో తీరని అన్యాయం జరిగిందని ప్రభుత్వం పై చాలా తీవ్ర స్థాయిలో మండి పడ్డారు..

# వినాయక పూజా పాల్గొన్న గవినొళ్ల శ్రీనివాస్



**నారాయణపేట సెప్టెంబర్ 21 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సరస్వతినగర్ కాలనీలో మారుతీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో సోమవారం ప్రత్యేక పూజలు, హారతి కార్య క్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బాపన్ పల్లి సర్పంచ్ గవినొళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి హార తి ఇచ్చారు.ఈ కార్యక్రమం లో అఖిల భారత అయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు కాకర్ల భీమయ్య, దామర్‌గిద్ద తాండా సర్పంచుల సంఘం అధ్యక్షుడు శరణ్య నాయక్, కాలనీ ప్రెసిడెంట్ గోవింద్ గేరి లక్ష్మణ్, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రాం రెడ్డి, బాలాజీ, నారాయణ రావు, వెంకటేష్, మారుతీ ఫ్రెండ్స్ అధ్యక్షులు శివరెడ్డి, ఉలిగుండం అనంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వినాయక సంఘం సభ్యులు అతిథు లను శాలువాలతో ఘనంగా సన్మానించి గౌరవించారు. అనంతరం గవినొళ్ల శ్రీనివాస్ మాట్లాడు తూ విఘ్నేశ్వరుడి ఆశీస్సు లు ప్రజలందరిపై ఉండాల ని, ప్రతి కుటుంబం సుఖసం తోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో నిర్వహిం చడం అభినందనీయమని అన్నారు.అన్నదాన కార్యక్రమం నిర్వహణకు తనవంతు సహాయంగా రూ.10,000 ఆర్థిక సహాయాన్ని గవినొళ్ల శ్రీనివాస్ అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం అందించారు.ఈ కార్య క్రమంలో మారుతీ ఫ్రెండ్స్ సభ్యులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:1.గణపతి పూజ లో పాల్గొన్న గవినోల్ల శ్రీనివాస్

# మచ్చలేని మహానాయకుడు బాపూజీకి అక్షర నివాళి

**పదవిని వదిలి ప్రజల పక్షాన నిలిచిన త్యాగశీలి.. నిజాయితీ,**

**స్వాభిమానం, సేవకు నిలువెత్తు ప్రతిరూపం**

**సెప్టెంబర్ 21 వర్ధంతి సందర్భంగా ప్రత్యేక సంపాదకీయం**





రాజకీయాల్లో పదవి ఒక బాధ్యతా? లేక అధికారాన్ని అనుభవించే అవకాశమా? ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులా? లేక ఎన్నికల తర్వాత అధికారం మరొకరి చేతుల్లోకి వెళ్లిపోతుందా? ఈ ప్రశ్నలు నేటి ప్రజాజీవితాన్ని పరిశీలిస్తున్న ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తున్నాయి.ఇలాంటి సమయంలో పదవిని లక్ష్యంగా కాకుండా ప్రజల ఆకాంక్షలను తన రాజకీయ జీవితానికి కేంద్రంగా చేసుకున్న మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ. సెప్టెంబర్ 21 ఆయన వర్ధంతి. ఆయనను స్మరించుకోవడం ఒక వ్యక్తికి నివాళి అర్పించడం మాత్రమే కాదు.. ప్రజాజీవితంలో విలువలకు ఉన్న ప్రాధాన్యాన్ని గుర్తుచేసుకోవడం.తెలంగాణ చరిత్రలో బాపూజీ పేరు పోరాటం, త్యాగం, స్వాభిమానం, సేవ అనే నాలుగు పదాలతో విడదీయలేనంతగా ముడిపడి ఉంది.నిరంకుశ పాలనను ప్రశ్నించిన ధైర్యం1915లో ఆదిలాబాద్ జిల్లా వాంకిడిలో జన్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ యువకుడిగానే సామాజిక, రాజకీయ పరిణామాలపై స్పందించారు. నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న అణచివేతకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో పాల్గొన్నారు. జైలు జీవితం కూడా అనుభవించారు.న్యాయవాదిగా పనిచేసిన ఆయనకు వృత్తి కేవలం ఆర్థిక జీవనోపాధి కాదు. పేదలు, బలహీన వర్గాలకు న్యాయ సహాయం అందించడం ద్వారా న్యాయం సామాన్యుడికి అందుబాటులో ఉండాలనే భావనను ఆచరణలో చూపించారు.ఆ రోజుల్లో అధికారాన్ని ప్రశ్నించడం ఎంతటి సాహసమో చరిత్ర చెబుతుంది. ఆ సాహసాన్ని తన జీవితంలో భాగంగా చేసుకున్న వారిలో బాపూజీ ఒకరు.పదవిని త్యాగం చేసిన రాజకీయ నాయకుడుస్వాతంత్ర్యానంతరం రాజకీయాల్లోకి వచ్చిన బాపూజీ శాసనసభ్యుడిగా, మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. అయితే పదవి ఆయనకు అంతిమ గమ్యం కాలేదు.ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షకు మద్దతుగా మంత్రి పదవికి రాజీనామా చేయడం ఆయన రాజకీయ ప్రస్థానంలో ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. పదవి చేతిలో ఉన్నప్పుడు దానిని కాపాడుకోవడం సులభం. కానీ ఒక రాజకీయ లక్ష్యం కోసం పదవినే వదులుకోవడం మరో విషయం.అందుకే బాపూజీ రాజకీయ జీవితం నేటికీ చర్చకు వస్తోంది. ప్రజా ఆకాంక్ష, వ్యక్తిగత రాజకీయ భవిష్యత్తు మధ్య సంఘర్షణ వచ్చినప్పుడు ఒక నాయకుడు ఏది ఎంచుకోవాలి అనే ప్రశ్నకు ఆయన జీవితం ఒక చారిత్రక ఉదాహరణగా నిలిచింది.

సహకార స్ఫూర్తికి పెద్దపీట

రైతులు, చేనేత కార్మికులు, గ్రామీణ ప్రజలు తమ ఆర్థిక జీవితంపై తామే నియంత్రణ సాధించాలనే ఆలోచనకు బాపూజీ ప్రాధాన్యం ఇచ్చారు. సహకార రంగం ద్వారా సామాన్య ప్రజలు సంఘటితంగా ముందుకు వెళ్లాలని ప్రోత్సహించారు.ముఖ్యంగా చేనేత రంగంలో సహకార వ్యవస్థకు ఆయన అందించిన సేవ ప్రస్తావించదగినది. ఒక వ్యక్తి ఎదగడం కంటే ఒక సమూహం ఆర్థికంగా బలపడటం ముఖ్యమనే ఆలోచనలో ఆయన సామాజిక దృక్పథం కనిపిస్తుంది.ఉద్యమం వయసును చూడదు1969 తొలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న బాపూజీ, దశాబ్దాల తరువాత మలి దశ తెలంగాణ ఉద్యమంలోనూ తన మద్దతును కొనసాగించారు. వయసు పెరిగినా ఉద్యమ ఆకాంక్ష పట్ల ఆయన నిబద్ధత తగ్గలేదు.హైదరాబాద్‌లోని ఆయన నివాసం 'జలదృశ్యం' తెలంగాణ ఉద్యమ కార్యకలాపాలకు వేదికగా నిలిచింది. ఢిల్లీలోనూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఇది ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తుంది. ఉద్యమానికి శరీర వయసు కాదు.. ఆలోచనపై ఉన్న నమ్మకం, ప్రజల పట్ల ఉన్న బాధ్యతే ప్రధాన బలం.విగ్రహాలు సరిపోతాయా?రాష్ట్ర ఆవిర్భావం తరువాత బాపూజీ పేరుతో పలు స్మారక కార్యక్రమాలు, సంస్థలు, విగ్రహాలు ఏర్పడ్డాయి. జయంతి, వర్ధంతి సందర్భాల్లో నివాళులు అర్పించడం కొనసాగుతోంది.

కానీ అసలు ప్రశ్న ఇక్కడే మొదలవుతుంది.

బాపూజీకి విగ్రహం ఏర్పాటు చేశామా? లేక ఆయన విలువలను ప్రజాజీవితంలో నిలబెట్టామా?నివాళి సభలో ఆయనను పొగడటం సులభం. ఆయన పాటించిన విలువలను ఆచరించడం కష్టం.పదవిని ప్రజాసేవగా చూడటం.. అధికారాన్ని బాధ్యతగా భావించడం.. బలహీనుల పక్షాన నిలవడం.. స్వార్థ ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం.. ఇవే బాపూజీ జీవితానికి అసలైన స్మారకాలు.నేటి తరానికి అవసరమైన బాపూజీనేటి రాజకీయ, సామాజిక జీవితంలో బాపూజీని స్మరించుకోవాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? కారణం స్పష్టమే. ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికలతో పూర్తికాదు. ఎన్నికల తర్వాత కూడా ప్రజల పట్ల జవాబుదారీతనం ఉండాలి.త్యాగం --- పదవి శాశ్వతం కాదనే స్పృహ.నిజాయితీ --- ప్రజా జీవితంలో విశ్వసనీయతకు పునాది.సేవ --- అధికారం ప్రజల కోసం వినియోగించాల్సిన బాధ్యత.స్వాభిమానం --- ప్రజల హక్కులు, ప్రాంతీయ ఆకాంక్షల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిలబడే ధైర్యం.పట్టుదల --- లక్ష్యం కోసం వయసును, కష్టాలను లెక్కచేయని నిబద్ధత.ఇవే బాపూజీ జీవితం నుంచి కనిపించే ప్రధాన పాఠాలు.నిజమైన నివాళి ఏది?కొండా లక్ష్మణ్ బాపూజీని ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే గుర్తుంచుకోవడం ఆయన ప్రస్థానాన్ని చిన్నచూపు చూడటమే. ఆయన జీవితం ఒక సామాజిక సందేశం. అధికారం వచ్చినా విలువలను కోల్పోకూడదని, ప్రజల కోసం పోరాడే హక్కు వయసుతో ముగియదని, పదవి కంటే ప్రజల విశ్వాసమే ముఖ్యమని ఆయన ప్రస్థానం గుర్తుచేస్తుంది.సెప్టెంబర్ 21న ఆయన వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించడం అవసరమే. కానీ అంతకంటే అవసరమైనది ఆయన చూపిన విలువలను మన ప్రజాజీవితంలో ఎంతవరకు నిలబెట్టగలిగామనే ప్రశ్న వేసుకోవడం.బాపూజీకి నిజమైన నివాళి విగ్రహానికి పూలమాల కాదు.. ప్రజాస్వామ్యానికి విలువలు, రాజకీయాలకు నిజాయితీ, ప్రజాసేవకు నిబద్ధతను తిరిగి తీసుకురావాలనే సంకల్పం.తెలంగాణ స్వాభిమానం, సామాజిక న్యాయం, సహకార స్ఫూర్తి, ప్రజా సంక్షేమం కోసం ఆయన కలలు కన్న విలువలు తరతరాలకు చేరాలి.ఓ బాపూజీ..మీ పోరాటానికి వందనం..మీ త్యాగానికి వందనం..మీ నిజాయితీకి వందనం..మీ విలువలను నిలబెట్టే ప్రతి ప్రయత్నానికీ ఇదే మా అక్షర నివాళి.వనం రామకృష్ణ,మేడ్చల్ జిల్లా ప్రతినిధి,లోకల్ గైడ్ తెలుగు దినపత్రిక ఉ మీడియా.

# పేటలో 24న రాత్రి గణేష్ శోభా యాత్ర

**25 సాయంత్రానికల్లా నిమజ్జనం చేయాలి**

**గణేష్ ఉత్సవ సమితి**

**నారాయణపేట జిల్లా కేంద్రంలో అనాదిగా దశా బ్దాలుగా ప్రతిష్టాత్మకంగా**



హిందూ పండుగ లో అత్యంత ముఖ్యమైన వినాయక నవరాత్రులు ముగించుకొని నిమజ్జన శోభాయాత్రకు ఈ సారి సైతం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు పట్టణ గణేష్ ఉత్సవ సమితి తెలిపింది.వివిధ గణేష్ మండప నిర్వాహకులు సహకరించి నారాయణపేట నగరము లో ఈనెల 24 వ తేదీ రాత్రి జరుగు గణేష్ నిమజ్జనం శోభాయాత్ర లో హిందూ బంధువులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని 25 న సాయంత్రానికల్లా నిమజ్జనం ముగించాలని కోరారు.కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు భీమ్ చందర్ గౌడ్, కార్యద ర్శి మిర్చి వెంకటయ్య, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, నగర అధ్యక్షుడు మురళి బట్టడ్ నగర కార్యదర్శి ప్రవీణ్ కడదాస్ , రవికుమార్ గౌడ్ ,వడ్ల శ్రావణ్ ,రాజశేఖర్ ,సందీప్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:2.సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు భీమ్ చందర్ గౌడ్

# 82 వ రోజు లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 21:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేన్ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం 82వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కొనసాగింది.లయన్ బాలాజీ ఎక్బోటే తన జన్మదిన సందర్భంగా అన్నదానం స్పాన్సర్ చేశా రు.అన్న దాన కార్యక్రమం స్థానిక సత్యనారాయణ స్వామి చౌరస్తాలో ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు..ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిలవడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైటప్:3.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

# తెలంగాణ కోసం తన మంత్రి పదవికి

# రాజీనామా చేసిన మొదటి వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ.

**మచ్చ లేని మహా నాయకుడు బాపూజీ.**

**పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి వేడుకలు .**

**పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు పొట్ట బత్తుల సత్యనారాయణ**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** మచ్చలేని మహా నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు పోట్టుబత్తుల సత్యనారాయణ అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 14 వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణ కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు నందు గల కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు పొట్ట బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవి కి రాజీనామా చేసిన మొట్టమొదటి వ్యక్తి అన్నారు.. తెలంగాణ చరిత్రలో బాపూజీ పేరు పోరాటం, త్యాగం ,స్వాభిమానం, సేవ అనే నాలుగు పదాలతో విడదీయలేనంతగా ముడిపడి ఉందన్నారు. శాసనసభ్యుడిగా మంత్రిగా తెలంగాణ ప్రజలకు తన సేవలు అందించిన ఆదని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఆయన జీవితాంతం పోరాడిన వ్యక్తి అని అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమం మొదలుకొని మలి దశ ఉద్యమంలో సైతం తను పోరాడిన పోరాట పటిమను తెలంగాణ వాదులందరూ ఆదర్శంగా తీసుకొని పోరాడి తెలంగాణ సాధించుకున్నారన్నారు. 97 సంవత్సరాల వయసులో సైతం తెలంగాణ ఉద్యమ పటిమను కనబరిచారు అన్నారు. ఆయన మరణం తెలంగాణ సమాజానికి, పద్మశాలి సమాజానికి తీరని లోటు అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించడం ఆయన చూడకుండానే కనుమూసా అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క పద్మశాలి నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి యాదగిరి, పున్నా రవీందర్, మిర్యాల వెంకటేశం, మిరియాల స్వామి, రాపోలు దత్త గణేష్, జె ల్లా బిక్షం, పసునూరి యోగానందం, వనం చంద్రశేఖర్, మూక సైదులు, మూక వేణు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రజావాణి 8 ఫిర్యాదులు

**ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి కలెక్టర్**



**నారాయణపేట సెప్టెంబర్ 21 :** ప్రజావాణి ఫిర్యాదుల కు ప్రాధాన్యత ఇచ్చి వీలై నంత త్వరగా వాటిని పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా వాణి సమావేశ మందిరం లో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమా నికి 8 ఫిర్యాదులు వచ్చా యి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమ ర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీ లను ఎప్పటికప్పుడు పరి శీలించి వెంటనే పరిష్క రించాలన్నారు.ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:6.ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

# విద్యుత్ శాఖ ఖమ్మం ఆపరేషన్ సర్కిల్

**వినాయక నిమజ్జనం సందర్భంగా నిరంతరాయ విద్యుత్ సరఫరాకు ప్రత్యేక చర్యలు**

**ఖమ్మం, సెప్టెంబర్,21: లోకల్ గైడ్:** ఖమ్మం జిల్లాలో 23.09.2026న నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా, నిమజ్జన కార్యక్రమాలు సురక్షితంగా మరియు సజావుగా జరిగేలా ఖమ్మం ఆపరేషన్ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి.శ్రీనివాస చారి , ఆపరేషన్ సర్కిల్, ఖమ్మం తెలిపారు.జిల్లాలో గుర్తించిన వివిధ నిమజ్జన కేంద్రాలు, ప్రధాన ఊరేగింపు మార్గాల్లో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ఆయా అధికారులు తమ పరిధిలో నిరంతర విద్యుత్ సరఫరా, విద్యుత్ లైన్ల కిందుగా విగ్రహాల సురక్షిత తరలింపు తదితర అంశాలను పర్యవేక్షించనున్నారు.అదేవిధంగా 132/33 కేవీ, 33/11 కేవీ సబ్‌స్టేషన్లు మరియు ఇతర విద్యుత్ వ్యవస్థల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండి, ఫీల్డ్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టనున్నారు.నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో విద్యుత్ తీగలు, ఇతర విద్యుత్ సంబంధిత అడ్డంకులు ఉంటే వాటిని ముందుగానే తొలగించి, విగ్రహాల ఊరేగింపు సురక్షితంగా మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఆపరేషన్ ఇంజనీర్లను ఆదేశించినట్లు తెలిపారు.

24 గంటల కంట్రోల్ రూమ్ సేవలు

వినాయక నిమజ్జనం రోజున విద్యుత్ సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అధికారులు రౌండ్ ది క్లాక్ విధుల్లో ఉండేలా చర్యలు చేపట్టారు. 23.09.2026 ఉదయం 9:00 గంటల నుంచి 24.09.2026 ఉదయం 7:00 గంటల వరకు అధికారులు కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తూ విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించేలా పర్యవేక్షించనున్నారు.విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఫిర్యాదులు, అత్యవసర సమాచారం కోసం ఖమ్మం జిల్లా కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 8712483490 లేదా టోల్ ఫ్రీ నంబర్ 1912కు సమాచారం అందించాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రజలకు సూచించారు.వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రజలు, నిర్వాహకులు మరియు భక్తులు విద్యుత్ భద్రతా నిబంధనలు పాటిస్తూ విద్యుత్ లైన్లకు దూరంగా విగ్రహాలను తరలించాలని, విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

-- సూపరింటెండింగ్ ఇంజనీర్

ఆపరేషన్ సర్కిల్, ఖమ్మం

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

**జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ ముందు నిరసన.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య పట్టణ కన్వీనర్ అవుట రవీందర్ డిమాండ్ చేశారు . సోమవారం నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న పేషెంట్ కేర్ సెక్యూరిటీ గార్డ్ స్లీపర్స్ తదితర కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని హాస్పిటల్ ఆర్ఎంఓ ను కలిసి మాట్లాడడం జరిగింది. అనంతరం కార్మికుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఏప్రిల్ లో నియమించిన 30 మంది కాంట్రాక్ట్ కార్మికులకు నాలుగు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని గతంలో నుండి పనిచేస్తున్న కార్మికుల పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదని అన్నారు.ముఖ్యమంత్రి మొదటి తారీకు నే కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు వేస్తామని ప్రకటిస్తున్నప్పటికీ నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ లో ఒక నెల తర్వాత 25 నుండి 30 తారీఖు లోపు వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు . సక్రమంగా పిఎఫ్ ఈఎస్ఐ చెల్లించని కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు . జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని కాంట్రాక్టర్ కార్మిక సంఘాల నాయకులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి వేతనాలు చెల్లింపు పిఎఫ్ ఈఎస్ఐ తదితర సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు . లేనియెడల జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులంతా సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో మునగ వెంకన్న, ఒలికి లలిత, పి ఎండాలు ,ఏ కృష్ణయ్య, భాస్కర్ ,శివ, వినోద్, రమేష్ ,జానమ్మ, నిర్మల ,బాలు, భరత్, శైలజ, శిరీష,కవిత నాగమణి గీత తదితరులు పాల్గొన్నారు.

## సారయ్య ముదిరాజ్ పిల్లల ఉన్నత చదువులకు భరోసా..

**దశదిన కర్మకు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల అందజేత**

**భాదిత కుటుంబానికి కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మిగౌడ్ చేయూత..**



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 కేసముద్రం మండలం :** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల సంఘం సభ్యుడు కీర్తిశేషులు మొలకల సారయ్య ముదిరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మిగౌడ్ పీసీసీ సభ్యులు దస్రునాయక్ తో కలిసి శనివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి దుఃఖంలో తానూ భాగస్వామినని తెలిపారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. సారయ్య పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారి ఉన్నత చదువులకు తన వంతు సహాయం అందిస్తానని చిలువేరు సమ్మిగౌడ్ హామీ ఇచ్చారు. దశదిన కర్మ కార్యక్రమాలకు తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు గుగులోతు దసురు నాయక్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు వాటిని అందించారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని పలకరించి, మాటలకే పరిమితం కాకుండా అవసరమైన సమయంలో చేయూత అందించిన చిలువేరు సమ్మిగౌడ్‌కు కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబానికి అండగా నిలవడంతో పాటు పిల్లల చదువుకు సహాయం చేస్తానని హామీ ఇవ్వడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి గ్రామ ఉపసర్పంచ్ చాగంటి యాదగిరి, గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లె యకాంబరం, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు జాటోత్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు కాలేపాక కలమ్మ, లక్ష్మయ్య, కర్పూరపు వెంకటేశ్వర్లు, సాంబారి వీరస్వామి, బోదాసు చంద్రయ్య, అడప రవీందర్, శీలం యాదగిరి, దెబ్బట సూరయ్య, కుంచం మునీందర్, కాలేపాక కృష్ణవేణి, వంశీ, ఏఐడీఎఫ్ నాయకులు గడ్డం నాగార్జున, బాదావత్ నరేష్, ఆంగోతు శివ, జాటోత్ లాల్‌సింగ్, గూగులోత్ సురేష్, ఆంగోతు వీరు, పోలేపాక శ్రీనివాస్, గుండెపాక మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ వినీత్



**లోకల్ గైడ్ నారాయణపేట సెప్టెంబర్ 21:**నారాయణపేట జిల్లా కేంద్రంలోని చౌక్ బజార్ సమీపంలో శ్రీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ముఖ్యఅతిథిగా హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయక మండపం నిర్వాహకులు జిల్లా ఎస్పీని ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ గారు మాట్లాడుతూ వినా యక చవితి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో, భక్తిశ్రద్ధల తో, సోదరభావంతో నిర్వ హించుకోవాలని సూచించా రు. ఉత్సవాల సందర్భంగా ఇతరులకు ఇబ్బంది కలి గించే విధంగా పెద్ద శబ్దంతో సౌండ్ సిస్టమ్స్, డీజేలు ఏర్పాటు చేయవద్దని స్పష్టం చేశారు. నారాయణ పేట జిల్లా అంటేనే శాంతి భద్రతల పరిరక్షణలో నెంబ ర్ వన్ అనే విధంగా ప్రజ లు, ఉత్సవ నిర్వాహకులు, యువత పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ సూచించిన నిబంధనలను ప్రతి ఒక్క రూ పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వ హించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపం నిర్వాహకులు, స్థానిక ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 9. అన్నదాన కార్యక్రమం ప్రారంబించిన ఎస్పి వినీత్

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

**వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు**



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 21 :** తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఆమనగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధన కోసం చేసిన పోరాటం, చేనేత కార్మికులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాపూజీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఆమనగల్లు చేనేత సహకార సంఘం అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, ఆమనగల్లు మండల తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు, మున్సిపాలిటీ మాజీ ఉపాధ్యక్షులు అవ్వారి శివలింగం, భీమనపల్లి దుర్గయ్య, గుజ్జరి శ్రీనివాస్, గుజ్జరి తిరుపతయ్య, చిలువేరు వాసుదేవ్, చెరుకు రవి, పాండు, భావనల శంకర్, అవ్వారి శ్రీశైలం, గౌడ సంఘం అధ్యక్షులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చుక్క అల్లాజి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, చేనేత కార్మికులు, కులబాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులర్పించారు.

## విజయవాడ గుంటూరు

## అమలాపురం భీమవరానికి పెరిగిన బస్సు సర్వీసులు




**భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాచలం బస్ డిపో నుంచి పలు ప్రాంతాలకు బస్సు సర్వీసులను పొడిగించినట్లు డిపో మేనేజర్ పి. జంగయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ సెక్టార్‌కు సూపర్ లగ్జరీ బస్సులు ఉదయం 3.00, 4.20, 5.30 గంటలకు, మధ్యాహ్నం 1.40, 2.10, 3.00 గంటలకు బయలుదేరుతాయని తెలిపారు. విజయవాడ నుంచి తిరుగు ప్రయాణంలో ఉదయం 7.45, 8.45, 10.00 గంటలకు, రాత్రి 7.00, 7.30, 8.00 గంటలకు బస్సులు బయలుదేరుతాయని పేర్కొన్నారు. గుంటూరు సెక్టార్‌కు డీలక్స్ బస్సులు ఉదయం 8.20 గంటలకు, రాత్రి 8.00 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరుతాయని, గుంటూరు నుంచి తిరుగు ప్రయాణంలో ఉదయం 8.10 గంటలకు, సాయంత్రం 4.30 గంటలకు సర్వీసులు ఉంటాయని తెలిపారు. అమలాపురం సెక్టార్‌కు కుక్కునూరు, రాజమండ్రి మీదుగా డీలక్స్ బస్సులు ఉదయం 4.30, 10.30 గంటలకు, ఎక్స్‌ప్రెస్ బస్సు రాత్రి 9.00 గంటలకు బయలుదేరుతుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో ఎక్స్‌ప్రెస్ బస్సు ఉదయం 8.15 గంటలకు, డీలక్స్ బస్సులు సాయంత్రం 4.30, రాత్రి 9.00 గంటలకు బయలుదేరుతాయని వివరించారు. భీమవరం సెక్టార్‌కు పాల్వంచ, దమ్మపేట, చింతలపూడి, ఏలూరు మీదుగా డీలక్స్ బస్సు ఉదయం 6.30 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరుతుందని తెలిపారు. తిరుగు ప్రయాణంలో భీమవరం నుంచి మధ్యాహ్నం 1.45 గంటలకు బస్సు బయలుదేరి ఏలూరు, చింతలపూడి, సత్తుపల్లి, కొత్తగూడెం మీదుగా భద్రాచలం చేరుతుందని పేర్కొన్నారు. అలాగే భద్రాచలం నుంచి మధ్యాహ్నం 2.00 గంటలకు మరో డీలక్స్ బస్సు కొత్తగూడెం, సత్తుపల్లి, చింతలపూడి, ఏలూరు మీదుగా బయలుదేరుతుందని, మరుసటి రోజు ఏలూరు నుంచి ఉదయం 8.00 గంటలకు భద్రాచలానికి తిరుగు ప్రయాణం ఉంటుందని తెలిపారు. అన్ని సర్వీసులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు. భద్రాచలం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మక్తల్‌లో ఘనంగా స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ

**యువతకు వివేకానంద జీవితం ఆదర్శం**

**: ఎంపి అరుణ**

**వివేకానందుడి జీవన విధానం నాకు**

**స్ఫూర్తి మంత్రి వాకిటి శ్రీహరి**





**నారాయణపేట సెప్టెంబర్ 21: :** భారతదేశ యువతకు స్ఫూర్తినిచ్చిన మహనీయు డు, ప్రపంచానికి భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పిన స్వామి వివే కానంద విగ్రహాన్ని మక్తల్ గడ్డపై ఆవిష్కరించుకోవడం ఎంతో గర్వకారణమని పాలమూరు ఎంపి డి కే అరుణ ,రాష్ట్ర పశుసంవర్ధ క, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీ సులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మక్తల్‌లో నిర్వ హించిన స్వామి వివేకానం ద విగ్రహ ఆవిష్కరణ కార్య క్రమంలో వారు పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందకు ఘన నివా ళులు అర్పించారు. సంద ర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద విగ్రహా న్ని కేవలం ఒక విగ్రహంగా చూడకూడదని, ఇది యువ తకు దిక్సూచి, విద్యార్థు లకు స్ఫూర్తి, సమాజానికి సందేశం, భవిష్యత్ తరా లకు బాధ్యత అని అన్నారు. లేవండి... మేల్కొండి... లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి" అనే స్వామి వివేకానంద సందేశం ప్రతి యువకుడి జీవితానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆత్మవిశ్వా సం, క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావంతో ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు. స్వామి వివేకా నంద చిన్న వయసులోనే తన ఆలోచనలు, ప్రసంగా లతో ప్రపంచాన్ని ప్రభావి తం చేశారని గుర్తుచేశారు. యువత తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించా రు. ఎవరైనా మంచి విద్యా ర్థిగా ఎదగవచ్చని, మరొ కరు ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చని, ఇంకొకరు క్రీడాకారుడిగా, శాస్త్రవేత్త గా, పారిశ్రామికవేత్తగా లేదా సమాజ సేవకుడిగా ఎదగవ చ్చని అన్నారు. ఏ రంగంలో ఉన్నా మనం చేసే పని సమాజానికి ఉపయోగ పడేలా ఉండటమే నిజ మైన విజయమని అన్నా రు .స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగా బలమైన, జ్ఞానవంతమైన, క్రమశిక్షణ కలిగిన, దేశభక్తి ఉన్న యువతను నిర్మించా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. మక్తల్ యువత ఎదగాలి... మక్తల్ అభివృద్ధి చెందాలి... తెలంగాణ యువత దేశాని కి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది ఖేలో ఇండియా గేమ్స్ నిర్వ హణ తెలంగాణ కు ఇచ్చి నందుకు కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ధన్యవా దాలు తెలిపారు. స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకు లకు, ఇందుకు సహకరించి న ప్రతి ఒక్కరికీ అభినం దనలు తెలిపారు. ఈ విగ్రహం మక్తల్ యువతలో స్ఫూర్తిని నింపుతూ, భవి ష్యత్ తరాలకు మార్గదర్శ కంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వివిధ పార్టీల నాయకులు, ఎబి విపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: నివాళులు అర్పించిన ఎంపి అరుణ, మంత్రి శ్రీహరి

## పంట, పొలాలు ఎందుకు ఎండుతున్నాయో సీఎం, మంత్రులు సమాధానం చెప్పాలి.

కృష్ణకు నీళ్లు వచ్చిన పంటలను ఎండబెడుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి నేరపూరిత చర్య.

మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** పంటలు ఎందుకు ఎండబెడుతున్నారో...సీఎం మంత్రులు సమాధానం చెప్పాలని మాజీమంత్రి జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డితో కలిసి, కనగల్ మండలం తే లకంటి గూడెం గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలించి, భైరవని పెదలింగయ్య యాదయ్యలతో ఎండిన పంట పొలంలోనే కూర్చొని, రైతులతో మాట్లాడి పరామర్శించి.... వారికి ధైర్యం చెప్పి అనంతరం మీడియాతో మాట్లాడారురైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానిది నేరపూరిత చర్య అన్నారు. కృష్ణాకు నీళ్లొచ్చినా పంటలు ఎందుకు ఎండబెడుతున్నరు అని ప్రశ్నించారు .నీళ్లు, కరెంట్ కష్టాల గురించి రైతుల స్పందన తెలుసుకోండి అన్నారు.. నీళ్లు వాడుకున్నామని అబద్ధం చెప్పిన ఉత్తమ్ రైతులకు ఏం సమాధానం చెపుతాడు అని అన్నారు ..ఎల్నినో ఎంత అబద్ధమో బొగ్గు కొరత కూడా అంతే అబద్ధం అన్నారు .రాజకీయాల కోసమే అని మాట్లాడేటోళ్లు.. పంటలు ఎండిన రైతుల వద్దకు వెళ్లి మాట్లాడాలి అన్నారు .గతంలోనూ కోమటిరెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పంటలు సాగుచేసుకోలేకపోయినమని రైతులే చెబుతున్నారు అన్నారు .కేసీఆర్ వచ్చినంకనే పంటలు సాగుచేసుకుని.. బ్రహ్మాండంగా పండించుకున్నమంటున్నారు. మళ్లీ ఈ మూడేండ్లుగా పంటలు ఎండబెడుతున్నరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా ఎన్నాళ్లు ఎల్నినో పేరు చెప్పి డ్రామాలు ఆడుతారు. ఆనాడే 21 వేల మెగావాట్ల పవర్ జనరేట్ చేయడానికి కావాల్సినంత చేసిండు కేసీఆర్. కెసిఆర్ హయంలో వరుసగా నాణ్యమైన విద్యుత్తు 24 గంటలు అందించినం..అందుకు విద్యుత్ వినియోగించుకున్న మీరంతా ప్రత్యక్ష సాక్షులే అన్నారు .యాదాద్రి, భద్రాద్రి లో ఉత్పత్తి అయ్యే విద్యుత్ యూనిట్లు ఎందుకు బంద్ పెట్టింద్రు..నీళ్లు లేవని ఒకరు , బొగ్గు లేదని మరొకరు విద్యుత్, నీళ్లు బంద్ పెడుతున్నారు. మిల్లర్లను భయపెట్టి మిల్లులు బంద్ పెట్టిస్తున్నరు. కోమటిరెడ్డి, ఉత్తమ్, భట్టి మీరే సమాధానం చెప్పాలి అన్నారు .ఎండిన పొలాలకు ఏం సమాధానం చెబుతారో చెప్పండి..ఇందులో రాజకీయాలు అవసరంలేదు.. రైతులకు సమాధానం కావాలి..ఇందిరమ్మ రాజ్యమంటే రైతులను ఇబ్బందులు పెట్టడమేనా..ఓట్లేసి ఎన్నుకున్న ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మీపై ఉన్నది.. వెంటనే రైతుల కు సరిపడా నీళ్లు, 24 గంటల కరెంట్ అందించాలి.. లేకుంటే రైతుల పక్షాన ఎటువంటి పోరాటానికైనా బి ఆర్ ఎస్ పార్టీ సిద్ధంగా ఉంటది అని హెచ్చరించారు.. ఈ పర్యటనలో.. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేగట్ట మల్లికార్జున్రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్కే కరీం పాషా, గోన రవీందర్ రావు,నల్గొండ మాజీ జెడ్పిటిసి తుమ్మల లింగస్వామి,కనగల్ నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య, దేప వెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దోటి శ్రీనివాస్, కార్పొరేటర్లు, మారగోని భవాని గణేష్, పెరికే యాదయ్య దొడ్డి రమేష్, బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్, రావుల శ్రీనివాసరెడ్డి, రామగిరి శ్రీధర్ రావు,జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి బైరగోని వెంకన్న గౌడ్ సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి,సర్పంచ్ కారింగు జానయ్య, గుండెబోయిన జంగయ్య రాము,మర్రి రేణుక నర్రా నిర్మల చెనగొని యాదగిరి చెనగొని నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పేట గణేష్ శోభాయాత్ర, నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

**ఎస్పీ డాక్టర్ వినీత్**

**శోభాయాత్ర, నిమజ్జనం శాంతియుతంగా**

**నిర్వహించుకోవాలి**

**800 మంది పోలీసులతో**

**కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**

**డీజేలకు అనుమతి లేదు...**

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**125 మంది డీజే నిర్వాహకులు, 25 మంది**

**రౌడీషీటర్లు, 77 మంది కమ్యూనల్ షీటర్లు బైండోవర్**

**సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు,**

**వీడియో గ్రఫీతో నిరంతర నిఘా**




**నారాయణపేట సెప్టెంబర్ 21:**నారాయణపేట జిల్లా లో గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుం డా ప్రశాంతంగా, సురక్షితం గా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముంద స్తు భద్రతా చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని విస్తృతమైన భద్రతా ఏర్పా ట్లు చేసినట్లు తెలిపారు.

1,728 గణేష్ విగ్రహాలకు ఆన్‌లైన్ నమోదు, జియో ట్యాగింగ్

జిల్లాలో మొత్తం 1,728 గణేష్ విగ్రహాలను ఆన్ లైన్‌లో నమోదు చేసి జియో ట్యాగింగ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

దీని ద్వారా ప్రతి గణేష్ మండపం, విగ్రహం ఏర్పా టు చేసిన ప్రాంతం, నిమజ్జ నానికి సంబంధించిన వివ రాలు పోలీసులకు ముందు గానే అందుబాటులో ఉండ టంతో పాటు, శోభాయా త్రలు, నిమజ్జన కార్యక్రమా లను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.

డీజేలకు అనుమతి లేదు

గణేష్ శోభాయాత్రల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, ఆర్డీఓ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో డీజేలను నిషేధించినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలను ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో 125 మంది డీజే యజమానులు, ఆపరేటర్లను బైండోవర్ చేయడంతో పాటు, అవస రమైన చోట డీజేలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ముందస్తు భద్రతా చర్యలుశాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 25 మంది రౌడీషీటర్లు, 77 మంది కమ్యూనల్ షీటర్లు, మరో 54 మంది ఇతర వ్యక్తులను బైండోవర్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించ డంతో పాటు గణేష్ ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు, ఆర్గనైజర్లు, యువత, మత పెద్దలతో పలు శాంతి సమావేశాలు నిర్వహించి శాంతియు తంగా పండుగను నిర్వ హించడంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు

గణేష్ నిమజ్జనం సంద ర్భంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, అనుచిత, వివా దాస్పద పోస్టులు, వ్యాఖ్య లు చేయవద్దని ఎస్పీ సూచించారు. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా పోస్టులు చేయ డం, వదంతులు ప్రచారం చేయడం లేదా శాంతిభద్ర తలకు విఘాతం కలిగించే సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.

ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

గణేష్ శోభాయాత్ర, నిమ జ్జనం సందర్భంగా జిల్లాలో సుమారు 800 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

- అదనపు ఎస్పీ -- 01
- డీఎస్పీలు -- 02
- సీఐలు -- 16
- ఎస్సైలు -- 31
- ఏఎస్ఐ/హెచ్‌సీలు -- 156
- పోలీస్ కానిస్టేబుల్స్ -- 347
- హోంగార్డులు -- 116
- ఎ‌ఆర్ ప్లటూన్లు -- 03

నారాయణపేట, ఉట్కూర్, మక్తల్, కోస్గి పట్టణాల్లో ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఇంటిగ్రే టెడ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపా రు. శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితులకు అనుగుణంగా వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర నిఘా

శోభాయాత్ర జరిగే మార్గా లు, నిమజ్జన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశామని తెలిపా రు. అదేవిధంగా డ్రోన్ కెమె రాలు, వీడియో గ్రఫీ ద్వారా శోభాయాత్రను రికార్డు చేస్తూ నిరంతరం పర్యవే క్షణ కొనసాగిస్తామని చెప్పారు. నిమజ్జన ప్రాంతా ల్లో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో సమన్వ యం చేసుకుని ప్రజల భద్రతకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

నిమజ్జన సమయంలో ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు

- పోలీసుల సూచనలు, బారికేడ్లను ఎట్టి పరి స్థితుల్లోనూ దాటకూ డదు.
- విగ్రహంతో పాటు కనీసం నలుగురు పెద్దలు ఉండేలా చూసు కోవాలి.
- అనుమతి లేని ప్రాంతా ల్లో ఎవరూ నీటిలోకి దిగకూడదు.
- చిన్నారులను చెరువు, నది వైపు ఒంటరిగా పంపకూడదు.
- ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలి.
- ఈత రాని వారు నీటిలోకి దిగకూడదు.
- ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించ కూడదు.
- వాహనాలపై నిలబడి ప్రయాణించకూడదు.
- క్రేన్లు, పడవలు, స్విమ్మర్ల విధులకు ఎలాంటి ఆటంకం కలిగించకూడదు.
- విద్యుత్ వైర్లు, లైటింగ్ ఏర్పాట్ల వద్ద అప్రమ త్తంగా ఉండాలి.
- నిమజ్జన ప్రాంతాల్లో తోపులాటకు పాల్ప డకుండా క్రమశిక్షణ పాటించాలి.
- మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనడం, వాహనాలు నడపడం చేయకూడ దు.
- తప్పిపోయిన పిల్లలు, వృద్ధులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమీప పోలీస్ సిబ్బందిని సంప్రదించా .

గణేష్ నిమజ్జనం -- తాఖీ బాబా దర్గా ఉర్సు నేప థ్యంలో ప్రత్యేక భద్రత

నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ శోభా యాత్ర, నిమజ్జనం తాఖీ బాబా దర్గా ఉర్సు కార్యక్ర మాలు ఒకే సమయంలో జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ మతసామరస్యాన్ని కాపాడాలని, తమ పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఎలాంటి వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అనుచిత పోస్టులను సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి "గణేష్ ఉత్సవాలు భక్తి, శాంతి, సోదరభావానికి ప్రతీకగా నిలవాలి. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకుందాం. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని ఎస్పీ తెలిపారు. ఈ పత్రిక సమావేశం లో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ మహేష్, నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 8. సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## వినాయకుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 21 :** వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు నవచైతన్య కాలనీలో బుద్ధినాథ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సోమవారం గోలి శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం చలిచీమల సతీష్ ఆధ్వర్యంలో గోలి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల సైదులు గౌడ్, సయ్యద్ ఖలీల్, గుత్తి బాలస్వామి, నిరంజన్ గౌడ్, సురమల్ల సుభాష్, చంద్రశేఖర్‌రెడ్డి, రవి, కోట శ్రీను, పుల్లారెడ్డి, శ్రీశైలం, జంతుక కిరణ్, మహేష్ తదితరులతో పాటు బుద్ధినాథ్ యూత్ సభ్యులు వస్పుల కృష్ణ, చింటూ, గోరెటి భరత్, గణేష్, కార్తీక్, శివ, వినయ్, తరుణ్‌కుమార్ తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

## దళిత--ఆదివాసీల ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణపై ప్రత్యేక సమావేశం

సెప్టెంబర్ 29న న్యూఢిల్లీలో సమావేశం



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 21 :** దళితులు, ఆదివాసీల ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు సెప్టెంబర్ 29న న్యూఢిల్లీలో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి తెలిపారు. ఈ నేపథ్యంలో డాక్టర్ మల్లు రవి సోమవారం ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ (ఎస్టీ విభాగం) చైర్మన్, ఎమ్మెల్యే డాక్టర్ విక్రాంత్ భూరియాను కలిసి సమావేశానికి వ్యక్తిగతంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల వేదిక ఆధ్వర్యంలో, ఏఐసీసీ ఎస్సీ, ఎస్టీ విభాగాల సహకారంతో ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దళితులు, ఆదివాసీల గౌరవం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ నాయకులు, ఎంపీలు, ప్రతినిధులు సమావేశంలో చర్చించనున్నారు. సెప్టెంబర్ 29న మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా, మావలంకర్ హాల్‌లో సమావేశం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో సంబంధిత అంశాలపై చర్చించి తమ అభిప్రాయాలను వెల్లడించనున్నారు.

## ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ఉచిత హోమియోపతి వైద్య శిబిరం

82 మందికి ఆరోగ్య పరీక్షలు.. ఉచితంగా హోమియోపతి మందుల పంపిణీ



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 21 :** 11వ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి హోమియోపతి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆమనగల్లు పట్టణంలోని 15వ వార్డు శివాలయం నగర్‌లో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శివశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపం వద్ద ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.స్థానిక కౌన్సిలర్ ఎంగలి భాగ్యలక్ష్మి రఘు ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ దొంతు శ్రీకాంత్ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య సమస్యలను పరిశీలించి అవసరమైన వారికి ఉచితంగా హోమియోపతి మందులను పంపిణీ చేశారు. శిబిరంలో సుమారు 82 మంది ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ దొంతు శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించడమే ఇటువంటి శిబిరాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. వైద్య బృందానికి సత్కారం వైద్య శిబిరం అనంతరం శివశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ దొంతు శ్రీకాంత్, ఫార్మసిస్ట్ సత్యలను శాలువాలతో సత్కరించి అభినందించారు. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించిన వైద్య బృందానికి అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శివశక్తి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంగలి తరుణ్, ఎంగలి యాదగిరి, యోగ ఇన్‌స్పెక్టర్లు ఉమాపతిగౌడ్, లక్ష్మి, సీనియర్ రిపోర్టర్ కోట్ల వెంకటేష్, నవీన్ కుమార్, తరుణ్ నాయక్, గుద్దేటి శివ, అరుణ్ నాయక్, గజ్జ మల్లేష్ గౌడ్, జల్ద అక్షయ్, సందర్శగౌడ్, జల్ద ఆకాష్, ఎంగలి శ్రీధర్, గుద్దేటి మహేష్, గజ్జ నరసింహ, గుర్రం కన్న, కోట్ల గౌతమ్, గజ్జ మనోజ్ గౌడ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు అందించాలి

ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్



**భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :** గిరిజన దర్బార్‌లో అర్జీలు సమర్పించిన ఆదివాసీ గిరిజనుల్లో అర్హులను గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఆదేశించారు. సోమవారం భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అధికారిక పనుల నిమిత్తం అందుబాటులో లేకపోవడంతో, ఆర్‌సీఓ గురుకులం అరుణకుమారి, ఏడీఎంహెచ్‌వో సైదుతో కలిసి డేవిడ్ రాజ్ గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం వాటిని సంబంధిత అధికారులకు పంపించి, అర్జీదారులకు జీవనోపాధి పెంపొందించేలా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. గిరిజనులు సమర్పించిన అర్జీల్లో పోడు భూముల సమస్యలు, భూ వివాదాలు, వ్యక్తిగత సమస్యలు, కిరాణా దుకాణాలు, ఫ్యాన్సీ స్టోర్ల ఏర్పాటుకు రుణాలు, సౌర విద్యుత్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించడం, స్వయం ఉపాధి రుణాలు, గిరిజన గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం, ఒంటరి మహిళలు, వితంతువులకు ప్రోత్సాహకాలు, గిరిజన రైతులకు రుణాలు, కల్యాణలక్ష్మి ఆర్థిక సాయం, ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం, దీర్ఘకాలిక వ్యాధులకు ఆర్థిక సాయం తదితర అంశాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందేందుకు శిక్షణలు ఇప్పించాలని పలువురు గిరిజనులు దరఖాస్తులు సమర్పించినట్లు పేర్కొన్నారు. గిరిజన దర్బార్‌లో సుమారు 150కి పైగా అర్జీలు అందినట్లు డేవిడ్ రాజ్ తెలిపారు. వచ్చిన ప్రతి అర్జీని ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈఈ, హౌసింగ్ ఏఈ హేమంత్, వివిధ విభాగాల సిబ్బంది మోహన్, నాగేశ్వరరావు, ప్రమీల భాయ్, జోగారావు, వెంకటేశ్వర్లు, విజయ్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి వినాయక భక్తమండలిఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్



**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్(లోకల్ గైడ్ న్యూస్) :** రామన్నపేట,శ్రీ సిద్ధి వినాయక భక్తమండలి వారి ఆధ్వర్యంలో జరుగుతున్న నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్వామి వారిని దర్శించుకున్న సిడబ్ల్యుసి మాజీ చైర్మన్ మండల పరిషరాములు, ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, కవి గంగిశెట్టి హరినాథ్, పాల్గొని స్వామివారి విశిష్టతను భక్తులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ అప్ప రాజు ,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నిజాం చెరువు గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలన ఎమ్మెల్యే మురళి నాయక్ , చైర్మన్ జ్యోతి రమేష్ నాయక్







**లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గణేశుని నిమజ్జనాల సందర్భంగా నిజాం చెరువును సంబంధిత పోలీస్ శాఖ అధికారులతో మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి జరుగుతున్న పనులను పర్యవేక్షించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ వారితోపాటు మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్ నాయక్ పాల్గొన్నారుఈ సందర్భంగా ఎమ్మెల్యే. చైర్మన్ , మాట్లాడుతూ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు కలగకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, పారిశుధ్యం, విద్యుత్, నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.చైర్మన్ గుగులోతు జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ మానుకోట అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మురళి నాయక్ ఆశీస్సులతో వారి యొక్క సహకారంతో ఈ యొక్క పట్టణ కేంద్రాన్ని ఈ నిజాం చెరువు వద్ద ఉన్న సమస్యలను, నిమజ్జన సమయంలో ఎదురయ్యే ఆటంకాలను పరిష్కరించి, చెరువును మరింత అభివృద్ధి చేసి పూర్తిస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని , చైర్మన్ జ్యోతి రమేష్ నాయక్ తెలిపారు.ఎమ్మెల్యే మురళి నాయక్ బతుకమ్మ పండుగ సమయములో మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్నేరు వాగు వద్ద బతుకమ్మ ఘాట్ అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, త్వరలోనే పనులను ప్రారంభించి ఎమ్మెల్యే మురళి నాయక్ ఆశీస్సులతో పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని వారు తెలిపారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ, భక్తులకు మరియు ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు....ఈ యొక్క కార్యక్రమంలో వైస్ చైర్మన్ సువర్ణపు సోమయ్య, మున్సిపల్ కమిషనర్, వినోద్ కుమార్,ఇబ్రా తిరుపతి రెడ్డి,జ× అంజలి, ఐవ ఉపేందర్,రాజు కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ, పాలు వార్డుల కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్లు, బొల్లు రాజు, పద్మ ప్రవీణ్, మహమ్మద్ ఖలీల్, సాల్వాయి దిలీప్, కాటా భాస్కర్, బానోత్ భాస్కర్, బద్దెపూరి గోపీనాథ్, నిమ్మల శ్రీను, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్, సతీష్ రావు, రెడ్డియాల శీను,మున్సిపల్ శాఖ సిబ్బంది పోలీస్ శాఖ సిబ్బంది, పట్టణ నాయకులు జిల్లా నాయకులు కార్యకర్తలు,మండల అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాస్, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహం అందజేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

కృతజ్ఞతలు తెలియజేసిన రజక సంఘం సభ్యులు గ్రామస్తులు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేశంపేట్ మండలం నిర్దవెల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలనే రజక సంఘ సభ్యుల కోరికను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి విగ్రహాన్ని సమకూర్చి అందించారు. రజక సంఘం విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి తమకు అండగా నిలిచిన రవీందర్ యాదవ్‌కు గ్రామస్తులు, రజక సంఘ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. ప్రజలు ఏ సమస్యతో వచ్చినా తన వంతు సహాయం చేసేందుకు ముందుండే రవీందర్ యాదవ్ సేవా భావం అభినందనీయమని కొనియాడారు. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల పట్ల గౌరవంతో వ్యవహరిస్తూ, వారి అవసరాలను తెలుసుకుని తనకు సాధ్యమైన సహాయం అందించడం ఆయన ప్రత్యేకత అని అన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహం కోసం రజక సంఘం కోరిన వెంటనే స్పందించి సహకరించడం ఆయనకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. రవీందర్ యాదవ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువగా ఉండాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు ఉమాపతి, ఉపాధ్యక్షులు రమేష్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ పల్లాటి సురేందర్, మండల యూత్ అధ్యక్షుడు తోట వెంకటేష్, వార్డు సభ్యులు తోట చెన్నయ్య, సీనియర్ నాయకులు గుత్తి రంగయ్య, సిలువేరు మల్లయ్య, చాకలి జంగయ్య, బండ నిరంజన్, బోడ రాములు, పట్నం మహేందర్, పినమోని రాము, కొత్తపేట కుమార్, బడ్క శీను, ఎర్గమోని శ్రీశైలం, రజక సంఘ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాలతో లయన్స్ క్లబ్ సేవలు

నేత్ర పరీక్షలు, శస్త్రచికిత్సలతో నిరుపేదలకు అండ

శస్త్రచికిత్సలకు తరలింపు

ఈనెల 23న కల్వకుర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరం







**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 21 :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్‌రెడ్డి లయన్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ దీపిక కోరారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రామ్‌రెడ్డి లయన్ విజ్ కేంద్రంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ కంటి చూపు ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో విలువైనదని, నేత్రాల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వృద్ధాప్యంలో చూపు మందగించిన వారికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించడం అభినందనీయమని పేర్కొన్నారు. నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శిబిరంలో కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ 55 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించగా, 25 మందిని శస్త్రచికిత్సల కోసం రామ్‌రెడ్డి లయన్ ఐ హాస్పిటల్‌కు తరలించినట్లు లయన్స్ క్లబ్ పీఆర్వో పాషా తెలిపారు. అవసరమైన వారికి ఐఓఎల్ శస్త్రచికిత్సలు నిర్వహించి తిరిగి వారి స్వస్థలాలకు చేర్చే విధంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్లు జూలూరి రమేష్, నటరాజ్ యాదయ్య, కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్, క్లబ్ సభ్యులు కర్నాటి కొండల్‌రెడ్డి, పీఆర్వో పాషా, జూలూరి గోపాల్, ఆసుపత్రి సిబ్బంది శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 23న కల్వకుర్తిలో ఉచిత కంటి వైద్య శిబిరం

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, రామ్‌రెడ్డి లయన్ ఐ హాస్పిటల్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23న కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కంటి వైద్యులు బి. వెంకటేష్, లయన్స్ క్లబ్ పీఆర్వో పాషా తెలిపారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

కంటి వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని సూచించారు. కల్వకుర్తి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

ప్రజల నేత్ర ఆరోగ్య పరిరక్షణకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు కొనసాగుతున్నాయని, అవసరమైన ప్రతి ఒక్కరికీ వైద్య సహాయం అందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## అర్హత లేని వ్యక్తితో వైద్యం అజయ్ క్లినిక్ సీజ్

రిజిస్ట్రేషన్ గడువు ముగియడంతో చర్యలు

-- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల తనిఖీలు





**లోకల్ గైడ్ రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 21:** హయత్‌నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నట్లు గుర్తించిన అజయ్ క్లినిక్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సోమవారం సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణకుమారి ఆదేశాల మేరకు అక్రమంగా నిర్వహిస్తున్న క్లినిక్‌లపై చేపట్టిన తనిఖీల్లో భాగంగా ఈ చర్యలు తీసుకున్నారు. హయత్‌నగర్‌లోని అజయ్ క్లినిక్‌ను డెమో గంగాసాని మంజుల, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. సత్యరత్న, వైద్యాధికారి డా. ప్రియాంకతో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్లినిక్‌ను డా. సరిత ఎంబీబీఎస్ పేరుతో నమోదు చేసినట్లు అధికారులు గుర్తించారు. అయితే క్లినిక్ రిజిస్ట్రేషన్ గడువు ముగియడంతో ఆమె పునరుద్ధరణ కోసం డీఎంహెచ్ఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.డా. సరిత క్లినిక్‌లో లేని సమయంలో అర్హత లేని వ్యక్తి వైద్యం చేస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించడంతో క్లినిక్‌ను సీజ్ చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

జిల్లాలో వైద్య సేవలు అందించే ప్రతి క్లినిక్ తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు, వైద్య చట్టాలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణకుమారి హెచ్చరించారు. అర్హత లేని వ్యక్తులతో వైద్యం చేయించడం, నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లు నిర్వహించడం వంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే విధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రజావాణికి 84 ఫిర్యాదులు

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ సి. నారాయణరెడ్డి

రెవెన్యూకు 44.. ఇతర శాఖలకు 40 వినతులు





**లోకల్ గైడ్ రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 21 :** ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 84 ఫిర్యాదులు, వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి జాప్యం చేయకుండా నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉంచొద్దు ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదుపై తగిన చర్యలు తీసుకుని పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు.ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 44 ఫిర్యాదులు, ఇతర శాఖలకు సంబంధించి 40 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 84 దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి, వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కిరణ్మయి, చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

వైద్య చికిత్స కోసం వడ్ల సుదర్శన చారికి రూ. 3 లక్షల ఎల్ఓసి అందచేత



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యం చేయించుకోలేని కొత్తూరు మండల ఇన్ముల్ నార్వ గ్రామవాసి వడ్ల సుదర్శన చారికి మెరుగైన చికిత్స నిమిత్తం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆర్థిక సహాయం కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూ. 3 లక్షల విలువైన ఎల్ఓసి పత్రాన్ని మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అజయ్ నాయక్,తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి బాల్ రాజ్, నాయకులు ఇంద్ర సేన రెడ్డి, కే.కుమార్, కే.నర్సిమ శివ చారి తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

# మద్యం సేవించి వాహనం నడపవద్దు

## సురక్షితంగా ప్రయాణించండి, ప్రాణాలను కాపాడుకోండి

## ట్రాఫిక్ ఎసిపి సత్యనారయణ... వెల్లడి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్21(లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్, రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన కల్పించడం మద్యం సేవించి వాహనాలు నడపకుండా ప్రజలను చైతన్యపరచడం కోసం హన్మకొండ పోలీస్ హెడ్ క్వార్టర్ లో నెలకొల్పబడిన ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్(టిటిఐ) లో ట్రాఫిక్ ఎసిపి టి.సత్యనారయణ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన సుమారు 150 మంది వాహనదారులకు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన వారికి మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు, ప్రాణనష్టం, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించిన అనంతరం వాహనం నడపకుండా, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల డ్రైవర్‌తో పాటు ఇతర వాహనదారులు, ప్రయాణికులు, పాదచారుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని పోలీసులు తెలిపారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని, మైనర్ లను వాహనాలు నడుపుటకు అనుమతించవద్దని, ఒకవేళ మైనర్ లు వాహనం నడిపి పోలీసులకు పట్టుబడినట్లైతే వాహన యజమానులపై చట్టపరమైన చర్యలుంటాయని, "మద్యం సేవించి వాహనం నడపవద్దు -- సురక్షితంగా ప్రయాణించండి, ప్రాణాలను కాపాడుకోండి" అని వాహణదారులను ఎసిపి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమమలో ＝ా× నవీన్ కుమార్ ాా× వేణుగోపాల్ రెడ్డి , మహిళా కానిస్టేబుల్ అరుణ ,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన వారు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయానికి 16గంటల కరెంట్ ఇవ్వాలి

## సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** రైతులకు వ్యవసాయానికి రోజుకు 16గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం సిపిఐ దేవరకొండ నియోజకవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వర్షాలు లేక రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వేలాపాల లేకుండా కరెంటు కోతల వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. వచ్చిన కరెంటు కూడా లోవోల్టేజ్ వల్ల మోటార్లు సరిగా నడవడం లేదని అన్నారు. వర్షాలు లేక నెట్ట పంటలు మొత్తం ఎండిపోతున్నాయని రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత పాలకుల మీద అన్నారు. దేవరకొండ నియోజకవర్గం ను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను సహాయం అందించాలని కోరారు.నిత్యావసర సరుకులు రోజురోజుకు పెరుగుతున్న ధరలను అదుపు చేయడంలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యావని విమర్శించారు. కరెంట్ సక్రమంగా అందించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని అయన తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులతో బుచ్చిరెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు దేపా సుదర్శన్ రెడ్డి, ఎస్ కనకాచారి ,పోలే వెంకటయ్య, నూనె రామస్వామి ,జయరాములు. బి రామాంజనేయులు, నూనె వెంకటేశ్వర్లు, జే వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డిఽటీపీసీసీ ప్రధాన కార్యదర్శి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్21 (లోకల్ గైడ్ న్యూస్) :** తెలంగాణ తొలి తరం ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా గాంధీ భవన్ లో ఘనంగా నివాళు లర్పించారు.గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన బాపూజీ చిత్రపటానికి టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవినే తృణప్రాయంగా వదిలి, జీవితాంతం తెలంగాణ కోసం పోరాడిన మహనీయుడు బాపూజీ అని, ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "పదేళ్లు గడిచినా ప్రజా హక్కుల కోసం పోరాటం ఆగలేదు: వంశీచంద్ రెడ్డి"

## కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఉద్యమం కేసులో కోర్టుకు హాజరైన వంశీచంద్ రెడ్డి









**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 21:** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ సాధన కోసం గతంలో చేపట్టిన ఉద్యమానికి సంబంధించిన కేసులో కల్వకుర్తి కోర్టుకు హాజరయ్యేందుకు వెళ్తున్న సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఎన్ఎస్‌ఏ జాతీయ ఇన్‌చార్జి శ్రీ వంశీచంద్ రెడ్డి సోమవారం ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర సమన్వయకర్త కృష్ణ నాయక్ తదితరులు వంశీచంద్ రెడ్డికి స్వాగతం పలికారు. పదేళ్ల నాటి ఉద్యమాన్ని గుర్తుచేసుకున్న వంశీచంద్ రెడ్డి ఈ సందర్భంగా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ, 2016లో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ సాధన కోసం తాను చేపట్టిన నిరాహార దీక్ష నాలుగో రోజున పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. కల్వకుర్తి ప్రజల ఆకాంక్ష కోసం సాగించిన ఆ ఉద్యమం నాటి జ్ఞాపకాలను ఆయన ప్రస్తావించారు. ప్రజల హక్కుల కోసం తాను కొనసాగించిన పోరాట స్ఫూర్తి నేటికీ కొనసాగుతోందని తెలిపారు. ప్రజలతో కలిసి సాగించిన ఉద్యమాల ఫలితంగా కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధి కోసం కృషికల్వకుర్తి ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం తన ప్రయాణం నిరంతరం కొనసాగుతుందని వంశీచంద్ రెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులోనూ ప్రజలతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లగొండ పట్టణంలో వ్యాపార అభివృద్ధికి కృషి.

## మేయర్ బుర్రి చైతన్య--శ్రీనివాసరెడ్డి



**ప్రజాస్ఫూర్తి,నల్లగొండ, :** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో వర్తక వాణిజ్య వ్యాపార రంగాలు అభివృద్ధి చెందడానికి మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని నల్లగొండ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆమెనల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతనము గ ఆధునిక సౌకర్యాలతో ఫ్రూట్ లస్సీ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. 1986 నుంచి రుచికరమైన పానీయాలు, మధురమైన అనుభూతులకు చిరునామాగా నిలిచిన లస్సీ సంస్థ ఆధ్వర్యంలో ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. లస్సీ షాప్ వ్యవస్థాపకులు ఎర్రబోతు అశోక్‌రెడ్డి ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. వినియోగదారులకు చల్లటి లస్సీతో పాటు వివిధ రకాల ఐస్‌క్రీమ్‌లు, రుచికరమైన బటర్‌మిల్క్ వంటి ఆరోగ్యకరమైన పానీయాలను అందించేందుకు ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ సంతోషిని రమేష్, కార్పొరేటర్ అల్లి సుభాష్ చంద్రబోస్, లయన్స్ క్లబ్ గవర్నర్ సంతోష్ కోడె, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, ఎర్రబోతు అశోక్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, గట్టుపల్లి రవీందర్‌రెడ్డి, 9వ వార్డు అధ్యక్షుడు పిల్లి రమేష్, 5వ డివిజన్ కార్పొరేటర్ పున్న గణేష్‌తో పాటు బంధువులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని వాహనాలకు చలానాలు విధించిన మహేశ్వరం పోలీసులు

## ఈ-చలాన్లు; హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహనలి





**ఫ్యూచర్ సిటీ/మహేశ్వరం,లోకల్ గైడ్ సెప్టెంబర్ 21,:** విజిబుల్ పోలీసింగ్, రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా సోమవారం మహేశ్వరం పోలీసులు విప్రో జంక్షన్‌లో వాహన తనిఖీలు నిర్వహించారు.మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రఘువేంద్ర రెడ్డి, ఒక సబ్-ఇన్‌స్పెక్టర్, ఒక అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్, పీటర్ మొబైల్-1 సిబ్బంది, బీసీ-2 సిబ్బందితో కలిసి ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.తనిఖీల సందర్భంగా వివిధ ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించి మొత్తం ?1,850 విలువైన ఈ-చలాన్లు విధించారు. పాపిలాన్ పరికరం ద్వారా 10 మంది వ్యక్తుల వివరాలను కూడా ధృవీకరించారు.ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించడం యొక్క ప్రాముఖ్యతపై పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించారు. బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, క్రమబద్ధమైన, సురక్షితమైన రవాణాకు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎవరైనా ట్రాఫిక్ ఆంక్షలు ఉల్లంఘిస్తే చట్టపన్న మహిళా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పక పాటించాల్సి ఉంటుందని సూచించారు. వానలకు ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్, హెల్మెట్ డ్రైవింగ్, తప్పనిసరిగా పాటించాలన్నారు. ముఖ్యంగా వాన దారులు మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీతే నేరమని నిబంధనలు మీది మద్యం సేవించే వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు.

# కోస్గి కవిత సభ సక్సెస్... అందరికీ కృతజ్ఞతలు

## టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



**నారాయణపేట సెప్టెంబర్ 21 :** నారాయణపేట జిల్లా కోస్గీ లో ఆదివారం జరిగిన పాంచ జన్య సంకల్ప టి ఆర్ ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత సభ దిగ్విజయం అయిందనీ నారాయణపేట జిల్లా టి ఆర్ ఎస్ అధ్యక్షుడు గవినొల్ల శ్రీనివాస్ తెలిపారు.ఈ సభను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.సభ విజయవంతం కావడానికి బందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సభ విజయవంతం కావడంతో జిల్లాలో టి ఆర్ ఎస్ మరింత పటిష్టం అవుతుందని రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు.

ఫోటో రైట్ అప్:10: టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

# టీబీ రహిత జిల్లాగా నారా యణపేటను తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ ప్రియాంక.



**నారాయణపేట సెప్టెంబర్ 21 :** నారాయణపేట జిల్లా ను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారు లు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. సోమవారం జిల్లా కలెక్ట రేట్‌లోని వీడియో కాన్ఫ రెన్స్ హాల్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్య క్రమం అమలుపై సంబంధి త అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వారికి సకాలంలో పరీక్షలు నిర్వహించి, సరైన వైద్య చికిత్స అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయడమే టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్య క్రమం ఆధ్వర్యంలో పీహెచ్ సీలు, ఎంపీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలోనూ పరీక్షలు విస్తృతంగా నిర్వ హించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్ప టివరకు 54,684 మందికి ఛాతీ పరీక్షలు, ఎక్స్‌రే స్క్రీ నింగ్ నిర్వహించినట్లు తెలిపారు.ప్రత్యేకంగా ఇటు క బట్టీలలో పనిచేస్తున్న కార్మికులను గుర్తించి, వారికి తప్పనిసరిగా టీబీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వంద శాతం స్క్రీనింగ్ పూర్తి చేసి, టీబీ వ్యాధి వ్యాప్తిని అరిక ట్టేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో అవసరమైన వాలంటీర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు టీబీపై అవ గాహన కల్పించడంతో పాటు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలకు పంపించాలని సూచించా రు.ఈ కార్యక్రమాన్ని విజ యవంతంగా అమలు చేసేందుకు వైద్య, పంచా యతీరాజ్, విద్య, కార్మిక తదితర శాఖల అధికారు లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావే శంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ చంద్ర మోహన్, జిల్లా టీబీ అధికారి, డీవైఎస్ఓ, డీఈ ఓ, డీపీఓ, జిల్లా కార్మిక అధికారి తదితర సంబం ధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:11.సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# ఆర్డీవో కార్యాలయంలో రాష్ట్ర పోషన్ మ కార్యక్రమం




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 21(లోకల్ గైడ్ ప్రతినిధి) :** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలో సోమవారం రాష్ట్ర పోషన్ మ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ఎగ్జిబిషన్, పోస్టర్స్ లాంచింగ్ ప్రతిజ్ఞ తర్వాత పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, శ్రీధర్ మెడికల్ ఆఫీసర్ సిడిపిఓ,కవిత సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# తుక్కుగూడ లో మెగా ఉద్యోగ మేళా

## 18 నుంచి 35 ఏళ్ల యువతకు ఉద్యోగ అవకాశాలు..

## మహిళలకు అధిక ప్రాధాన్యం




**లోకల్ గైడ్ ఆమనగల్లు జిల్లా, సెప్టెంబర్ 21:** యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుక్కుగూడ లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్, ఇతర పరిశ్రమలకు సంబంధించిన సంస్థల్లో ఉద్యోగ అవకాశాల కోసం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 22న ఉదయం 8 గంటలకు తుక్కుగూడలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల మహిళలు, పురుషులు ఈ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని నిర్వాహకులు వెల్లడించారు. అవసరమైన ధ్రువపత్రాలు ఉద్యోగ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలు, బ్యాంకు ఖాతా పాస్‌బుక్, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలతో పాటు అన్ని ధ్రువపత్రాల ఒక సెట్ జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని సూచించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ విద్యార్హతలు కలిగిన వారికి అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సదుపాయాలతో పాటు బస్సు, భోజన వసతి కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి ఉన్న ఉద్యోగార్థులు ముందుగా తమ వివరాలను పంపించి ఇంటర్వ్యూకు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు: 9848244119

వెబ్‌సైట్: ఐక్యత ఫౌండేషన్ అధికారిక వెబ్‌సైట్

# ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి ని సత్కరించిన చిలకమర్రి నరసింహ



**శంషాబాద్, (లోకల్ గైడ్)సెప్టెంబర్ 21 :** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలుకమర్రి నరసింహ సోమవారం ఘనంగా సన్మానం శాలువాకప్పి సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా సమర్ధవంతగా జర్నలిస్టుల సంక్షేమంకోసం పనిచేస్తున్న కె శ్రీనివాస్ రెడ్డి అయన కొనియాడారు. అయన కార్యాలయంలో కలిసి ఆయనకు శాలువా కప్పి సన్మానం చేశారు.

# ఒంటరి మహిళకు ఆసరా కల్పించిన సుభిక్షా ఫౌండేషన్



**నారాయణపేట సెప్టెంబర్ 21 :** ఒంటరి మహిళకు పిండి గిర్నీ,కారంపొడి గిర్నీతో జీవనోపాధిని కల్పించిన సుభిక్ష అగ్రి ఫౌండేషన్ అభినందనలు పొందింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లయన్స్ క్లబ్ నారాయణపేట ప్రెసిడెంట్ మార్కెట్ రవి కుమార్ గౌడ్ హాజరై అందజేశారు. నారాయణ పేట మండలం జిల్లా బొమ్మను పహాడ్ గ్రామానికి చెందిన రాధికమ్మ కు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. ఆమె భర్త గత సంవత్సరం అనారోగ్య కారణంతో చనిపోయారు. వారి ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే. ఈ విషయం తెలుసుకొన్న సుభిక్ష అగ్రి ఫౌండేషన్ వారు ఆమెని కలిసి వారి పరిస్తితి తెలుసుకొని సోమవారం ఆమె జీవనో పాధి నిమిత్తం పిండి గిర్నీ , కారంపొడి ని ఏర్పాటు చేపించారు. దీనికోసం వారు అరవైవేల రూపాయ యలను ఖర్చు చేసారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మార్కెట్ రవి కుమార్ గౌడ్ , కార్యదర్శి మోహన్ కుమార్, సుభిక్ష అగ్రి ఫౌండేషన్ జిల్లా కోఆర్డి నేటర్ ఫార్మర్ శ్యామ్ వాలం టీర్స్ దేవా, మధుసూదన్ రెడ్డి, బలరాం గ్రామస్థులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:12.ఒంటరి మహిళలకు ఉపాధికోసం పిండి,మిర్చి మిషన్ అందించిన సుభిక్ష పౌందేశన్

# షాద్ నగర్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నివాళులు

## ముఖ్య అతిథులుగా షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్

## కాంగ్రెస్ పార్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఘన నివాళులు



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా ఉన్న కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మరియు జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నివాళులు ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథిగా షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పద్మశాలి సంఘం నాయకులు, జేఏసీ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, 1969 తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన గొప్ప వ్యక్తిత్వం బాపూజీదని కొనియాడారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, కార్మికులు, బలహీన వర్గాల హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటాలు అమోఘమైనవని పేర్కొన్నారు. నిమ్స్ ఆసుపత్రికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టడం పట్ల ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం,షాద్ నగర్ తాలూకా తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మూలే జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్,కన్వీనర్ నక్క బాల్ రాజ్ యాదవ్,హెల్త్ మోటివేటర్ జక్కుల శ్రీనివాస్, ఆర్ఐ వెంకట్ రెడ్డి,వి రామారావు,మందారం నరసింహులు,ట్రెజరర్ గోర్ల రాము, గద్దం జంగయ్య, బాలస్వామి, బి.నర్సింలు లతో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు నలమోని శ్రీధర్, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం,ముబారక్, దర్శన్, కౌన్సిలర్లు బచ్చలి నరేష్, జమాల్పూర్ చందు,ఖదీర్, హాజిపల్లి సర్పంచ్ కుమార్, వార్డు మెంబర్ విష్ణు, నవీన్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా శ్రావణ మాస భజన సమాప్తి వేడుకలు.

## - అంగరంగ వైభవంగా నాగేశ్వర స్వామి పల్లకి సేవ.

## - భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు.. అన్నదానం



**లోకల్ గైడ్/తాండూరు:** తాండూరు పట్టణంలోని శ్రీ నగరేశ్వర స్వామి దేవస్థాన భజన మండలి, శ్రీ నగరేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రావణ మాస భజన సమాప్తి వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నగరేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ మాస భజన కార్యక్రమాల ముగింపును పురస్కరించుకుని శ్రీ పార్వతీ పరమేశ్వరుల పల్లకి సేవను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పల్లకి సేవలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నామస్మరణలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా నగరేశ్వర భజన మండలి అధ్యక్షుడు ఆలంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శ్రావణ మాసంలో భజన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించామని తెలిపారు. శ్రావణ మాస సమాప్తి సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల పల్లకి సేవను వైభవంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి గౌరవాధ్యక్షులు సింగంశెట్టి దత్తాత్రి, ఉపాధ్యక్షులు హారిక చర్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి జొన్నల వినోద్ కుమార్, సహాయ కార్యదర్శి శీకాపురం సతీష్, కోశాధికారి డి. శ్రీనివాస్, భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## అంబేద్కర్‌పై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- ఆర్ఎస్ఎస్, బీజేపీ విధానాలను ప్రతిఘటించాలి
- రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలి
- కేవీపీఎస్, సీఐటీయూ జిల్లా కార్యదర్శులు ఉప్పలి మల్కయ్య, కే. శ్రీనివాస్




**లోకల్ గైడ్/తాండూర్:** : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కేవీపీఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ కోట్లాది మంది అణగారిన ప్రజలకు సమానత్వం, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడని అన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన చారిత్రక పాత్రను వక్రీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలని కోరారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ చేస్తున్న ఆరోపణలు తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కుల వివక్ష, అంటరానితనం, మనువాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రాలు, రాజ్యాంగ ప్రతులను అవమానించే ఘటనలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలలు, కళాశాలల్లో అంబేద్కర్ జీవితం, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు. బుగ్గప్ప, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, కేవీపీఎస్ నాయకులు పిట్ల నర్సిములు, వెంకటయ్య, బాలరాజ్, మొగుళప్ప, చంద్రమ్మ, అంజిలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు చేయూత.. తాగునీటికి భరోసా!

**పేరుపల్లిలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ..**

**హ్యాండ్‌బోర్ మరమ్మతు చేయించిన సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం**





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 21 (లోకల్ గైడ్ న్యూస్) :** పేరుపల్లి గ్రామపంచాయతీలో విద్యార్థుల సంక్షేమం, ప్రజల మౌలిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థుల్లో సమానత్వ భావన, ఆత్మవిశ్వాసం పెంపొందేలా పాఠశాల స్థాయిలో అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ తెలిపారు. అదేవిధంగా గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న హ్యాండ్‌బోర్‌ను మరమ్మతు చేయించారు. వేసవి, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉన్న నీటి వనరులను వినియోగంలోకి తీసుకురావడంపై పంచాయతీ దృష్టి సారిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా పేరుపల్లి గ్రామంలో విద్య, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ బానోత్ పద్మావతి వీరభద్రం పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పంచాయతీ పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వెలుగు సిబ్బంది, 9వ వార్డు సభ్యుడు ఎండీ మౌలాలి, 5వ వార్డు సభ్యుడు వీరభద్రం, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్ లో వివిధ వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే.



**శంషాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21,:** వినాయకుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ శంషాబాద్లో ఏర్పాటుచేసిన వివిధ కాలనీలోని వినాయక మండపాలను సందర్శించి ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నిమజ్జనానికి సమయం సమీపిస్తున్న తరుణంలో ఎమ్మెల్యే వినాయకుడి ప్రతిమలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండప నిర్వాహకులు ఘనంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన అనంతరం మాట్లాడుతూ... వినాయకుడి ఆశీర్వాదాలు ద్వారా ప్రజలకు ఉన్న విఘ్నాలన్ని తొలగిపోవాలని పూజించినట్లు తెలిపారు. ఈ సంవత్సరం మొత్తం ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆయన వేడుకున్నారు. అనంతరం వివిధ మండపాల్లో నిర్వహించిన ప్రసాద్ వితరణ కార్యక్రమంలో ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంటెస్టెంట్ ఎమ్మెల్యే ఆర్ గణేష్ గుప్తా, కోలన్ మహేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, దూడల వెంకటేష్ గౌడ్, చేవెళ్ల ప్రసాద్,మంచర్ల శ్రీనివాస్ పార్టీ నేతలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు అభయ హస్తం ఇవ్వాలి!

**ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించాలి**

**--- తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 21 (లోకల్ గైడ్ న్యూస్) :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వైరా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లిలో విలేకరులతో వారు మాట్లాడుతూ, 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో అంబేద్కర్ అభయ హస్తం పథకం కింద రూ.12 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఈ హామీ అమలుపై జాప్యం చేయకుండా వెంటనే కార్యాచరణ చేపట్టాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో అనేక మంది భూమి, ఇల్లు, విద్య, వైద్యం, స్వయం ఉపాధి వంటి ప్రాథమిక అవసరాలకు తగిన ఆర్థిక వనరులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఆర్థిక సాయం అందించడం ద్వారా కుటుంబాలు స్వయం ఉపాధి చేపట్టి ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు. గతంలో అమలు చేసిన దళిత బంధు పథకం ద్వారా రూ.10 లక్షల సాయం అందించినప్పటికీ, అందరికీ ప్రయోజనం దక్కలేదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దళిత బంధుకు బదులుగా అంబేద్కర్ అభయ హస్తం పథకం ద్వారా రూ.12 లక్షల సాయం అందిస్తామని ప్రకటించిందని గుర్తుచేశారు. బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి నిధులు కేటాయిస్తున్నట్లు చూపుతున్నప్పటికీ, అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలులో జాప్యానికి కారణాలను ప్రభుత్వం ప్రజలకు వెల్లడించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించి అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేసి, అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం అందించాలని తాళ్లపల్లి కృష్ణ, కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. హామీ అమలుకు చర్యలు తీసుకోకపోతే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన, పోరాట కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలి...

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్21(లోకల్ గైడ్ న్యూస్) :** 2026--27లో భూసేకరణకు రూ.6 వేల కోట్ల నిధులు విడుదల ఇప్పటికే రూ.2,550 కోట్లు విడుదల.. లబ్ధిదారులకు పరిహారం చేరేలా చర్యలు చేపట్టాలి అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలి, భూసేకరణకు ప్రత్యేక అధికారులను నియమించి, ప్రతి వారం పురోగతిపై సమీక్షించాలి, రైతులతో సంప్రదింపులు జరిపి నిబంధనల ప్రకారం, మార్కెట్ విలువకు సమీపంగా పరిహారం అందించాలి, నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్. తెలంగాణ రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని






నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు. జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మాట్లాడుతూ...ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మాట్లాడుతూ...ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, ఇతర పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రవి, ఆర్డీ వో వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల,**

**తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**




**కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం భద్రాద్రి జిల్లా ఐడీఓసీలో ల్యాండ్, సర్వీస్ (ఆర్ఓఆర్), అట్రాసిటీస్ అంశాలపై ముగ్గురు కమిషన్ సభ్యులతో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే విస్తీర్ణంలో అతిపెద్ద ఏజెన్సీ జిల్లాగా భద్రాద్రి జిల్లాకు ప్రత్యేకత ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యలు, భూమి సమస్యలు, బ్యాక్‌లాగ్ పోస్టులు, రోస్టర్ విధానం తదితర అంశాలపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రజలు, ఉద్యోగులపై ఎలాంటి వేధింపులు, ఇబ్బందులు, చిత్రహింసలు జరిగినా శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. న్యాయం కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు ఎఫ్ఐఆర్ నమోదు నుంచి చార్జిషీట్, పరిహారం వరకు ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. మండల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సీడీపీవోలు జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుని ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖకు సంబంధించిన వివరాలను ఎస్పీ రోహిత్ రాజును చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. 2014 నుంచి ఇప్పటివరకు జిల్లాలో 1,115 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయని ఎస్పీ వివరించారు. ప్రస్తుతం 51 కేసులు విచారణలో ఉన్నాయని, వాటిలో 20 కేసుల్లో చార్జిషీట్ దాఖలు చేశామని, రెండు కేసుల్లో హైకోర్టు స్టే ఉందని, తొమ్మిది కేసులు లీగల్ ఒపీనియన్ కోసం ఉన్నాయని, మరో 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్, డీఆర్‌డీఓ, ఎస్సీ కార్పొరేషన్, గురుకులాలు, స్త్రీ శిశు సంక్షేమం, ఉపాధి, మున్సిపల్, వ్యవసాయ, పరిశ్రమలు, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, ఆర్అండ్‌బీ, రెవెన్యూ, అటవీ, ఐటీడీఏ తదితర శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఖ్య, ఖాళీలు, బ్యాక్‌లాగ్ పోస్టులు, సమస్యలపై వివరాలను కమిషన్ చైర్మన్ సమీక్షించారు. భద్రాచలంలో ఏర్పాటు చేసిన భద్రాద్రి గిరి మార్ట్ ఆదర్శనీయమని బక్కి వెంకటయ్య అన్నారు. గిరిజన మహిళా సంఘాల ఆధ్వర్యంలో వారి సాంప్రదాయ వృత్తులు, ఉత్పత్తులను ప్రోత్సహించే ఉద్దేశంతో గిరి మార్ట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గిరిజనులు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తూ వారిని ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నందుకు ఐటీడీఏ పీవో రాహుల్‌ను అభినందించారు. గిరిజనుల జీవన విధానం, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన మ్యూజియం కూడా అద్భుతంగా ఉందని ప్రశంసించారు. భద్రాద్రి జిల్లా పవిత్రమైన ప్రాంతమని, శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని చైర్మన్ పేర్కొన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం ఎంతో భాగ్యమన్నారు. అనంతరం న్యాయం కోసం వచ్చిన ఎస్సీ, ఎస్టీ బాధితుల నుంచి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు సభ్యులు లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, నీలాదేవి, డీబీఎఫ్ శంకర్ దరఖాస్తులను స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులకు వాటిని రిఫర్ చేసి, ఎలాంటి నిర్లక్ష్యం, అలసత్వం లేకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తొలుత రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు భద్రాద్రి పోలీస్, ఏఆర్ విభాగాల ఆధ్వర్యంలో గార్డ్ ఆఫ్ హానర్ ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు. సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్వో పద్మావతి, సీపీఓ సునీత, జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి శ్రీలత, కార్పొరేషన్ ఈడీ ఉపేందర్, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, డీపీఓ అనూష, డీఏఓ బాబురావు తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనపూర్‌లో 60 లక్షలతో మల్టీపర్పస్ భవన నిర్మాణానికి భూమి పూజ



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21** : ఉట్నూర్ మండలం ఘనపూర్ ( శంభు గూడ) గ్రామంలో పీఎం-జన్మన్ పథకం కింద సుమారు ?60 లక్షల వ్యయంతో నిర్మించనున్న మల్టీపర్పస్ భవన నిర్మాణ పనులకు ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా మల్టీపర్పస్ భవనం నిర్మాణం చేపట్టడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ భవనం అందుబాటులోకి వచ్చిన అనంతరం గ్రామంలో వివిధ సామాజిక, ప్రజా కార్యక్రమాలకు ఉపయోగపడనుందని తెలిపారు

## భక్తిశ్రద్ధలతో సిద్ధి వినాయక యూత్ హోమం

**నవరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు.. భక్తులకు అన్నదానం**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాలనీవాసులు**






**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 21 :** ఆమనగల్లు పట్టణంలోని సాయినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సిద్ధి వినాయకుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక హోమం, అన్నదాన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, మహిళలు, పురుషులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హోమ కార్యక్రమంలో కాలనీవాసులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. వేదమంత్రాల నడుమ హోమ కార్యక్రమాన్ని నిర్వహించి, సిద్ధి వినాయకుని కృపతో కాలనీలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. హోమం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాలనీవాసులు, భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సిద్ధి వినాయక యూత్ నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం కాలనీవాసులందరి సహకారంతో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఎంతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు, పురుషులు, చిన్నారులు అందరూ కలిసి ఉత్సవాల్లో భాగస్వాములవుతున్నారని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ వినాయకునికి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు, కుంకుమార్చనలు నిర్వహిస్తూ భక్తిమయ వాతావరణాన్ని నెలకొల్పుతున్నామని చెప్పారు. ఈసారి కూడా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక హోమం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించామని, కార్యక్రమానికి కాలనీవాసుల నుంచి విశేష సహకారం లభించిందన్నారు. ఉత్సవాల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ కాలనీవాసులందరి సహకారంతో వినాయక ఉత్సవాలను మరింత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో మహిళలు, పురుషులు, చిన్నారులతో పాటు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## ఖానాపూర్ జంజలో అల్ట్రాసౌండ్ స్కాన్ మిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 :** ఖానాపూర్: ఖానాపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (జంజ)లో నూతనంగా ఏర్పాటు చేసిన అల్ట్రాసౌండ్ స్కాన్ మిషన్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. అల్ట్రాసౌండ్ స్కాన్ సదుపాయం ఖానాపూర్ జంజలో అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, స్కానింగ్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా అవసరమైన మౌలిక వసతులు, వైద్య సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఆంగోత్ తౌర్య నాయక్ మృతి బాధాకరం

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్

### ఆర్థిక సహాయం అందించిన రవీందర్ యాదవ్



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేశంపేట మండలం దేవునిగుడి తండా గ్రామపంచాయతీ పరిధిలోని రాగ్య తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శంకర్ తండ్రి ఆంగోత్ తౌర్య నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తౌర్య నాయక్ మృతిపట్ల సంతాపం తెలిపిన రవీందర్ యాదవ్, శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు.

## నూతన పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్ పటేల్

### వాహనదారులకు నాణ్యమైన సేవలు అందించాలి : ఎమ్మెల్యే

**.అదిలాబాద్ ఉట్నూర్, లోకల్ గైడ్ సెప్టెంబర్ 21:** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామ సమీపంలో జాదవ్ విశాల్ ఏర్పాటు చేసిన నూతన పెట్రోల్ బంక్‌ను సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన పెట్రోల్ బంక్ ద్వారా వాహనదారులు, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని, బంక్‌ను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. బంక్ యజమాని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. నూతన పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

## బాహార్ పేట వినాయకుడికి పూజలు నిర్వహించిన గణేష్ ఉత్సవ సమితి



**లోకల్ గైడ్నారాయణపేట సెప్టెంబర్ 21:**నారాయణపేట పట్టణంలోని బహార్ పేట భారీ వినాయకుడికి పట్టణ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి పూజలు నిర్వహించి హారతి పట్టారు.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించాలని,భక్తిని పెంపొందించాలని కోరారు.ఈ సందర్భంగా గణేష్ మండల నిర్వాహకులు ఉత్సవ సమితి సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భీమ్ చందర్ గౌడ్,కార్యదర్శి మిర్చివెంకటయ్య,సభ్యులు నందు నామాజి, కన్న శివకుమార్,మురళి ,ప్రవీణ్ కడుడాస్,శ్రావణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ భూమేష్ గారి అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21(కడెం) :** కడెం మండలం ఎలగడప గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమేష్ గారు మృతి చెందగా, ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు ఎలగడప గ్రామానికి వెళ్లి భూమేష్ గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం భూమేష్ గారి అంతిమ యాత్రలో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నిర్మల్ నియోజకవర్గ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 నిర్మల్ :** నిర్మల్: నిర్మల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు (జవీ=ఖీ) ద్వారా మంజూరైన చెక్కులను బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు జవీ=ఖీ చెక్కులను స్వయంగా అందజేసి, వారి ఆరోగ్య పరిస్థితులు మరియు కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, మండల నాయకులు, సర్పంచులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్‌లోగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి

### అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం





**కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి జలాలను అందించి రైతులకు సాగునీటి భరోసా కల్పించేందుకు పనులను వేగవంతం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద సీతారామ ప్రాజెక్టు టన్నెల్ పనులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. యాతాలకుంట టన్నెల్‌లో జరుగుతున్న పనులను పరిశీలించిన మంత్రి పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టన్నెల్ కింది భాగంలో ఉన్న ఖాళీలను కాంక్రీట్‌తో పటిష్టంగా నింపాలని, గ్రౌటింగ్, ప్యాకింగ్, కాంక్రీట్ పనులను సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు. టన్నెల్ పనుల్లో నాణ్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. టన్నెల్‌కు సంబంధించిన మిగిలిన పనులను 25 రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు మంత్రికి వివరించారు. అక్టోబర్‌లోగా టన్నెల్ పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. టన్నెల్ లైనింగ్, కెనాల్ లైనింగ్, రోడ్ క్రాసింగ్స్ తదితర మిగిలిన పనులను అన్ని శాఖలు సమన్వయంతో వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం ములకలపల్లి మండలం కుమ్మరిపాడు గ్రామంలో ఎస్‌టీఎస్‌డీఎఫ్ నిధులతో రూ.4.63 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన హై లెవల్ బ్రిడ్జి, బీటీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల రాకపోకలు సులభతరం చేయడంతో పాటు అన్ని కాలాల్లో రవాణా సౌకర్యం అందుబాటులో ఉండేలా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తదుపరి కమలాపురం గ్రామంలోని సీతారామ ఎత్తిపోతల పథకంలోని మూడో పంప్‌హౌస్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు. మోటార్‌ను ఆన్ చేసి అన్నదైవం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేశారు. నీటి ప్రవాహాన్ని పరిశీలించి విడుదలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాగు అవసరాలకు అనుగుణంగా నీటిని సమర్థవంతంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి జలాలను అందించాలన్నది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లక్ష్యమని తెలిపారు. సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి నీటిని అందించే దిశగా ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. యాతాలకుంట వద్ద టన్నెల్ పనులను పరిశీలించి మిగిలిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. టన్నెల్‌లో కొన్ని ప్రాంతాల్లో కింది భాగంలో ఖాళీలు ఉన్నందున వాటిని కాంక్రీట్‌తో పూర్తిస్థాయిలో ప్యాకింగ్ చేసి పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పనుల్లో తొందరపాటు కంటే నాణ్యత, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనులను పటిష్టంగా పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు. సత్తుపల్లి ట్రంక్‌కు నీటిని తీసుకెళ్లే క్రమంలో భూసేకరణకు సంబంధించిన సమస్యలను దాదాపుగా పరిష్కరించామని మంత్రి తెలిపారు. భూసేకరణ కోసం ఇటీవల రూ.48 కోట్లు విడుదల చేశామని, ఇంకా అవసరమైన భూముల కోసం జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపితే అవసరమైన నిధులను సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. భూసేకరణ, నిర్మాణ పనులు, సాంకేతిక సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో తక్కువ వర్షపాతం, ఎల్‌నినో ప్రభావం వంటి కారణాలతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని మంత్రి అన్నారు. వర్షాలు సకాలంలో లేకపోవడంతో భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ఖరీఫ్ పంటలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన సమయంలో నీటిని అందించేందుకు గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకుని ఏ ప్రాంతానికి ఎంత నీరు అవసరమో ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు వ్యవసాయంతో పాటు విద్యుత్ రంగంపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నీటి నిల్వలు తగ్గితే జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గే అవకాశం ఉందని, మరోవైపు వ్యవసాయం, పరిశ్రమలు, గృహ అవసరాలకు విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల నీటి లభ్యత, విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట ప్రాంతాల్లో సాగునీటి అవసరాలను తీర్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా దమ్మపేట, అశ్వారావుపేట ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆయిల్‌పామ్ సాగు జరుగుతున్నందున సాగునీటి సౌకర్యాన్ని మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు 80 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు ఉన్న ప్రాంతాలకు నీటి లభ్యతను పెంచే విధంగా సీతారామ జలాలను వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నాలుగో పంప్‌హౌస్ ద్వారా అవసరమైన ప్రాంతాలకు నీటిని తీసుకెళ్లేలా పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రధాన కాలువలతో పాటు అవసరమైన చోట పైప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తే భూసేకరణ సమస్యలు తగ్గడంతో పాటు నీటిని నేరుగా రైతుల పొలాలకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని చెప్పారు. పైప్‌లైన్‌తో పాటు డ్రిప్, స్ప్రింక్లర్ విధానాలను ప్రోత్సహించడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పనులపై జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు వారానికోసారి సమీక్ష నిర్వహించాలని మంత్రి సూచించారు. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఎక్కడా పనులు నిలిచిపోకూడదని, సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా స్థాయిలో పరిష్కరించాలని అన్నారు. ములకలపల్లి ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. రహదారులు, మండల కార్యాలయాలు, గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్‌స్టేషన్ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. కమలాపురం వద్ద పంప్ మోటార్‌ను ఆన్ చేసి అన్నదైవం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయడం ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీటి ప్రయోజనం కల్పించే దిశగా మరో అడుగు ముందుకు వేసినట్లు మంత్రి తెలిపారు. విడుదలైన నీరు ఆయకట్టులోని రైతులకు సక్రమంగా అందేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మెరుగైన రవాణా సౌకర్యాలు, పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధికి విమానాశ్రయం, రైల్వే అనుసంధానం వంటి మౌలిక వసతులు అవసరమని మంత్రి తెలిపారు. విమానాశ్రయానికి సంబంధించి సాధ్యాసాధ్యాల నివేదిక సిద్ధమైన అనంతరం తదుపరి చర్యలు చేపడతామని చెప్పారు. రైల్వే అనుసంధానానికి సంబంధించి పాండురంగాపురం--మణుగూరు మార్గం, భద్రాచలం వైపు రైల్వే విస్తరణ అంశాలపై కూడా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత వ్యవసాయ రంగానికి ప్రయోజనం కలుగుతుందని, వర్షాలపై మాత్రమే ఆధారపడే పరిస్థితి తగ్గి సాగుకు నీటి భరోసా పెరుగుతుందని మంత్రి అన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## పోలీస్ గ్రీవెన్స్ లో బాధిత ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి

### బాధితులకు చట్ట పరంగా తగిన న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం..



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ పరిదిలో నుంచి వచ్చిన దాదాపు 30 మంది బాధితులసమస్యలను, ఫిర్యాదులను విని సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ , సంబంధిత పోలీస్ అధికారులు , సిబ్బందితో మాట్లాడి బాధితుల ఫిర్యాదుల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా, వాస్తవాలను పూర్తిస్థాయిలో విచారించి అవసరమైన చోట కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేపట్టడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారంపై స్పష్టమైన సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజలు తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిని బాధ్యతాయుతంగా స్వీకరించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.

## నేటిపారుదల డివిజన్ టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాధ్యత స్వీకరణ

**అదిలాబాదు లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 :** నీటిపారుదల డివిజన్ నం.2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బి.భీమ్‌రావు సోమవారం బాధ్యతలు స్వీకరించచిన సందర్భంగా కలెక్టరేట్ వీసీ హాల్ ఆవరణలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఈఈ కి కలెక్టర్ శుభాకాంక్షలు తెలుపుతూ, జిల్లాలో నీటిపారుదల శాఖ అభివృద్ధి, పనుల నిర్వహణను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 :** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను విన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, పరస్పర సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో ప్రధానంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఆసరా పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. వికలాంగులకు కోటా కంటే అధికంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించడంతో పాటు ప్లంబింగ్, నీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను సత్వరం పరిష్కరించినందుకు హ్యాండిక్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలెక్టర్ రాజర్షి షాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, డీఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ, డీఆర్‌డీఏ అధికారి రవీందర్ వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు మెడికవర్ బారికేడ్లు

### పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు రూ.70 వేల విలువైన 10 బారికేడ్ల అందజేత




**పెద్దపల్లి, సెప్టెంబర్ 21: (లోకల్ గైడ్ ) :** ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత, ప్రజా రవాణాకు సహకరించే ఉద్దేశంతో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం రూ.70 వేల విలువైన 10 ట్రాఫిక్ బారికేడ్లను పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులకు అందజేసింది. రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో బారికేడ్లను పోలీసులకు అందజేశారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రమాదాల నివారణకు బారికేడ్లను వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల భద్రతకు, రహదారి నియంత్రణకు ఉపయోగపడే సామగ్రిని అందించడం ద్వారా పోలీసు శాఖకు సహకారం అందిస్తున్నామని ఆసుపత్రి ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, అబ్దుల్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తరలింపుపై చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో అంధుడు రాంరెడ్డి వినతి




**పెద్దపల్లి , సెప్టెంబర్ 21: (లోకల్ గైడ్ ) :** జిల్లాలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో శాంతినగర్‌కు చెందిన సానికొమ్ము రాంరెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను పూర్తిగా అంధుడినని, జిల్లాలో అక్రమ మట్టి తరలింపును అరికట్టేందుకు పలుమార్లు అధికారులకు పిటిషన్లు అందజేసినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని తెలిపారు. పాలకుర్తి, పెద్దపల్లి, ధర్మారం మండలాల తహసీల్దార్లకు ఫోన్ చేసినా స్పందించడం లేదని, ఫోన్ లిఫ్ట్ చేసిన సందర్భాల్లోనూ అక్రమ మట్టి తరలింపును అడ్డుకునేందుకు సిబ్బందిని పంపడం లేదని ఆరోపించారు. అదేవిధంగా పెద్దపల్లి రూరల్, ధర్మారం, బసంత్‌నగర్ ఎస్ఐలకు ఫోన్ చేసినా స్పందించడం లేదని, స్పందించిన సందర్భాల్లోనూ అక్రమ మట్టి తరలింపుపై తగిన చర్యలు తీసుకోవడం లేదని రాంరెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే

## చరిత్ర,సంస్కృతుల అన్వేషణలో పెద్దపల్లి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు

### గంధారి కిల్లా, జోడేఘాట్ సందర్శన.. ప్రత్యక్ష పరిశీలనతో విషయ పరిజ్ఞానం పెంపు



**పెద్దపల్లి , సెప్టెంబర్ 21: (లోకల్ గైడ్ ) :** సాంఘిక శాస్త్రం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా చరిత్ర, సంస్కృతి, సమాజం, భౌగోళిక పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా మరింత లోతైన అవగాహన పొందవచ్చని పెద్దపల్లి జిల్లా సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞాన విహార యాత్ర చాటిచెప్పింది. పెద్దపల్లి జిల్లా సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20న నిర్వహించిన ఈ యాత్రలో జిల్లాకు చెందిన సుమారు 50 మంది మహిళా, పురుష సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లాలోని గంధారి కిల్లా, గంధారి మైసమ్మ ఆలయం, భైరవుడు, పది తలల నాగశేషు తదితర ప్రాంతాలను ఉపాధ్యాయులు సందర్శించారు. ఆయా ప్రాంతాలకు సంబంధించిన చారిత్రక విశేషాలు, స్థానిక సంస్కృతి, ఆధ్యాత్మిక విశ్వాసాలు, భౌగోళిక ప్రత్యేకతలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం జోడేఘాట్‌లోని కొమరం భీమ్ స్మృతి స్థలి, ఆయన మరణించిన ప్రదేశం, గిరిజన మ్యూజియంలను సందర్శించారు. మ్యూజియంలో ప్రదర్శించిన గోండు, ఆదివాసీ సమాజాల సంప్రదాయ పరికరాలు, జీవన విధానం, సంస్కృతి, చారిత్రక అంశాలను పరిశీలించి పలు విషయాలను తెలుసుకున్నారు. చారిత్రక ప్రదేశాలను ప్రత్యక్షంగా సందర్శించడం వల్ల ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలపై మరింత లోతైన అవగాహన ఏర్పడటంతో పాటు, విద్యార్థులకు పుస్తక జ్ఞానాన్ని వాస్తవ జీవిత అనుభవాలతో అనుసంధానం చేసి బోధించే అవకాశం కలుగుతుందని ఫోరం ప్రతినిధులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంఘిక శాస్త్రంపై ఆసక్తి, పరిశోధనా దృక్పథం, చరిత్ర--సంస్కృతిపై గౌరవాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. యాత్ర విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా, రాష్ట్ర, మండల స్థాయి ఫోరం బాధ్యులు కీలకంగా వ్యవహరించారు. జిల్లా అధ్యక్షుడు మారా రమేశ్, ప్రధాన కార్యదర్శి లింగం శ్రీనివాస్, కోశాధికారి ముద్రబోయిన కుమార్ స్వామి, రాష్ట్ర బాధ్యుడు గడ్డం రాజనర్సు, జిల్లా బాధ్యుడు కొండం శ్రీనివాస్ రెడ్డితో పాటు జిల్లా, మండల బాధ్యులు వనపర్తి అంజయ్య, సి.హెచ్. పోచయ్య, మూలా శ్రీనివాస్, కుమారస్వామి, యేసు, రాజమల్లు, కిషన్ రెడ్డి, దూడం సురేష్, రసూల్, సీమ హాఫీజ్, స్వరూప, పద్మ తదితరులు పాల్గొని సహకరించారు. ఉపాధ్యాయుల సమష్టి భాగస్వామ్యం, సమన్వయం, సమయపాలనతో విజ్ఞాన విహార యాత్ర విజయవంతమైందని ఫోరం బాధ్యులు తెలిపారు. ఉపాధ్యాయుల విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థులకు మరింత అర్థవంతమైన బోధన అందించేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్...

**రేపు భైంసాలో జరగనున్న గణేష్ నిమజ్జనానికి పటిష్ట భద్రత**

**ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో భైంసాలో రూట్ మార్చ్**





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21(నిర్మల్) :** రేపు భైంసా పట్టణంలో జరగనున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం భైంసా పట్టణంలో పోలీస్ సిబ్బందితో రూట్ మార్చ్ నిర్వహించారు. నిమజ్జన శోభాయాత్ర సాగే ప్రధాన మార్గాలు, కూడళ్లు, సున్నిత ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాలను వీలైనంత త్వరగా ప్రారంభించి, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిమజ్జనాన్ని త్వరగా పూర్తి చేసుకునేలా సహకరించాలని కోరారు. నిమజ్జన శోభాయాత్రలో డీజే సౌండ్‌ను పరిమితులకు లోబడి వినియోగించాలని సూచించారు. అధిక శబ్దం ఆరోగ్యానికి హానికరమని, నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, శాంతిభద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, యువత మరియు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా పోలీస్ శాఖ సూచించిన మార్గాలు, నిబంధనలు పాటించాలని, విద్యుత్ తీగలు, హైటెన్షన్ వైర్లు, ట్రాఫిక్ తదితర ప్రమాదాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ రూట్ మార్చ్‌లో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, పోలీస్ అధికారులు, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల అభివృద్ధి, ప్రజా సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమీక్ష







**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 నిర్మల్ :** లక్ష్మణచాంద: లక్ష్మణచాంద మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులు, ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు సూచించారు.

ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్టమైన ముందస్తు చర్యలు

**నిమర్జన వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి**

**అధికారులందరూ భక్తులకు సరైన సౌకర్యాలు కల్పించాలి**



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 21 (లోకల్ గైడ్) :** రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు గణేష్ నవరాత్రుల సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద ముందస్తుగా వినాయక నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్, కమిషనర్ పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించినరాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం పెద్దపల్లి పట్టణంలోని పలు వినాయక మండపాలను ప్రభుత్వ విప్ విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద ముందస్తుగా వినాయక నిమర్జన ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది అని వినాయక నిమర్జనాన్ని భక్తులు శాంతియుతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులకు అధికారులు అందుబాటులో ఉంటూ నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చెర్మన్,కౌన్సిలర్లు, అధికారులు, పోలీస్ సిబ్బందులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ సబ్సిడీ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో ఎస్టీ సబ్సిడీ కమిషన్ కార్యాలయం ముట్టడి**



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 :** హైదరాబాద్: ఎస్టీ వర్గాలకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.1,700 కోట్ల సబ్సిడీ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎస్టీ సబ్సిడీ కమిషన్ కార్యాలయం వద్ద ముట్టడి, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్టీ వర్గాలకు రావాల్సిన సబ్సిడీ నిధులను ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తక్షణమే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిల కారణంగా లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు గూగులోతు సురేష్ నాయక్, వైస్ ప్రెసిడెంట్ ఇస్లావత్ జ్యోతి నాయక్, జనరల్ సెక్రటరీ శ్రీను నాయక్, సెక్రటరీ బానోత్ సందీప్ నాయక్, మూడు పుష్ప, మీడియా ఇంచార్జ్ గణేష్ నాయక్, కార్తీక్ నాయక్, రాంజీ నాయక్, కొరివి మండల అధ్యక్షుడు నిమ్మశెట్టి సత్యం, గూడూరు మండల ఎస్టీ మోర్చా నాయకుడు ఆంగోత్ గణేష్, జిల్లా ఎస్టీ మోర్చా 'మన్ కీ బాత్' కన్వీనర్ వాంకుడు సుమన్ పవర్తో పాటు జిల్లా ఎస్టీ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం కేటాయించిన సబ్సిడీ నిధులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే విడుదల చేయాలని నాయకులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# బి ఆర్ ఎస్ పార్టీ శంషాబాద్ సీనియర్ నాయకుడు అన్నెపు ప్రభు జన్మదిన వేడుకలు



**శంషాబాద్ సెప్టెంబర్ 21 (లోకల్ గైడ్ ) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అన్యపు ప్రభు ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన నివాసంలో జరిగిన ఈ వేడుకలకు బంధువులు స్నేహితులు పార్టీ నేతలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి అన్ని ప్రభువు ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు. ప్రభు ముదిరాజ్ నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. పూల మాలలు బొకేలు శాలువాలతో ప్రభువు ముదిరాజు ఘనంగా సత్కరించి గజమాలతో సన్మానించారు. ఆయన చేత కేక్ కట్ చేయించి బంధువులు కుటుంబ సభ్యులు స్నేహితులు శ్రేయోభిలాషులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపరిచారు. తన మీద ఉన్న అభిమానంతో పార్టీ నేతలు సిపిఐ నాయకులతో పాటు స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు చూపిన ఆప్యాయతకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. సన్మాన కార్యక్రమం లో శంషాబాద్ మండల సిపిఐ కార్యదర్శి నర్రగిరి, జిల్లా నాయకులు వనంపల్లి జైపాల్ రెడ్డి, మౌన నిర్మాణ కార్మిక సంఘం నేతలు బంధువులు స్నేహితులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ 2026 ప్రక్రియ వేగవంతం చేయాలి: ఎన్నికల ముఖ్య అధికారి సి.సుదర్శన్ రెడ్డి




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 :** ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ూ×= 2026)లో భాగంగా నోమ్యాపింగ్, అనామలీస్ ఓటర్లందరికీ నిర్ణీత గడువులోగా నోటీసులు జారీ చేసి, హియరింగ్స్ నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్-2026 లో భాగంగా క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం, ఇతర అంశాలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ప్రస్తుతం ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిపై తదుపరి చర్యలు చేపట్టి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను సైతం ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని, ప్రతి బీఎల్ఓకు నిర్దిష్ట లక్ష్యాలను కేటాయించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అక్టోబర్ చివరి వారంలోగా అనామలీస్, ఇతర మ్యాపింగ్‌కు సంబంధించి ఓటర్లకు జారీ చేయాల్సిన నోటీసులు, వాటి పరిష్కార ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ హాల్ నుండి హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ.. జిల్లాలోని కొన్ని మారుమూల గ్రామాలలో నెట్‌వర్క్ సమస్యల కారణంగా ఎస్ఐఆర్ నోటీసులు, ప్రక్రియను ఆన్‌లైన్‌లో త్వరగా ప్రాసెస్ చేయలేకపోతున్నామని తెలిపారు. ఈ సమస్యను నివారించడానికి అధికారులు క్షేత్రస్థాయిలో ఇబ్బందులు పడుతున్నందున, ఆఫ్‌లైన్‌లో డేటా ఎంట్రీ చేసుకునే ప్రత్యేక ఆప్షన్‌ను కల్పించాలని ఎన్నికల ముఖ్య అధికారిని కోరారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రా, జిల్లా రెవెన్యూ అధికారి స్రవంతి, ఆర్డీవో జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు నలంద ప్రియా, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ మధుసూదన్, వివిధ మండలాల తహసీల్దార్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా 15వ వార్షికోత్సవ వేడుకలకు భారీగా తరలిరావాలి

**-23న ఆర్టీసీ కళాభవన్‌లో వేడుకలు..**

**ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్‌బాబు**

**-మీ సేవా మిత్రులకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ పిలుపు**




**పెద్దపల్లి , సెప్టెంబర్ 21: (లోకల్ గైడ్ ) :** తెలంగాణ మీ సేవా వ్యవస్థ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న 15వ వార్షికోత్సవ వేడుకలకు మీ సేవా మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ మీ సేవా ఫెడరేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'తెలంగాణ మీ సేవా -- 15 ఇయర్స్ ఆఫ్ ట్రస్ట్, సర్వీస్ అండ్ సక్సెస్' పేరుతో ఈ నెల 23న హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు.టీజీటీఎస్ చైర్మన్ మన్నె సతీష్‌కుమార్ గౌరవ అతిథిగా పాల్గొంటారని, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, మీ సేవా కమిషనర్ టీ. రవి కిరణ్ తదితరులు కార్యక్రమానికి హాజరవుతారని శ్రీనివాస్ తెలిపారు. గత 15 సంవత్సరాలుగా మీ సేవా కేంద్రాలు ప్రజలకు వివిధ ప్రభుత్వ సేవలను అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఇప్పటివరకు మీ సేవా వ్యవస్థ ద్వారా సుమారు రూ.1,800 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు తెలిపారు. ఈ ఏడాది సుమారు 2 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయని, ప్రజల్లో మీ సేవా కేంద్రాలకు ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన సేవలు అందించడంతో పాటు మీ సేవా వ్యవస్థను మరింత విస్తరించి దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తెలంగాణ మీ సేవా ఫెడరేషన్ కృషి చేస్తోందని శ్రీనివాస్ తెలిపారు. మీ సేవా కేంద్రాల అభివృద్ధిపై ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. 15వ వార్షికోత్సవ వేడుకల్లో మీ సేవా వ్యవస్థ 15 ఏళ్ల ప్రస్థానం, సాధించిన పురోగతి, ప్రజలకు అందించిన సేవలను సమీక్షించడంతో పాటు భవిష్యత్‌లో సేవలను మరింత మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన మీ సేవా మిత్రులు, కేంద్రాల నిర్వాహకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి ఈ వేడుకలను విజయవంతం చేయాలని శ్రీనివాస్ కోరారు.

# SIR--2026పై రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించాలి

# రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

**ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల**

**పరిష్కారాన్ని వేగవంతం చేయాలి**

**అక్టోబర్ 25లోపు అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**







**పెద్దపల్లి 2026 సెప్టెంబర్-21 :** ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా రానున్న 30 రోజులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఎస్ఐఆర్--2026 కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి ఆశించిన స్థాయిలో లేదని, వీటి పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిపై తదుపరి చర్యలు చేపట్టి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. చివరి నిమిషం వరకు ఫారం-6, 7, 8 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ముందుగానే పరిష్కరించాలని స్పష్టం చేశారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓకు నిర్దిష్ట లక్ష్యాలను కేటాయించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అక్టోబర్ చివరి వారంలోగా అనామలీస్, ఇతర మ్యాపింగ్‌కు సంబంధించి ఓటర్లకు జారీ చేయాల్సిన నోటీసులు, వాటి పరిష్కార ప్రక్రియలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించారు. ఎస్ఐఆర్--2026కు సంబంధించిన అన్ని పనులను 25-10-2026లోపు పూర్తి చేయాలని, చివరి 10 రోజులను చివరి క్షణంలో అవసరమయ్యే సవరణలు, ఇతర ప్రక్రియల కోసం కేటాయించుకోవాలని ఆదేశించారు. ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా అందజేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఫారం-6తో పాటు అవసరమైన డిక్లరేషన్, సంబంధిత పత్రాలను సమర్పించేలా అర్హులైన ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటర్లకు జారీ చేసే నోటీసులను బీఎల్ఓలు మాత్రమే పంపిణీ చేయాలని, బీఎల్ఏలను నోటీసుల పంపిణీ ప్రక్రియలో పాల్గొననివ్వకూడదని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాల్లో బీఎల్ఏలు ఇళ్లను గుర్తించడంలో సహకరించవచ్చని తెలిపారు. బీఎల్ఏ ద్వారా నోటీసులు పంపిణీ చేసినట్లు గుర్తిస్తే సంబంధిత బీఎల్ఓపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, విదేశాల్లో ఉన్న ఓటర్ల తరఫున వారి కుటుంబ సభ్యులు విచారణకు హాజరై సంబంధిత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ఈ విషయంపై బీఎల్ఓలు సంబంధిత ఓటర్లకు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు.బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం వంటి ప్రతి ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. అక్టోబర్ 25 గడువును దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని, చివరి దశలో పనులు పేరుకుపోకుండా ప్రతిరోజూ పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో, ఏఈఆర్ఓలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి , పెద్దపల్లి చే జారీ చేయనైనది

# ప్రజావాణిలో 68 దరఖాస్తులు స్వీకరించిన లిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 21 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి దరఖాస్తులు, ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజావాణికి హాజరై తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, రెవెన్యూ, పింఛన్లు, ఉపాధి, సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించి మొత్తం 68 దరఖాస్తులు ప్రజావాణిలో అందాయి. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, ఫిర్యాదుదారులకు సకాలంలో పరిష్కారం అందేలా చూడాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అధికారులుబాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి, సీఈఓ చందర్, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, డీఆర్ఓ పాండు, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## పేదరికాన్ని జయించి.. సర్కారు వైద్య కళాశాలలో

# ఎంబీబీఎస్ సీటు సాధించిన పేదింటి బిడ్డ



**తిరుమలాయపాలెం ,సెప్టెంబర్ 21: లోకల్ గైడ్ :** పేదరికం, చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయిన పరిస్థితులు ఆ విద్యార్థి లక్ష్యానికి అడ్డుకాలేదు. పట్టుదలతో చదువుతూ కష్టాలను అధిగమించి ఎంబీబీఎస్ సీటు సాధించి స్ఫూర్తిగా నిలిచాడు. బుడిగెం సాయి వరుణ్.బుడిగెం సుమలత, వెంకటేశ్వర్లుల కుమారుడైన సాయి వరుణ్ చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయాడు. అనంతరం తన అమ్మమ్మ అల్లి యశోద వద్ద ఉంటూ విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు. రఘునాథపాలెం ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించిన సాయి వరుణ్.. అనంతరం ఏన్కూర్ గురుకులంలో సెకండరీ విద్యను, ఇంటర్మీడియట్ ఖమ్మం ప్రైవేట్ కళాశాలలో పూర్తి చేశాడు. చదువులో ప్రతిభ కనబరుస్తూ లక్ష్యసాధన దిశగా ముందుకు సాగిన సాయి వరుణ్.. 2025--26 ఎంసెట్‌లో 2088 ర్యాంక్ సాధించాడు. ఈ ర్యాంక్‌తో వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందాడు. సాయి వరుణ్ విజయవార్త తెలుసుకున్న జేపీసీ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పేదరికాన్ని అధిగమించి కష్టపడి చదివి వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. సాయి వరుణ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.గ్రామ పెద్దలు గౌని మల్లయ్య,తక్కెళ్ళపల్లి నరేందర్ రావు, య ర్రబోయిన వెంకటేశ్వర్లు, కోంద్రు మహేష్ సాయి వరుణ్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## కుంకుమపువ్వు--డ్రై ఫ్రూట్స్ మోదక్.. పండుగ వేళ ప్రత్యేక నైవేద్యం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21( లోకల్ గైడ్ (ప్రతినిధి) :** వినాయక చవితి సందర్భంగా గణనాథుడికి నైవేద్యంగా సమర్పించే మోదక్‌లలో ఈసారి కాస్త భిన్నమైన రుచిని ప్రయత్నించాలనుకునేవారికి కుంకుమపువ్వు--డ్రై ఫ్రూట్స్ మోదక్ మంచి ఎంపిక. బియ్యం పిండి, డ్రై ఫ్రూట్స్, ఖర్జూరాలు, అంజీర్, బెల్లం, కొబ్బరి, కుంకుమపువ్వు, యాలకుల సమ్మేళనంతో వీటిని సులభంగా ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. కావాల్సిన పదార్థాలుబియ్యం పిండి ముద్ద కోసం: బియ్యం పిండి ఒక కప్పు, నీళ్లు 1 కప్పులు, నెయ్యి ఒక టీస్పూన్, చిటికెడు ఉప్పు అవసరం. నింపే మిశ్రమం కోసం:టాటా సంపన్ డ్రై ఫ్రూట్స్ డ నట్స్ మిక్స్ ఒక కప్పు, గింజలు తీసిన టాటా సంపన్ ఖర్జూరాలు నాలుగు, తురిమిన బెల్లం రెండు టేబుల్ స్పూన్లు, పచ్చి కొబ్బరి తురుము రెండు టేబుల్ స్పూన్లు, టాటా సంపన్ ఎండిన అంజీర్ రెండు టేబుల్ స్పూన్లు, కుంకుమపువ్వు 8--10 రేకులు, యాలకుల పొడి టీస్పూన్, నెయ్యి ఒక టీస్పూన్ తీసుకోవాలి. నింపే మిశ్రమం తయారీముందుగా పాన్‌లో నెయ్యి వేడి చేసి డ్రై ఫ్రూట్స్, నట్స్ మిక్స్‌ను రెండు నిమిషాల పాటు తేలికగా వేయించాలి. అనంతరం సన్నగా తరిగిన ఖర్జూరాలు, ఎండిన అంజీర్, కొబ్బరి తురుము, బెల్లం వేసి తక్కువ మంటపై కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగ్గరగా వచ్చిన తర్వాత గోరువెచ్చని పాలలో లేదా నీటిలో నానబెట్టిన కుంకుమపువ్వును దాని ద్రవంతో సహా కలపాలి. యాలకుల పొడి వేసి మరో నిమిషం ఉడికించి స్టవ్‌పై నుంచి దించి పూర్తిగా చల్లారనివ్వాలి.బియ్యం పిండి ముద్దమరో పాన్‌లో నీళ్లు, నెయ్యి, ఉప్పు వేసి మరిగించాలి. మంట తగ్గించి బియ్యం పిండిని క్రమంగా వేస్తూ పొడి పిండి మిగలకుండా త్వరగా కలపాలి. మూత పెట్టి మూడు నుంచి నాలుగు నిమిషాలు ఉంచాలి. అనంతరం మిశ్రమాన్ని ప్లేట్‌లోకి తీసుకుని కొద్దిగా వేడిగా ఉన్నప్పుడే మెత్తని పిండి ముద్దలా కలుపుకోవాలి. మోదక్‌ల తయారీచేతులకు కొద్దిగా నెయ్యి రాసుకుని పిండి ముద్దను 12--14 సమాన భాగాలుగా చేసుకోవాలి. ఒక్కో భాగాన్ని నెమ్మదిగా నొక్కుతూ అంచులు పలుచగా చేసి చిన్న గిన్నె ఆకారంలోకి తీసుకురావాలి. మధ్యలో ఒకటి నుంచి రెండు టీస్పూన్ల డ్రై ఫ్రూట్స్ మిశ్రమాన్ని పెట్టి, అంచులను మడతలుగా పైకి చేర్చి మూసివేయాలి. అనంతరం సాంప్రదాయ మోదక్ ఆకారంలోకి తీసుకురావాలి.ఆవిరిపై ఉడికించాలిస్టీమర్‌కు కొద్దిగా నెయ్యి రాసి మోదక్‌లను అమర్చాలి. బయటి పొర మెరిసేలా మారే వరకు సుమారు 10--12 నిమిషాలు ఆవిరిపై ఉడికించాలి. ఉడికిన తర్వాత రెండు నిమిషాలు అలాగే ఉంచి, కొద్దిగా నెయ్యి రాసి కుంకుమపువ్వు రేకులతో అలంకరిస్తే రుచికరమైన కుంకుమపువ్వు--డ్రై ఫ్రూట్స్ మోదక్ సిద్ధమవుతుంది.తయారీ: చెఫ్ దీపక్

# డీజే సీజ్ , ఇరువురి పై కేసు




**చింతకాని సెప్టెంబర్ 21: లోకల్ గైడ్ :** చింతకాని మండల పరిధిలోని రామ కృష్ణాపురం గ్రామంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న డీజే సౌండ్ సిస్టం ను సోమవారం చింతకాని ఎస్ఐ నరేష్ సీజ్ చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వినాయక ఉత్సవాల సందర్భంగా డీజే సౌండ్స్‌కు ప్రభుత్వం నుంచి అనుమతులు లేవని, అనుమతులు లేకుండా డీజే నిర్వహించడం చట్టవిరుద్ధమని చింతకాని సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్ హెచ్చరించారు. వినాయక విగ్రహాల వద్ద బాణా సంచా కాల్చడం నిషేధం మన్నారు. ఉత్సవాల సమయంలో యువత జాగ్రత్తలు పాటిస్తూ ఊరేగింపు జరిగే సమయంలో చిన్న పిల్లలు, మహిళలకు రక్షణ కల్పించాలన్నారు.మద్యం సేవించి సంబరాల్లో పాల్గొని ఎదుటి వారిపై దాడి చేయడం మరియు పాత రాజకీయ గొడవలను రెచ్చ గొట్టే ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు యువత దూరంగా ఉండాలని హితవు చేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరేష్ హెచ్చరించారు.

## కాసిపేట మండలంలోని గ్రామాలలో అన్నదానం...



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలంలోని సోమగూడెం,లంబాడి తండా(కె),లంబాడి తండా(డి) గ్రామలలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం సుకుమారి,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ రత్నం ప్రదీప్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా మండపాలలో గణనాధులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య,కాసిపేట చైర్మన్ నీల రాంచందర్,రాజమౌళి,మైదం రమేష్,గోలేటి స్వామి,కుర్మ నర్సయ్య,పులుగం వెంకటేష్,భూక్య రవి,మహంకాళి,అజ్మీరా తిరుపతి,తోడేటి ప్రశాంత్,దుర్గం ప్రవీణ్,బానోత్ కిరణ్,పొన్నాల అక్షయ్,రామకృష్ణ గౌడ్,విష్ణు,సుమంత్,రాజకుమార్,కుడిమేత శేఖర్,రాజు నాయక్,అజ్మీరా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి వేడుకలు.

**మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.**

**45వ డివిజన్ లో గణేశుడి విగ్రహం వద్ద అన్న వితరణ కార్యక్రమం.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** నల్గొండ పట్టణంలోని గణేష్ నవరాత్రి వేడుకలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటున్నారని నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం నల్గొండ పట్టణంలోని 45 డివిజన్ న్యూ ప్రకాశం బజార్ లో గల గణేశుడి విగ్రహం వద్ద గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద భక్తుశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో ఈ పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. గణేష్ నవరాత్రి వేడుకలు, నిమజ్జనానికి నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లు కూడా చేయడం జరిగిందని తెలిపారు. నల్లగొండలో జరిగే గణేష్ నవరాత్రి వేడుకలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్ పున్న గణేష్ , గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పున్న సాయి కుమార్, పున్న విశ్వేశ్వర్, వి. లింగప్ప, వి .నాగరాజు, నారని బిక్షం, వనం యాదగిరి,వనం లక్ష్మీనర్సు, సి హెచ్. వెంకన్న, పున్న నరేశ్, చందు, సట్టు కిరణ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫలాలు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు దామాషా ప్రకారం సంపూర్ణంగా అందాలి..

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల,
షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్
డే ని పకడ్బందీగా నిర్వహించాలి
గురుకులాల్లో మౌళిక వసతులు కల్పించాలి
పారిశుద్ధ్య కార్మికులకు కోటి రూపాయల భీమా కల్పించాలి
జిల్లాలోని అన్ని అంగన్వాడీలకు స్వంత భవనాలు నిర్మించాలి
ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారి ప్రాంతాల్లోనే ఖర్చు చేయాలి
ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి, అధికారులతో భూమి, సర్వీసెస్, అట్రాసిటీ కేసులపై సమీక్ష నిర్వహించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్




**ఖమ్మం, సెప్టెంబర్ - 21: లోకల్ గైడ్ :** దామాషా ప్రకారం ప్రభుత్వ ఫలాలు సంపూర్ణంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందాలని, ఈ దిశగా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమీషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి భూమి, సర్వీసెస్, అట్రాసిటీ కేసులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారీగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వివరాలు, ఎస్సీ, ఎస్టీ ల కోసం పథకాల అమలు, అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్షించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ యువతకు స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించే రాజీవ్ యువ వికాసం కార్యక్రమాన్ని వచ్చే నవంబర్ మాసంలో ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో నిర్వహించే జనరల్ బాడీ సమావేశాల్లో అంగన్వాడీ భవనాల స్థల సేకరణ, నిర్మాణాల విషయమై చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు, నాణ్యమైన సౌకర్యాలను కల్పించాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద కేటాయించిన నిధులను తప్పనిసరిగా ఆయా వర్గాల నివాస ప్రాంతాలు, తండాలు, కాలనీల అభివృద్ధికి మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ శాఖల పరిధిలోని సానిటేషన్ వర్కర్లందరికీ మెరుగైన సామాజిక భద్రత, సురక్షిత పని వాతావరణం కల్పించే చర్యలను తక్షణమే అమలు చేయాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు కోటి రూపాయల భీమా కల్పించాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ త్వరగా పూర్తి చేసి బాధితులకు పరిహారం, న్యాయం అందించాలన్నారు. ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే 'సివిల్ రైట్స్ డే' కార్యక్రమాల్లో తహశీల్దార్లు, స్టేషన్ హౌజ్ అధికారి స్థాయి అధికారులు తప్పనిసరిగా పాల్గొనెలా చూడాలన్నారు. ప్రజల్లో మూఢ నమ్మకాలు, చట్టాలపై అవగాహన కల్పించాలని, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాలపై చైతన్యం తేవాలన్నారు. జిల్లాలో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని చైర్మన్ సూచించారు. మంగళవారం జరగనున్న హైకోర్టు కమిటీ మీటింగ్ దృష్ట్యా, ఎస్సీ/ఎస్టీ అట్రోసిటీ కేసుల పెండింగ్ బకాయిలు, ఇంటర్-కాస్ట్ మ్యారేజెస్ ప్రోత్సాహకాలు, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కమిషన్‌కు సమర్పించాలన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఏ అంగన్‌వాడీ కేంద్రం ప్రైవేట్ భవనాల్లో ఉండకూడదనే లక్ష్యంతో స్వంత భవనాల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు. మహిళల నుంచి వచ్చిన డిమాండ్ మేరకు జిల్లాలో దాదాపు 494 విలేజ్ ఆర్గనైజేషన్ భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం నిర్దేశించిన కోటా ప్రకారం అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపులో సంపూర్ణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని 19 సంక్షేమ పాఠశాలలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నందున, వాటికి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ కింద ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున లభించిన 5 స్కూళ్లకు మ్యాపింగ్ చేసి, ప్రైవేట్/శిథిలావస్థలో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను ప్రాధాన్యత ప్రకారం ఇక్కడికి తరలిస్తామని అన్నారు. బోనకల్, రఘునాథపాలెంలలోని స్కూళ్లు వచ్చే విద్యాసంవత్సరం నాటికి, మిగిలినవి వచ్చే ఏడాది డిసెంబర్/జనవరి నాటికి అందుబాటులోకి వస్తాయని తెలిపారు. జిల్లాలో 797 కేసుల్లో 930 బాధితులకు 12 కోట్ల 42 లక్షల 50 వేల పరిహారం మంజూరు కాగా, 9 కోట్ల 5 లక్షలు అందజేసినట్లు, మిగతా నిధులు అందగానే చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి విలువైన సూచనలు, సలహాలు అందించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్‌పర్సన్, సభ్యులకు జిల్లా యంత్రాంగం తరఫున ధన్యవాదాలు తెలిపారు.సమీక్షల్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, జిల్లాలో 2017 నుండి ఇప్పటి వరకు 878 ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు అయ్యాయన్నారు. ఇందులో 194 ఫాల్స్ కేసులు కాగా, 684 కేసుల్లో 653 కేసులకు ఛార్జ్ షీట్ దాఖలు, 8 కేసులకు శిక్షలు పడగా మిగతా కేసులు వివిధ స్థాయిల్లో ఉన్నాయన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా, పరిహారం పొందేలా విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, శిక్షణ సహాయ కలెక్టర్ పారస్ కుమార్, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కమిటీ అనధికార సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఏసీపీలు, ఎంపిడిఓ లు, మునిసిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలి...

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
2026--27లో భూసేకరణకు
రూ. 6 వేల కోట్ల నిధులు విడుదల
అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం
చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలి
నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్




**ఖమ్మం, సెప్టెంబర్- 21: లోకల్ గైడ్:** రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్అండ్ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు.జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు.భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఎస్-ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారురాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఇర్రిగేషన్ సిఈ వాసంతి, డిసిఎస్ఓ చందన్ కుమార్, ఇర్రిగేషన్ ఈఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక కేంద్రం ప్రారంభోత్సవంలో జాప్యమెందుకు



మంత్రి శ్రీధర్ బాబు వైఖరిపై బీఆర్ఎస్ వినూత్న నిరసన

**భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి అగ్నిమాపక కేంద్రం మంజూరై ఆరు నెలలు గడుస్తున్నా, భవనం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నప్పటికీ అందుబాటులోకి తేకపోవడం వెనుక మంత్రి శ్రీధర్ బాబు మతలబు ఏంటని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫైర్ స్టేషన్ ప్రారంభోత్సవంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. మంత్రికి పాలన గుర్తుకు రావాలంటూ కార్యకర్తలు ఫైర్ స్టేషన్ వద్ద కొబ్బరికాయ కొట్టి తమ నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఇదే ఫైర్ స్టేషన్ భూపాలపల్లి లేదా కాటారంలో మంజూరై ఉంటే ఇదివరకే ప్రారంభించేవారని, మహాదేవపూర్ మండల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక ప్రజలను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ నైజమని విమర్శించారు.

ఇసుక లారీలు.. నిలిచిపోయిన సినరేజ్ ఫండ్స్:

గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇసుక లారీల రవాణాను బంద్ చేస్తామని హామీ ఇచ్చిన నాయకులు, ఇప్పుడు రోడ్లపై వందల కొద్దీ లారీలు తిరుగుతూ ప్రమాదాలకు కారణమవుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మండలంలోని గ్రామాలకు రావాల్సిన సినరేజ్ ఫండ్స్ 34 నెలలుగా రాకుండా నిలిచిపోయాయని, సర్పంచ్‌లు మేల్కొని తమ హక్కుల కోసం ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

కార్యాలయాల తరలింపు కుట్రలపై హెచ్చరిక:

గతంలో మహాదేవపూర్ పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను కాటారానికి తరలించారని, ఇప్పుడు వసతులు లేవనే నెపంతో ఈ అగ్నిమాపక కేంద్రాన్ని కూడా వేరే ప్రాంతానికి తరలించే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాదేవపూర్‌కు మంజూరైన కోర్టును ఇక్కడే ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ధర్నాలు, నిరాహార దీక్షలు చేపడతామని స్పష్టం చేశారు. ఐదు మండలాల ప్రజలకు ఉపయోగపడేలా ఫైర్ స్టేషన్‌లో నీటి ట్యాంకులు, లారీలు, సిబ్బందిని వెంటనే నియమించి ప్రారంభోత్సవం చేయాలని డిమాండ్ చేశారు.

భారీగా తరలివచ్చిన నాయకులు:

ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మంథని నియోజకవర్గ మాజీ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మండల యూత్ మాజీ అధ్యక్షుడు అలీం ఖాన్, ఒడేటి రవీందర్, పోత వెంకటస్వామి, వెన్నంపల్లి మహేష్, సిరంగి రవీందర్, జక్కయ్య, లింగాల రామయ్య, సుంకే మధు, మురుకుట్టి రాజు, రెవెల్లి రాజశేఖర్, చిల్ల కుమార్, కడార్ల శంకర్, కాళేశ్వరం వార్డు సభ్యులు మహేష్, కొట్టే రవీందర్, కుంట్లం రాజేందర్, భాస్కర్, ఇమ్మడిశెట్టి రాజేందర్, రవి, చేకూర్తి శ్రీనివాస్, సమ్మయ్య, అడప మల్లయ్య, తోట మనోజ్, శ్రీపతి అర్జున్, తుంగల మధుకర్, కారెంగుల బాపురావు, సారయ్య, లింగాల కోటయ్య, మహేష్, మహేందర్, సతీష్, చిలుక రమేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా స్వీకరించిన దరఖాస్తులన్నిటిని వారం రోజుల్లో పరిష్కరిస్తాం

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.






**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్:** నల్లగొండ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, విచార పూర్తయినవి ఇంకా విచారించవలసినవి డిస్పోజల్ స్టేటస్‌కు సంబంధించిన పనులను వారం రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో సర్ పురోగతిని జిల్లా కలెక్టర్ వివరిస్తూ... జిల్లాలో ఎస్ఐఆర్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని , పెండింగ్ ఫారాల పరిష్కారం వేగంగా పూర్తి చేస్తామని వివరించారు.అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని జిల్లాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన డిస్పోజల్ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.కంప్యూటర్‌లో డేటా నమోదు సమయంలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వెరిఫికేషన్‌కు బదులుగా అవసరమైన చోట డిక్లరేషన్ తీసుకోవాలని తెలిపారు.ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8లకు సంబంధించిన దరఖాస్తుల విచారణ సమయంలో అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన పనులన్నింటినీ అక్టోబర్ 2వ తేదీలోగా పూర్తి చేయాలని, సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓలు వారికి కేటాయించిన లక్ష్యాలను పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవిన్యూ అదనపు కలెక్టరేట్ జే. శ్రీనివాస్ ,జిల్లా రెవెన్యూ అధికారి దశరథ , భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి , తదితరులు హాజరయ్యారు.

## పోక్సో కేసులో నిందితుడికి 5సంవత్సరాలు జైలు శిక్ష.....

10వేల రూపాయల జరిమానా...






**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి ఆసిఫాబాద్ జిల్లా న్యాయస్థానం ఐదేళ్ల 5సంవత్సరాలు జైలు శిక్ష,10వేల జరిమానా విధిస్తు జిల్లా న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి శారదా దేవి తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం 2022 మే 5న మధ్యాహ్నం సుమారు12గంటల సమయంలో బాధిత బాలిక ఇతర పిల్లలతో కలిసి ఆడుకుంటుండగా,అదే గ్రామానికి చెందిన వడ్గురే హనుమంతు(66) అనే వ్యక్తి బాలికకు 50రూపాయలు చూపించి దుకాణానికి తీసుకెళ్తానని చెప్పి,అనంతరం తన ఇంటి వైపు తీసుకెళ్లాడు.ఈ విషయం నిందితుడి ఇంటి సమీపంలో ఉన్న ఓ మహిళ గమనించింది,కొద్దిసేపటి తర్వాత నిందితుడి ఇంటి నుండి బాలిక అరుపులు వినిపించడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకుని నిందితుడిని బయటకు తీసుకువచ్చారు.బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వాంకిడి ఎస్సై లావణ్య కేసు నమోదు చేశారు.అనంతరం నాటి డీఎస్పీ శ్రీనివాస్ కేసు సమగ్రంగా దర్యాప్తు చేసి,నిందితుడిని అరెస్ట్ చేసి,కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారని ఎస్పి తెలిపారు.కేసు విచారించిన ఆసిఫాబాద్ జిల్లా న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి నిందితుడికి పోక్సో చట్టం సెక్షన్ 10 కింద ఐదేళ్ల శిక్ష,10వేల జరిమానా విధిస్తు తీర్పు వెలువరించారని పేర్కొన్నారు.నేరాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని,బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు కట్టుబడి పనిచేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కేసులో ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం శ్రీనివాస్11మంది సాక్షులను కోర్టులో హాజరు పరిచి వాదనలు వినిపించారని,కోర్టు లైజనింగ్ ఆఫీసర్ జె బాల్ సింగ్,సీడీఓ రాంసింగ్,ధనరాజ్ సమర్థవంతంగా సమన్వయం చేస్తు కేసు పురోగతికి సహకరించారని తెలిపారు.నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పిపి ఎం శ్రీనివాస్,ప్రస్తుత ఆసిఫాబాద్ డీఎస్పీ బి అశోక్,ప్రస్తుత వాంకిడి సిఐ ఎస్ వేణుగోపాల్,ఎస్సై డి మహేందర్,కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కె బాల్ సింగ్,సబ్ డివిజన్ సీడీఓ రాంసింగ్,ధనరాజ్,భరోసా అడ్వకేట్ శైలజ,అలాగే సాక్షులను సమన్వయం చేసి న్యాయస్థానంలో సకాలంలో హాజరుపరిచిన పోలీసు అధికారులను,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## భీమిని పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిసిపి




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** రామగుండం పోలీస్ 8కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో గల భీమిని పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తాండూర్ సిఐ దేవయ్య,భీమిని ఎస్ఐ కోటేశ్వర్ పుష్పగుచ్ఛాలు అందజేసి డీసీపీకి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను,వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను డీసీపీ పరిశీలించారు.పోలీస్ స్టేషన్ ఆవరణను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు.అనంతరం రిసెప్షన్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి,సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు.స్టేషన్ రైటర్,సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో కేసుల వివరాల నమోదు,అప్‌లోడ్ ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల ఫైళ్లు,క్రైమ్ రికార్డులు తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు.నమోదైన కేసులు,దర్యాప్తు పురోగతి,పెండింగ్ వ్యవహారాలపై సిఐ దేవయ్య,ఎస్ఐ భూమేష్‌లను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతు పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచు సందర్శిస్తు ప్రజలతో సత్సంబంధాలను పెంపొందించుకోవడంతో పాటు,సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసుకోవాలని సూచించారు.మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేకంగా కృషి చేయాలని తెలిపారు.ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని,సీసీ కెమెరాల అవసరం,ప్రాముఖ్యతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తు,వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని,ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.

## నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఇంచార్జిగా నల్లుల సంగీత..



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బీజేపీ మహిళా మోర్చా నిర్మల్ జిల్లా ఇంఛార్జిగా బెల్లంపల్లికి చెందిన న్యాయవాది నల్లుల సంగీత నియమితులయ్యారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు,మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డిలు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతు తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో పార్టీ బలోపేతానికి,మహిళా మోర్చా విస్తరణకు కృషి చేస్తానన్నారు.మహిళలను పెద్ద సంఖ్యలో పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తు సంస్థాగతంగా మహిళా మోర్చాను బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్,జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు,నాయకులు,కార్యకర్తలు,శ్రేయోభిలాషులు,సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి

### చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డితో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్ రామ్ మందిర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డిని జగ్గారెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. నిర్మలా జగ్గారెడ్డి డీసీసీ అధ్యక్షురాలిగా ఏడు సంవత్సరాలకు పైగా సుదీర్ఘకాలం పనిచేశారని తెలిపారు. ఆమె హయాంలో జిల్లా కేంద్రంలో ఏ విధంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహించామో, అంతకంటే ఎక్కువగా చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. చంద్రశేఖర్ రెడ్డికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని జగ్గారెడ్డి సూచించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు.






సహకరించిన నాయకులకు

నూతన డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడంలో సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. నిర్మలా జగ్గారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ఆమె మాదిరిగానే అందరితో సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేస్తానని చెప్పారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

అధిష్టానానికి కృతజ్ఞతలు:

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తన తమ్ముడు చంద్రశేఖర్ రెడ్డిపై నమ్మకంతో డీసీసీ అధ్యక్షుడిగా నియమించిన ఏఐసీసీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చంద్రశేఖర్ రెడ్డి ఎంపికకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష--2027కు ఉచిత శిక్షణ

### అర్హులైన దీజ అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** తెలంగాణ రాష్ట్రానికి చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు యూపీఎస్సీ, సివిల్ సర్వీసెస్ పరీక్ష--2027కు సంబంధించి ఉచిత కోచింగ్, మార్గదర్శకత్వం అందించేందుకు సమగ్ర మార్గదర్శక పథకం కింద అర్హత/స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామేశ్వరీ దేవి ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్‌లోని మానసాహిల్స్, రాజేంద్రనగర్‌లో ఉన్న ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఫర్ ఎస్టీస్ నందు ఈ ఉచిత కోచింగ్, మార్గదర్శకత్వం అందించనున్నట్లు పేర్కొన్నారు.

ముఖ్యమైన తేదీలు

ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభ తేదీ: 09-09-2026, దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: 23-09-2026 సాయంత్రం 6.00 గంటల వరకు, హాల్ టికెట్ల డౌన్‌లోడ్: 25-09-2026 మధ్యాహ్నం 2.00 గంటల నుంచి, స్క్రీనింగ్ పరీక్ష తేదీ: 27-09-2026 పేపర్--×: ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు, పేపర్--×× (సి ఎస్ ఏ టి ): మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 గంటల వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్, ఇంటర్వ్యూ:01-10-2026 తుది ఫలితాలు: 02-10-2026 శిక్షణ తరగతుల ప్రారంభం: 05-10-2026 అభ్యర్థులు సంబంధిత నోటిఫికేషన్‌లో పేర్కొన్న వయస్సు, విద్యార్హతలు, కుటుంబ వార్షిక ఆదాయానికి సంబంధించిన నిర్దేశిత అర్హతలు తప్పనిసరిగా కలిగి ఉండాలని,అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత కలిగి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.00 లక్షలకు మించకూడదని తెలిపారు. స్క్రీనింగ్ పరీక్ష ద్వారా మొత్తం 100 మంది అభ్యర్థులను ఎంపిక చేయనున్నారనీ, ఇందులో ూ--75, ూజ--15, దీజ--10 సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అదనంగా, నిర్దిష్ట అర్హతలు కలిగిన 20 మంది ూ అభ్యర్థులను డైరెక్ట్ ఎంట్రీ విధానంలో ఎంపిక చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్క్రీనింగ్ పరీక్ష యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ విధానంలో నిర్వహించబడుతుందని, ఇందులో జనరల్ స్టడీస్ పేపర్ -×, సి ఎ ఎస్ ఏ టి పేపర్ --×× ఉంటాయనీ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు యూపీఎస్సీ కోచింగ్, మెంటరింగ్ సపోర్ట్, స్టడీ మెటీరియల్, టెస్ట్ సిరీస్, మెయిన్స్ మరియు ఇంటర్వ్యూకు సంబంధించిన మార్గదర్శకత్వం, ఉచిత భోజన, వసతి, లైబ్రరీ సౌకర్యం, ఇతర నిర్దేశిత విద్యా సౌకర్యాలు అందించనున్నట్లు తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఢవశ్రీఙ్ఖుతీవ.ంతీఱఅఙ్ఖుఎ-ంఱుం.ఱశిఎ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి

### ప్రతి వినతిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సత్వర చర్యలు తీసుకోవాలి : అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు





**లోకల్ గైడ్ /సంగారెడ్డి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు వేగవంతంగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్లు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు లు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.కార్యక్రమానికి హాజరైన అర్జీదారుల సమస్యలను ఆలకిస్తూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా ప్రతి ఫిర్యాదుకు సత్వర పరిష్కారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 79 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో సంగారెడ్డి డివిజన్‌కు 20, నారాయణఖేడ్ డివిజన్‌కు 2, జహీరాబాద్ డివిజన్‌కు 2, కలెక్టరేట్‌కు 55 దరఖాస్తులు అందగా, అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని వెల్లడించారు. ప్రజావాణిలో ప్రధానంగా రెవిన్యూ, హౌసింగ్, పెన్షన్లు, పంచాయతీరాజ్, ఎంప్లాయిమెంట్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, మిషన్ భగీరథ గ్రిడ్, యూత్ వెల్ఫేర్, కోపరేటివ్, లేబర్, అగ్రికల్చర్, విద్య, వైద్య ఆరోగ్య శాఖ, డి ఆర్ డి ఓ, సర్వే ల్యాండ్ రికార్డ్స్, పోలీస్, ట్రైబల్ వెల్ఫేర్, మహిళా ,శిశు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఈ ఈ పి ఆర్, ఎక్సైజ్, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన ఫిర్యాదులు, వినతులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## మల్లికార్జున ఖర్గే ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి వివేక్.



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ఎఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై జరిగిన అనుచిత వ్యాఖ్యల అంశంపై ఖర్గే ఆరా తీసినట్లు తెలిపారు.అసెంబ్లీ సమావేశాలు,రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు,22ఎ అంశం,ప్రజా సంక్షేమ పథకాల అమలుపై అడిగి తెలుసుకున్నారని తెలిపారు.అదేవిధంగా ఎల్ నినో సమస్యకు సంబంధించిన అంశాలపై ఖర్గే చర్చించినట్లు మంత్రి పేర్కొన్నారు.

## వాజేడు మండలం లోని వివిధ పాఠశాలలకు బూట్లు, బెల్ట్స్,బ్యాగ్స్ అందించిన ఎం.ఈ.ఓ వెంకటేశ్వర్లు.




**వాజేడు,లోకల్ గైడ్ ప్రతినిధి :-** ములుగు జిల్లా వాజేడు మండలం లోని ప్రభుత్వ స్కూల్స్ మండల పరిషత్, జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలలకు,ఆశ్రమ పాఠశాలలకు వాజేడు కేంద్రం లోని విద్య వనరుల కొంద్రం లో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ తేజవత్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు,బూట్లు, బెల్ట్ లు జి.పి.ఎస్ పాఠశాల బ్యాగులు,అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వివాదం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..

## నీటి పాత్ర ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ






**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 21 :** నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం, పునరావాస పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. విడుదలైన నిధులతో అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు ప్రత్యేక అధికారులను నియమించి, ప్రతి వారం పురోగతిపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. రైతులతో నేరుగా చర్చించి, నిబంధనల ప్రకారం, మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో చేపట్టాలని మంత్రి ఆదేశించారు. సమస్యలు ఉంటే భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల పనులను గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో జగదీశ్వర్‌రావు, జె ఈ ప్రశాంత్, ఏవో వర్ణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తలకొండపల్లి మండల అధ్యక్షుడిగా నీలకంఠ పాండు ఏకగ్రీవ ఎన్నిక

పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా: నీలకంఠ పాండు



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 21:** భారతీయ జనతా పార్టీ తలకొండపల్లి మండల నూతన అధ్యక్షుడిగా నీలకంఠ పాండు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయంతో ముందుకు సాగుతానని నూతన మండల అధ్యక్షుడు నీలకంఠ పాండు తెలిపారు. మండల అధ్యక్ష బాధ్యతలు తనకు అప్పగించినందుకు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. తలకొండపల్లి మండలంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు అందరినీ కలుపుకొని పనిచేస్తానని నీలకంఠ పాండు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన నీలకంఠ పాండుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\